29-09Pg1exHMNWJQEKV final.qxd:29-09Pg1exHMNWJQEKV final.qxd 1/1/02 8:41 AM Page 1

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల
ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ
పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో
ఒక పూర్తి పేజీ
epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
శ్రీకాకుళం
: fb.com/vaartha Digital
Published from Srikakulam ,Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem
29-9-2025 సోమవారం సంపుటి: 31 సంచిక: 239 పేజీలు: 12 వెల: 6.50

నటి సంజనకు సుప్రీంకోర్టు నోటీసులు

ఆధార్ అప్‌డేట్‌కు ఇక రుసుముల బాదుడు

5లో





## గరుడసేవకు పోటెత్తిన భక్తులు

### తిరుమల మొత్తం జనసంద్రం

3 లక్షల మంది పైగా రాక

సౌకర్యాలు భేష్.. అయినా తప్పని తిప్పలు

**తిరుమల, సెప్టెంబరు 28ప్రభాతవార్తప్రతినిధి:** 108 వైష్ణవదివ్యదేశాలలో గరుడవాహనసేవకు అత్యంత విశిష్టత ఉంది. గరుడునిపై ఏడు కొండల వేంకటేశ్వరస్వామిని దర్శించుకుంటే ముక్తికలుగుతుందని పురాణాల ఐతిహ్యం. అంతటి మహిమాన్వితమైన గరుడసేవ ఆదివారం రాత్రి తిరుమలేశుని వార్షిక బ్రహ్మోత్సవాల్లో జరిగింది. ఈ సందర్భంగా శనివారం ఉదయంనుండే కలియుగవైకుంఠం తిరుమలభక్తజనసంద్రంగా మారింది. >>2

# జయహో భారత్

## ఆసియా కప్ మనదే

ఫైనల్లో పాక్‌పై 5 వికెట్ల తేడాతో గెలుపు

146 పరుగులకు పాక్ ఆలౌట్

చివరి నిముషందాకా నరాలు తెగే ఉత్కంఠ

సంబరాల్లో మునిగితేలిన క్రికెట్ అభిమానులు

9వ సారి ఆసియాకప్ గెలిచిన టీమిండియా

పాక్ : 146 ఆలౌట్ - భారత్ : 150/5



**దుబాయ్, సెప్టెంబర్ 28:** ఆసియా కప్‌ను మరోసారి టీమిండియా ముద్దాడింది. ఫైనల్ మ్యాచ్‌లో చిరకాల ప్రత్యర్థి పాకిస్తాన్‌పై 5 వికెట్ల తేడాతో ఘనవిజయం సాధించింది. తొలుత బ్యాటింగ్ చేసిన పాక్ 19.1 ఓవర్లలో 146 పరుగులకే ఆలౌటైంది. భారత బౌలర్లలో కుల్‌దీప్ యాదవ్ 4 వికెట్లు పడగొట్టి పాకిస్తాన్‌ను తక్కువ స్కోరుకు కట్టడి చేయడంలో సఫలీకృతుడయ్యాడు. అనంతరం టీమిండియా 5 వికెట్లు కోల్పోయి ఇంకా రెండు బంతులు మిగిలి ఉండగానే, 147 పరుగుల లక్ష్యాన్ని ఛేదించింది. మ్యాచ్ గెలవడంతోపాటు ఆసియా కప్‌ను టీమిండియా కైవసం చేసుకుంది. తొమ్మిదోసారి చాంపియన్‌గా నిలిచి భారత జట్టు చరిత్ర సృష్టించింది.

ఇక మ్యాచ్ విషయానికొస్తే, టాస్‌గెలిచిన టీమిండియా బౌలింగ్ ఎంచుకోగా, పాక్ బ్యాటింగ్‌కు దిగింది. ఓపెనర్లు సహిబ్జాద పర్హాన్(57), ఫఖర్ జమాన్ (46) రాణించగా, మిగతా బ్యాటర్లు >>2



## ప్రకాశం బ్యారేజి వద్ద రెండో ప్రమాద హెచ్చరిక

**విజయవాడ,సెప్టెంబరు 28,ప్రభాతవార్త ప్రతినిధి:** ప్రకాశం బ్యారేజి వరద ఉధృతి కొనసాగుతోంది. ఈ నేపథ్యంలో అధికారులు రెండో ప్రమాద హెచ్చరిక జారీ చేశారు. ఇక్కడ ఇన్‌ఫ్లో, ఔట్‌ఫ్లో 6.05 లక్షల క్యూసెక్కులుగా ఉంది. దీంతో 69 గేట్లు ఎత్తినీటిని విడుదల చేస్తున్నారు. లంక గ్రామాల ప్రజలను జలవనరుల శాఖ అధికారులు అప్రమత్తం చేశారు. ప్రకాశం బ్యారేజి నుంచి కృష్ణానదికి భారీగా వరద వచ్చి చేరుతోంది. లోతట్టు ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచించారు. కృష్ణానదికి వరదల దృష్ట్యా మండలాల్లో కంట్రోల్ రూంలు ఏర్పాటు చేశారు. కొల్లూరు మండల కంట్రోల్ రూం నంబర్ 7794894544,భట్రిప్రోలు మండలం కంట్రోల్ రూం నెంబరు 8179886399గా గమనించి పరిస్థితులు వివరించి రక్షణ పొందవచ్చునని అధికారులు వివరించారు.దిగువ ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు కోరుతున్నారు.ప్రకాశం బ్యారేజీ దిగువ సెల్ఫీ దిగడం.ఘాట్ దాటి రావడం సరికాదని, ప్రాణాంతకమని అధికారులు హెచ్చరిస్తున్నారు.కృష్ణా నదిలో బోట్లు విహారాన్ని నిషేదించారు.

## అరకు కాఫీకి అంతర్జాతీయ అవార్డు

**విజయవాడ,సెప్టెంబరు 28,ప్రభాతవార్తప్రతినిధి:** అరకు కాఫీకి 'ఛేంజ్‌మేకర్ ఆఫ్ ది ఇయర్' అవార్డు లభించింది.ఇది అంతర్జాతీయ స్థాయిలో ఇచ్చే అవార్డు, అరకు కాఫీకి అంతర్జాతీయ గుర్తింపు పట్ల సిఎం చంద్రబాబు హర్షం వ్యక్తం చేశారు. ఈమేరకు ఆయన 'ఎక్స్' వేదికగా పోస్టు చేశారు. అరకు వ్యాలీ కాఫీ మరో ఘనత సాధించిందని పేర్కొన్నారు. 'ఛేంజ్‌మేకర్ ఆఫ్ ది ఇయర్' అవార్డు లభించడం శుభపరిణామం అని చెప్పారు. ఫైనాన్షియల్ ట్రాన్స్‌ఫర్మేషన్ విభాగంలో ఇది దక్కిందని పేర్కొన్నారు. గిరిజన రైతుల కృషితో బలమైన సామాజిక స్థానం సాధ్యమైందన్నారు.అరకు కాఫీ తోటల సాగులో గిరిజన రైతులు అవిశ్రాంతంగా, అంకితభావంతో కృషి చేశారని ప్రశంసించారు. అరకు కాఫీ తోటల సాగులో గిరిజన రైతులు స్థిరమైన ఆదాయాలను పొందుతున్నారని చెప్పుకొచ్చారు. ప్రపంచ స్థాయి గుర్తింపును సాధించారని కొనియాడారు.



## అక్టోబర్ 2న ఖాదీయే ధరించండి

### మన్‌కీబాత్‌లో ప్రధాని మోడీ

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 28:** నిస్వార్థ సేవా స్ఫూర్తి, క్రమశిక్షణలే రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ (ఆర్‌ఎస్‌ఎస్) నిజమైన బలాలని ప్రధాన మంత్రి నరేంద్రమోడీ అన్నారు. ఆర్‌ఎస్‌ఎస్ వలంటీర్లు ప్రతీపనిలోనూ 'నేషన్ ఫస్ట్‌కే' ప్రాధాన్యత ఇస్తారని కొనియాడారు. 100వ వ్యవస్థాపక దినోత్సవాలను ఆర్‌ఎస్‌ఎస్ ఘనంగా నిర్వహించుకుంటున్న వేళఆదివారంరోజు 126వ 'మన్ కీ బాత్'లో మోడీ ఈ వ్యాఖ్యలుచేశారు. విజయదశమి రోజునే ఆర్‌ఎస్‌ఎస్ ఆవిర్భావం ఇంకొన్ని రోజుల్లో మనం విజయ దశమిని జరుపుకో బోతున్నాం. ఓ >>2

## విద్యుత్ కొనుగోళ్లపై


# వెయ్యి కోట్లు ఆదా

గత ప్రభుత్వ అసమర్థ విధానాల వల్లే ప్రజలపై భారం

జిఎస్టీ సంస్కరణపై ప్రచారం జరపండి

రోగులు వాడే మందులపై జిఎస్టీ తొలగింపు శుభసూచికం

వైఎస్సార్సీ ఎమ్మెల్యేలు సభకు రారు, ఎమ్మెల్సీలు వస్తారు.. ఇదో చోద్యం : సిఎం చంద్రబాబు



**విజయవాడ,సెప్టెంబరు28,ప్రభాతవార్తప్రతినిధి:** కూటమి పార్టీలు జిఎస్టీ సంస్కరణల ఉత్సవ్‌పై ప్రచారం చేపట్టాలని సిఎం చంద్రబాబు పిలుపునిచ్చారు. ఆదివారం టిడిపి ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, నేతలు, గ్రామస్థాయి కార్యకర్తలతో ముఖ్యమంత్రి టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ .. వైఎస్సార్సీ హయాంలో అవలంభించిన అసమర్థ విధానాలతో ప్రజలపై విద్యుత్ ఛార్జీల భారం పడిందని విమర్శించారు. తక్కువ ధరకు విద్యుత్ కొనుగోళ్లు చేపట్టామని, దీంతో రూ.వెయ్యి కోట్లు ఆదా అయినట్లు తెలిపారు. భవిష్యత్తులో ప్రజలపై రూ.వెయ్యి కోట్ల భారాన్ని తగ్గిస్తున్నామన్నారు. జిఎస్టీ సంస్కరణలను ప్రజలకు కార్యకర్తలు వివరించాలన్నారు. కూటమి పార్టీలు జిఎస్టీ సంస్కరణల ఉత్సవ్ ప్రచారం చేపట్టాలని పిలుపునిచ్చారు. రాష్ట్రవ్యాప్తంగా 60 వేల సమావేశాలు పెట్టి ప్రజలకు వివరించాలని కోరారు. 11 మంది వైఎస్సార్సీ ఎమ్మెల్యేలు శాసనసభకు రావడం లేదనీ, ఆ పార్టీ ఎమ్మెల్సీలు మాత్రం సభకు వస్తున్నారని .. ఇదేం ద్వంద్వ వైఖరి? అని చంద్రబాబు ప్రశ్నించారు. జిఎస్టీ సంస్కరణలతో ఎన్డీఎ ప్రభుత్వం తీసుకువచ్చిన ఈ మార్పులను ప్రజలకు వివరించి చెప్పాలనిసూచించారు. జిఎస్టీ ఉత్సవ్‌లో భాగంగా జిఎస్టీ సంస్కరణలను వివరిద్దామని మార్గనిర్దేశం చేశారు. పారిశ్రామిక, ఆటో మొబైల్, ఫార్మా, వంటి కంపెనీలకు జిఎస్టీ సంస్కరణలో మేలు జరుగుతోందని చెప్పుకొచ్చారు. టూ వీలర్, ఏసీలు, కార్లు, వంటింటి వస్తువుల ధరలు తగ్గుతాయని వివరించారు. ప్రజలు నిత్యం ఉపయోగించే వస్తువులకు కూడా జిఎస్టీతగ్గిందని... రోగులు వాడే మందులపై జిఎస్టీ లేదని తెలిపారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ తీసుకున్న ఈ నిర్ణయాన్ని స్వాగతిస్తూ.. ఎపి అసెంబ్లీలో తీర్మానం కూడా చేశామని గుర్తుచేశారు. జిఎస్టీ సంస్కరణలతో ప్రజలకు రూ. 8 వేల కోట్లమేర లబ్ధి జరగుతోందని వెల్లడించారు. గత జగన్ ప్రభుత్వం విద్యుత్ శాఖను సంక్షోభంలోకి నెట్టేసిందని ధ్వజమెత్తారు. వైఎస్సార్సీ ప్రభుత్వం అసమర్థ విధానాలతో ప్రజలపై విద్యుత్ ఛార్జీలరూపంలో భారంపడిందని తెలిపారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి >>2

## చత్తీస్‌గఢ్‌లో భారీ ఎన్‌కౌంటర్

### ముగ్గురు మావోయిస్టులు మృతి

**హైదరాబాద్, సెప్టెంబరు 28, ప్రభాతవార్త:** చత్తీస్‌గఢ్‌లోని కాంకేర్‌లో ఆదివారం భారీ ఎన్‌కౌంటర్ జరిగింది. ఈ కాల్పుల్లో ముగ్గురు మావోయిస్టులు మృతి చెందారు. మావోయిస్టులను ఏరివేయడమే లక్ష్యంగా కాంకేర్‌గారియాబంద్ ప్రాంతంలో భద్రతా దళాలు గాలింపు చర్యలు చేపట్టారు. ఈ క్రమంలో భద్రతాదళాల రాకను గుర్తించిన నక్సలైట్లు వారిపై ఎదురుకాల్పులకు దిగడంతో అప్రమత్తమైన భద్రతా దళాలువెంటనే కాల్పులు ప్రారంభించారు.ఇద్దరి మధ్య గంటలపాటు ఎదురు కాల్పులు కొనసాగగా.. ముగ్గురు మావోయిస్టుల మృతిచెందారు. మృతి చెందిన వారిలో ముగ్గురిపై రూ.14 లక్షల రివార్డు ఉన్నట్టు భద్రతా దళాలు గుర్తించారు.మృతుల్లో మహిళ ఉంది. ఘటనా స్థలంలో వారినుంచి భారీగా ఆయుధాలను స్వాధీనం చేసుకున్నారు. మృతిచెందినవారు సర్వాన్ మడ్కంసా రూ.8లక్షల రివార్డు, రాజేష్ అలియాస్ రాకేష్ హేమ్లాపై రూ.5లక్షల రివార్డు, బసంతి కుంజమ్‌పై రూ.1లక్ష >>2

## కొత్తగా మున్సిపాలిటీలు నగర పంచాయతీలు

### పట్టణీకరణకు సర్కార్ ప్రాధాన్యం

**విజయవాడ,సెప్టెంబరు 28,ప్రభాతవార్తప్రతినిధి:** ఎపిలో పట్టణ ప్రాంతాన్ని విస్తృతంగా పెంచే దిశలో ప్రభుత్వం ఆలోచన చేస్తోంది.ఆదాయం వృద్ధిపాటు,ఆధునీకరణ తదితరంశాలను ఈ క్రమంలో చేపట్టాలని చూస్తోంది.దీంతో ఎపిలో మరిన్ని నగర పంచాయతీలు,వివిధ గ్రేడుల మున్సిపాలిటీలు, నగరపాలక సంస్థలు పెరిగే అవకాశం ఉంది. జిఎస్టిడిపి మెరుగుపరచుకునేందుకు పట్టణీకరణకే ప్రాధాన్యత ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వం భావిస్తోంది. దీనికోసం ప్రత్యేక కార్యాచరణ కూడా సిద్ధం చేస్తోంది. గ్రామీణ ప్రాంతాలను పట్టణ ప్రాంతాలుగా తీర్చిదిద్దేందుకు చర్యలు ప్రారంభిస్తోంది. దీని కోసం పరిశ్రమల స్థాపన, పంచాయితీల విలీనం, పంచాయితీల స్థాయి పెంపు వంటి అంశాలను పరిశీలిస్తోంది. దీనికోసం అవసరమైన కసరత్తు చేయాలని సంబంధిత అధికారులకు సూచించినట్లు కూడా సమాచారం. ప్రస్తుతం రాష్ట్రంలో 36 శాతం పట్టణ ప్రాంతం ఉంది. 2047 నాటికి దీనిని 60శాతానికి పెంచేందుకు లక్ష్యంగా ప్రణాళిక రూపొందిస్తున్నట్లు ప్రణాళికశాఖ అధికారులు చెబుతున్నారు. ఇందుకు అనేక కోణాల్లో కార్యాచరణ సిద్ధం చేస్తున్నట్లు వారు చెబుతున్నారు. ప్రధానంగా పంచాయితీలను నగర పంచాయితీలుగా మార్చడం, >>2

## 238 ఆసుపత్రుల్లో 'గోల్డెన్ అవర్' చికిత్స

### మరో 3,402 మందికి రూ. 7 కోట్ల విలువైన చికిత్స

పేద గుండెల ఉచిత చికిత్స వ్యయం రూ. 100 కోట్లు: మంత్రి సత్యకుమార్ యాదవ్



**విజయవాడ, సెప్టెంబరు 28,ప్రభాతవార్తప్రతినిధి:** ఆరోగ్య సంరక్షణ గురించి వైద్య సేవలను కూటమి మందికి గుండె సంబంధిన ముందస్తు రోగ నిర్ధారణ పరీక్షలద్వారా ప్రజలను అప్రమత్తం చేస్తూందని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యమార్ యాదవ్ తెలిపారు.మరోపక్క ఆసుపత్రుల్లో వైద్య సేవలు, మౌలిక వసతులు మెరుగుపరుస్తోందన్నారు. పపంచ హృద్రోగ దినోత్సవం సందర్భంగా మంత్రి సత్యకుమార్ ఆదివారం ఓ ప్రకటన జారీచేశారు.

ఈ ప్రకటనలో కూటమి ప్రభుత్వం అధికారంలోనికి వచ్చినప్పటి నుంచి సెప్టెంబరు 26వ తేదీ వరకు 1.41 లక్షల మందికి రూ.996 కోట్ల విలువైన వైద్యాన్ని ఎన్టీఆర్ వైద్య సేవా ట్రస్టు ద్వారా ఉచితంగా అందినట్లు తెలిపారు గుండెపోటుకు గురైన వారికి మండలాల స్థాయిలో తొలిగంట (గోల్డెన్ అవర్)లో అందించిన రూ.7 కోట్ల విలువైన వైద్యంతో 3,402 మందికి ప్రాణాయ పరిస్థితులు తప్పినట్లు చెప్పారు. ఈ నెల 29 (సోమవారం) గుండె చికిత్సకు అయిన వ్యయమే అత్యధికం అన్నారు.ఎన్టీఆర్ వైద్య సేవా ట్రస్టు ద్వారా గత యేడాది జూన్‌నుంచి ఇప్పటివరకు చికిత్స పొందినవారు 19,61,257 మంది ఉండగా వీరికి అందించిన చికిత్సల వ్యయం >>2

# నిర్లక్ష్యమా! కుట్రకోణమా?



కరూర్ ర్యాలీ తొక్కిసలాటలో 40కి పెరిగిన మృతులు

హైకోర్టును ఆశ్రయించిన విజయ్ టివికె పార్టీ

ఘటనా స్థలాన్ని సందర్శించిన ఏకసభ్య కమిషన్

మృతుల కుటుంబాలకు విజయ్ రూ. 20 లక్షల సాయం

**చెన్నై, సెప్టెంబరు 28:** నటుడు టివికె విజయ్ కరూర్ ర్యాలీకి సంబంధించి ఆసక్తికర అంశాలు వెలుగులోకి వస్తున్నాయి. ఎవ్వరినీ ఉపేక్షించేది లేదని చట్టప్రకారం వెళతామని డిఎంకె ప్రభుత్వం ప్రకటిస్తే ఈ ర్యాలీలో కుట్రకోణం ఉందని, రాళ్లు రువ్వడంవల్లనే జరిగిందని విజయ్‌పార్టీ హైకోర్టును ఆశ్రయించింది. మరోపక్క కేంద్ర హోంశాఖ కూడా ఈ దుర్ఘటనను తీవ్రంగా పరిగణిస్తోంది. సమగ్ర నివేదిక ఇవ్వాలని రాష్ట్రాన్ని ఆదేశించింది. ర్యాలీలో జరిగిన తొక్కిసలాటకు సంబంధించి మృతుల సంఖ్య 40కి పెరిగింది. ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్సపొందుతూ మరొకరు ప్రాణాలు వదిలారని అధికారులు ప్రకటించారు.

ఇప్పటివరకూ 30 మృతదేహాలను వారి కుటుంబ సభ్యులకు అప్పగించారు. క్షతగాత్రుల్లో 26 మంది డిశ్చార్జి అయ్యారు. మరో 67 మంది వేరువేరు ఆసుపత్రుల్లో చికిత్సపొందుతుండగా ఇద్దరిపరిస్థితి విషమంగా ఉందని ఆరోగ్యమంత్రి సెంథిల్‌కుమార్ తెలిపారు. అసెంబ్లీ ఎన్నికలకు సంబంధించి టివికె విజయ్ నిర్వహించిన ర్యాలీసంఘటన ఇపుడు రాజకీయ పార్టీలను రగిలిస్తోంది. విజయ్ ర్యాలీకి ఏడుగంటలు ఆలస్యంగా రావడంవల్లనే తొక్కిసలాట జరిగిందని తమిళనాడు డిజిపి స్వయంగా ప్రకటించడం మరింత రాజకీయ వాతావరణాన్ని వేడెక్కించింది. ఈ విషాదానికి కారణంగా నటుడు విజయ్ చేసిన సోషల్‌మీడియా ట్వీటేనని డిజిపి శంకర్ జివాల్ వెల్లడించడంతో మరింత అసహనం పెరిగిందని వెల్లడించారు. ఎక్కువసేపు ప్రజలు వేచి ఉండటంవల్లనే జనంమరింతపెరిగి తొక్కిసలాటకు కారణం అయిందన్నారు. ఇదిలా >>2

## బీహార్‌లో నితీశ్‌కు ఎదురుగాలి!

ఈ సారి మహాఘట బంధన్‌కు అవకాశం!

5లో

29-09pg2exHMNWJQE final.qxd:29-09pg2exHMNWJQE final.qxd 1/1/02 8:09 AM Page 1





ఆదివారం బల్‌రామ్‌పూర్ జిల్లాలో వివిధ అభివృద్ధి ప్రాజెక్టులను ప్రారంభించి ఓ స్టాల్‌ను పరిశీలిస్తున్న యుపి సిఎం యోగి ఆదిత్యనాథ్

# శాసనసభ రికార్డుల నుంచి కామినేని, బాలకృష్ణల వ్యాఖ్యల తొలగింపు

**విజయవాడ,సెప్టెంబరు28,ప్రభాతవార్తప్రతినిధి:** శాసనసభలో ఈ నెల 25న శాంతిభద్రతల అంశంపై చర్చ సందర్భంగా కైకలూరు ఎంఎల్‌ఎ కామినేని శ్రీనివాస్ దానికి ప్రతిస్పందనగా హిందూపురం ఎంఎల్‌ఎ నందమూరి బాలకృష్ణ చేసిన వ్యాఖ్యల్ని రికార్డుల నుంచి తొలిగించారు.అసెంబ్లీ కార్యాలయ వర్గాలు ఈ విషయాన్ని వెల్లడించాయి.ఈ వ్యాఖ్యలు తొలగించాలని శాసనసభాపతి అయ్యన్నపాత్రుడు ఆదేశాల మేరకు ఈ నిర్ణయం తీసుకున్నారు. తన వ్యాఖ్యల్ని రికార్డుల నుంచి తొలగించాలని కామినేని శాసనసభలో స్పీకర్ స్థానంలో కూర్చున్న ఉప సభాపతి రఘురామకృష్ణరాజును కోరారు. 'గురువారం సభలో తాను ప్రస్తావించిన కొన్ని విషయాలు అపార్థాలకు దారితీశాయనే అభిప్రాయం కల్గింది. వాటిని రికార్డుల నుంచి తొలగించాలని కోరుతున్నా' అని ఆయన విజ్ఞప్తి చేశారు. కామినేని అభ్యర్థనను స్పీకర్‌కు విన్నవించి, తదుపరి చర్యలుతీసుకుంటామని, ఆయన అభిప్రాయాన్ని గౌరవిస్తామని రఘురామ కృష్ణరాజు పేర్కొన్నారు. కామినేని అభ్యర్థన మేరకు ఆయన వ్యాఖ్యలతో పాటు,వాటికి అనుబంధంగా బాలకృష్ణ చేసిన వ్యాఖ్యల్ని రికార్డుల నుంచి తొలగించాలని స్పీకర్ నిర్ణయించినట్లు శాసనసభ వర్గాలు తెలిపాయి. 'కామినేని వ్యాఖ్యలు తొలగించినప్పుడు,దానికి ప్రతిస్పందనగా బాలకృష్ణ చేసిన వ్యాఖ్యలూ నిరర్థకమవుతాయి. కాబట్టి మొత్తం ఆవ్యాఖ్యలన్నీ రికార్డులనుంచి తొలగించాలని నిర్ణయించారు' అని వెల్లడించాయి.



ఆదివారం హైదరాబాద్‌లో డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్‌ను పరామర్శిస్తున్న సిఎం చంద్రబాబు

# డి.సిఎం పవన్‌కు సిఎం చంద్రబాబు పరామర్శ

**విజయవాడ,సెప్టెంబరు 28, ప్రభాతవార్తప్రతినిధి:** ఎపి డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్ వైరల్ ఫీవర్‌తో బాధపడుతున్నారు. ఈ నేపథ్యంలో ఆయనను సిఎం చంద్రబాబు నేడు పరామర్శించారు. హైదరాబాద్‌లోని పవన్ నివాసానికి చంద్రబాబు చేరుకున్నారు. ఆయనతో మాట్లాడి.. ఆరోగ్య పరిస్థితి గురించి తెలుసుకున్నారు. పవన్‌కు చంద్రబాబు ధైర్యం చెప్పారు. ఐదు రోజులుగా పవన్ కల్యాణ్ తీవ్ర జ్వరంతో బాధపడుతున్నట్లు సమాచారం.రాజకీయ పరిణామాలపై వీరిమధ్య చర్చ జరుగుతున్నట్లు సమాచారం. డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్ జ్వరంతోనే ఇటీవల అసెంబ్లీకి, తన శాఖలపై సమీక్షలు చేశారు. అనంతరం వైద్యులు పవన్ కల్యాణ్‌కు వైద్యం అందించారు. వైద్యులకు చూపించిన జ్వరం తగ్గక పోవడంతో హైదరాబాద్‌లోని ఓ ఆస్పత్రిలో పవన్ కల్యాణ్ చూపించుకున్నట్లు సమాచారం. ఇంకా జ్వరంతోనే ఆయన బాధపడుతున్నారు. ఈ క్రమంలో పవన్‌ని పరామర్శించడానికి సిఎం చంద్రబాబు ఆయన నివాసానికి చేరుకున్నారు. ప్రస్తుతం జ్వరం తీవ్రత లేదని, దగ్గు ఎడతెరిపి లేకుండా వస్తోందని పవన్‌తెలిపారు. పరీక్షలు చేసి క్రానిక్ బ్రాంకైటిస్ మూలంగా దగ్గు ఎక్కువగా వస్తోందని, ఫలితంగానే గొంతు దగ్గర నొప్పి కూడా ఉందని వైద్యులు చెప్పినట్లు వివరించారు. పవన్ కళ్యాణ్ త్వరగా కోలుకోవాలని ముఖ్యమంత్రి ఆకాంక్షించారు. ఆరోగ్యం విషయంలో ప్రత్యేక శ్రద్ధ చూపాలని సూచించారు. ఈ సందర్భంగా పవన్ కల్యాణ్ మెగా డీఎస్సీని విజయవంతంగా నిర్వహించి ఒకేసారి 15,941 మందికి ఉపాధ్యాయ ఉద్యోగాలు ఇవ్వడాన్ని ప్రస్తావించారు. అక్టోబర్ 4వ తేదీన ఆటో డ్రైవర్ల సేవలో కార్యక్రమంపై చర్చించారు. స్త్రీ శక్తి పథకం ద్వారా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం హామీని విజయవంతంగా అమలు చేయగలిగామని, తద్వారా మహిళలకు ఆర్థికపరమైన వెసులుబాటు కలుగుతోందని ముఖ్యమంత్రి తెలిపారు.

# వెయ్యి కోట్లు ఆదా

>> వచ్చిన 15 నెలల్లో విద్యుత్ రంగాన్ని గాడిన పెట్టామని నొక్కి చెప్పారు. నేడు తక్కువ ధరకు విద్యుత్ కొనుగోళ్లు చేపట్టామని తెలిపారు. కూటమి ప్రభుత్వం తీసుకున్న చర్యలతో విద్యుత్ కొనుగోళ్లల్లో సుమారు రూ.1000 కోట్లు ఆదా చేశామని వివరించారు. ఆ మేరకు రానున్న కాలంలో ప్రజలపై రూ.1000 కోట్ల భారాన్ని తగ్గిస్తున్నామని వెల్లడించారు. సూపర్ సిక్స్, మేనిఫెస్టో హామీలను నెరవేర్చామని ఉద్ఘాటించారు. తమ ప్రభుత్వం చేపడుతున్న ప్రతి కార్యక్రమాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లే బాధ్యతను కార్య కర్తలు తీసుకోవాలని సిఎం చంద్రబాబు దిశానిర్దేశం చేశారు. జీఎస్టీ సంస్కరణలతో మేడిన్ ఇండియా మరింత బలోపేతం అవుతోందని సిఎం బలమైన, సమతుల్యమైన సమాజ నిర్మాణమే తమ లక్ష్యమని ఉద్ఘాటించారు. జీఎస్టీ సంస్కరణలతో ఏపీ ప్రజ లకు రూ.8వేల కోట్ల లాభం కలుగుతుందని తెలిపారు. దేశీయఉత్పత్తులుకొనాలని.. దేశాభి వృద్ధిలో భాగస్వాములుకావాలని దిశానిర్దేశం చేశారు. దసరా నుంచి దీపావళి వరకు జీఎస్టీ ఉత్సవాలు నిర్వహిస్తామని తెలిపారు. జీఎస్టీపై ఓ యాక్షన్ ప్లాన్ రూపొందిస్తాం. సూపర్ జీఎస్టీ, సూపర్ సేవింగ్స్ అని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ చెప్పారు. జీఎస్టీ ఫలితాలు పేదలు, అన్నివర్గాల స్టేక్ హోల్డర్‌లకు చేర్చాలి. దీనికి 30 రోజులు కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్నాం. దీని అమలుకు ఒక కమిటీ వేశాం. హెచ్‌ఆర్డీ మంత్రి లోకేష్, ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్, హోంమంత్రి వంగలపూడి అనిత, టూరిజం మంత్రి కందుల దుర్గేష్‌లతో ఈ కమిటీ వేశాం. భారతీయ ఉత్పత్తులను కొంటే అది కేవలం ఒక లావాదేవి మాత్రమే కాదు.. అది మన సమాజ అభివృద్ధికి హామీ అని సిఎం చంద్రబాబు ఉద్ఘాటించారు.

ఇంటింటికీ జీఎస్టీ కరపత్రాలు తీసుకెళ్లి అగ్రికల్చర్, ఇతర అంశాల్లో ఎలా లబ్ధి కలుగుతుందో వివరిస్తాం. జీఎస్టీ సవరణలతో డిజిటల్ ఇండియా, డిజిటల్ ఆంధ్రప్రదేశ్ సాధ్యం. చాలా వరకూ 15వేల గ్రామ సచివాలయాల్లో మీటింగ్‌లు పెట్టి అందరినీ ఇన్వాల్వ్ చేస్తాం. 10వేల రైతు సేవా కేంద్రాల్లో కార్యక్రమాలు నిర్వహిస్తాం.

అక్టోబర్ 7, 8 తేదీల్లో విద్యాసంస్థల్లో జీఎస్టీ గురించి వివరిస్తాం. అక్టోబర్ 9న విలేజ్ హెల్త్ సెంటర్‌లు, వెల్ నెస్ సెంటర్లలో కార్యక్రమం నిర్వహిస్తాం. బిల్డింగ్ వర్కర్లతో అక్టోబర్ 11న 850 సెంటర్లలో కార్యక్రమం నిర్వహిస్తాం. విలేజ్ సెక్రటేరియట్, రైతు సేవా కేంద్రాల్లో ఎక్కడికక్కడ ఒక్కొక్కరినీ ఏర్పాటు చేసి ప్రజల్లోకి తీసుకెళ్తాం. మీడియా, హోర్డింగ్స్, ఇంటర్వ్యూలు ఇవ్వడం, పాడ్ కాస్ట్ ఇంటర్వ్యూలు, సెలబ్రెటీలతో మాట్లాడించి అన్ని చేస్తాం. ఎమ్మెల్యేలు ఇచ్చే అంశాలను కూడా మంత్రి వర్గ ఉపసంఘం ఇంక్లూడ్ చేస్తుంది. ఈ సంవత్సరం బ్రహ్మాండంగా ఆనందంగా పండుగలను ప్రజలు చేసుకోవాలి అని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు.

# భారీ ఎన్‌కౌంటర్

>> రివార్డు ఉన్నట్టు అధికారులు తెలిపారు. సర్వాన్ మావోయిస్టు కోఆర్డినేషన్ ఏరియా కమిటీ కార్యదర్శి కాగా.. మరొకరు రాజేష్ నగరి ఏరియా కమిటీ గోబ్రా కమాండర్ ఉన్నారు. కాల్పుల ఘటనపై బస్తర్ రేంజ్ ఇన్‌స్పెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ సుందర్‌రాజ్ స్పందించారు. మావోయిజం అంతరించిపోయే దశలో ఉందనే వాస్తవాన్ని మావోయిస్టు కార్యకర్తలు అంగీకరించాలని అన్నారు.

# భారత్ ఫ్యూచర్ సిటీ నుండి అమరావతి వరకు 8 లేన్ల గ్రీన్ ఫీల్డ్ హైవే

## తెలంగాణ మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి

**హైదరాబాద్ సెప్టెంబరు 28,ప్రభాతవార్త :** భారత్ ఫ్యూచర్ సిటీ నుంచి విజయవాడ (ఎన్‌హెచ్65)జాతీయ రహదారి 8లేన్ విస్తరణకు టెండర్ ప్రక్రియ పూర్తి చేసుకొని 2026 ఫిబ్రవరిలో పనులు ప్రారంభం కానున్నాయని తెలంగాణ రాష్ట్ర రోడ్లు భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి తెలిపారు.హైదరాబాద్ నుండి విజయవాడ జాతీయ రహదారి నిత్యం రద్దీగా ఉండడమే కాకుండా యాక్సిడెంట్స్ ఎక్కువ జరుగుతున్న రహదారుల్లో ఒకటని మంత్రి అన్నారు. ఇప్పటికే 17 బ్లాక్ స్పాట్స్ గుర్తించి ఫ్లై ఓవర్లు నిర్మిస్తున్నామని చెప్పారు.ఇటీవల ఢిల్లీలో కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీని కలిసినప్పుడు ఈఅంశాన్ని గుర్తుచేశానని చెప్పారు. తెలుగు రాష్ట్రాల ప్రజలకు యాక్సిడెంట్ ఫ్రీ రహదారిని అందుబాటులోకి తేనున్నామని, అధునాతన టెక్నాలజీతో,పూర్తి నాణ్యతతో హైదరాబాద్ నుండి విజయవాడ కు రోడ్ నిర్మించబోతున్నట్లు మంత్రి ప్రకటించారు.ఈ 8 వరుసల రహదారి పనులు పూర్తి ఐతే హైదరాబాద్ నుండి విజయవాడకు కేవలం 2 గంటల్లో చేరుకోవచ్చని మంత్రి పేర్కొన్నారు. భారత్ ఫ్యూచర్ సిటీ నుండి ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతికి 230 కి.మీ గ్రీన్ ఫీల్డ్ హైవే పట్ల కేంద్ర మంత్రి గడ్కరీ పూర్తి సానుకూలంగా ఉన్నట్లు మంత్రి వెల్లడించారు.

# 238 ఆసుపత్రుల్లో 'గోల్డెన్ అవర్' చికిత్స

>> రూ. 5,562కోట్లు ఇందులో హృద్రోగ సమస్యలతో చికిత్స పొందిన వారు 1,41,315 మంది ఉన్నారు. వీరికి రూ.996.20 (17.91) కోట్ల విలువైన వైద్యాన్ని కూటమి ప్రభుత్వం అందించింది. వీరిలో స్టంట్లు 45,986 (32.54) మంది, బైపాస్ సర్జరీలు 9,880 (6.99), వాల్వ్ రీప్లేస్ వేయించుకున్న వారు 3,074 (2.18 ) మిగిలిన వారిలో ఇతర సమస్యలు కలిగిన వారు ఉన్నారని తెలిపారు క్యాన్సర్ బాధితులు 69,926 మంది ఉండగా వారికి కూటమి ప్రభుత్వం రూ.965.48 (17.36 ) కోట్ల విలువైన వైద్యాన్ని అందించింది. ఆ తరువాత ఆర్థో కు సంబంధించి 2,04,108 మంది చికిత్స పొందారు. వీరికి అయిన వ్యయం రూ.641.89 (11.54 ) కోట్లు" అని మంత్రి సత్యకుమార్ వివరించారు.

'గుండె సంబంధ వ్యాధుల చికిత్స అందించే ఆసుపత్రుల సంఖ్య గతంలో కంటే కూటమి ప్రభుత్వం అధికారంలోనికి వచ్చిన అనంతరం పెంచాం. ప్రైవేటు, కార్పొరేటు రంగంలో కలిసి 161 ఆసుపత్రులు, 26 ప్రభుత్వాసుపత్రుల్లో గుండె సంబంధ వ్యాధుల చికిత్స ప్రస్తుతం అందుబాటులోనికి తెచ్చాం. మంగళగిరి ఎయిమ్స్, శ్రీకాకుళంలోని మల్టీ స్పెషాల్టీ ఆసుపత్రిలోనూ గుండె సంబంధ వ్యాధులకు చికిత్సను ఎన్టీఆర్ వైద్య సేవా ట్రస్టుద్వారా అందుబాటులోనికి తెచ్చాం. 202324లో కంటే 202425 లో ప్రభుత్వాసుపత్రుల్లో చికిత్స పొందిన వారి సంఖ్య 13,921 నుంచి 17,500కు పెరిగింది అని మంత్రి సత్యకుమార్ వెల్లడించారు.రాష్ట్రంలోని 238 ఆసుపత్రుల్లో గోల్డెన్‌అవర్ చికిత్స అందుబాటులో ఉంది. 'స్టె మీ' విధానంలో గుండెపోట్లకు గురైన వారికి గోల్డెన్ అవర్లోనే ఈ ఆసుపత్రుల్లో ఉచితంగా బాగా ఖరీదైన ఇంజెక్షన్ను ఇవ్వడం ద్వారా 3,402 మంది రోగుల ప్రాణాపాయ పరిస్థితులు తప్పాయి సామాజిక ఆరోగ్య కేంద్రాల స్థాయిలో ఈ వైద్యం అందుబాటులోనికి తీసుకువచ్చాం. టెలీ మెడిసిన్ (హబ్ అండ్ స్పోక్) విధానంలో గోల్డెన్ అవర్లో గుండెపోట్లుకు గురైన వారికి త్వరితగతిన చికిత్స అందించేందుకు అమల్లోనికి తెచ్చిన 'స్టెమీ' విధానం 3,402 మందికి టెనెక్ట్ ప్లేస్ (రక్త గడ్డం కరగడానికి) ఇంజక్షన్లు ఇచ్చాం. ఈ ఇంజక్షన్ లను గ్రామీణులకు అందుబాటులో ఉంచుతున్నాం అని మంత్రి సత్యకుమార్ వెల్లడించారు చంద్రబాబు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం పేదల ఆరోగ్య సంరక్షణ విషయంలో ఏ మాత్రం రాజీపడడంలేదన్నారు.

అసాంక్రమిక వ్యాధుల గుర్తింపులో భాగంగా రక్తపోటు, మధుమేహం, క్యాన్సర్ (ఓరల్, బ్రెస్టు, సర్వైకల్) లక్షణాలు కలిగిన వారిని సర్వే ద్వారా గుర్తిస్తున్నాం. వీటి ద్వారా ఆరోగ్య సమస్యలు ఉన్నట్లు గుర్తించిన వారికి తదుపరి చికిత్స అందిస్తూనే జీవనశైలి, ఇతర విషయాల్లో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ప్రజల్లో అవగాహన కల్పిస్తున్నాం జీవనశైలి, ఆహార అలవాట్లలో మార్పులు చేసుకుంటే ఆరోగ్యాలు బాగుంటాయి. రాష్ట్రం పై రోగాల భారం కూడా తగ్గుతుందని మంత్రి సత్యకుమార్ పేర్కొన్నారు.

# చైనాలో మాజీ వ్యవసాయ మంత్రికి మరణశిక్ష

**బీజింగ్, సెప్టెంబరు 28:** అవినీతిపై ఉక్కుపాదం మోపుతున్న చైనా ప్రభుత్వం మరో సంచలన నిర్ణయం ప్రకటించింది. దేశ మాజీ వ్యవసాయ శాఖ మంత్రి టాంగ్ రెన్‌జియాన్‌కు మరణశిక్ష విధిస్తూ జిలిన్ ప్రావిన్స్ న్యాయస్థానం సంచలన తీర్పు వెలువరించింది. సుమారు రూ.334 కోట్ల విలువైనలంచాలు స్వీకరించినట్లు ఆయనపై ఆరోపణలు రుజువు కావడంతో ఈ కఠిన శిక్షను ఖరారు చేసింది. అయితే, విచారణకు పూర్తిగా సహకరించినందున శిక్ష అమలును రెండేళ్ల పాటు వాయిదా వేస్తున్నట్లు కోర్టు తన తీర్పులో పేర్కొంది. టాంగ్ రెన్‌జియాన్ 2007 నుంచి 2024 మధ్య కాలంలో పలు ప్రభుత్వ ఉన్నత పదవుల్లో పనిచేశారు. ఈ సమయంలో ఆయన తన అధికారాన్ని దుర్వినియోగం చేసినట్లు తేలింది. వ్యాపార సంస్థలకు అనుకూలంగా వ్యవహరించడం, కాంట్రాక్టులు ఇప్పించడం, ఉద్యోగ నియామకాలు జరపడం వంటి పనుల కోసం భారీ మొత్తంలో లంచాలు స్వీకరించినట్లు కోర్టు నిర్ధారించింది. మొత్తం 268 మిలియన్ యువాన్లు అంటే భారత కరెన్సీలో సుమారు రూ.334 కోటు విలువైన నగదు, ఆస్తులు, ఇతర విలువైన వస్తువులను ఆయన లంచాల రూపంలో తీసుకున్నట్లు విచారణలో వెల్లడైంది. విచారణ సమయంలో టాంగ్ తన నేరాలన్నింటినీ అంగీకరించారు. మరణశిక్షతో పాటు, టాంగ్ రెన్‌జియాన్‌పై మరిన్ని కఠిన చర్యలకు కోర్టు ఆదేశించింది.

# జయహో భారత్




>> ఎవరూ క్రీజులో నిలబడలేకపోయారు. సయీమ్ అయూబ్ 14, కెప్టెన్ సల్మాన్ అఘా 8, మొహమ్మద్ నవాజ్ 6, హారీష్ రవూఫ్ 6 పరుగులు మాత్రమే చేశారు. దీంతో పాక్ 19.1 ఓవర్లలో 146 పరుగులకు ఆలౌటైంది. భారత బౌలర్లలో కుల్‌దీప్ యాదవ్ 4 వికెట్లు పడగొట్టగా, జస్ప్రీత్ బుమ్రా, అక్షర్ పటేల్, వరుణ్ చక్రవర్తి తలా రెండేసి వికెట్లు తమ ఖాతాలో వేసుకున్నారు. అనంతరం 147 పరుగుల లక్ష్యఛేదనతో బరిలోకి భారత్, ఓపెనర్ అభిషేక్ శర్మ(5) నిరాశపరిచాడు. వన్‌డౌన్‌లో వచ్చిన కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ (1) మరోసారి నిరుత్సాహపరిచాడు. మరో ఓపెనర్ శుభ్‌మన్ గిల్ (12) ఎక్కువసేపు క్రీజులో నిలబడలేకపోయాడు. 4 ఓవర్లకే 3 కీలక వికెట్లు జారవిడుచుకుని భారత జట్టు పీకల్లోతు కష్టాల్లో పడింది. ఈ దశలో క్రీజులోకి వచ్చిన తిలక్ వర్మ ఆచితూచి ఆడుతూ వీలుచిక్కినప్పుడల్లా బౌండరీలు, సిక్సర్లు బాదుతూ జట్టు స్కోరుబోర్డును పరుగులెత్తించాడు. అభిమానుల్లో సంతోషం నింపాడు. సంజూ శాంసన్‌తో, శివమ్ దూబెతో కలిసి ఇన్నింగ్స్‌ను చక్కదిద్ది జట్టును విజయతీరాలకు చేర్చాడు. దీంతో టీమిండియా 19.4 ఓవర్లలో 5 వికెట్లు కోల్పోయి 150 పరుగులు చేసి విజయం సాధించింది. ఈ మ్యాచ్ గెలుపులో బౌలింగ్‌లో కుల్‌దీప్ యాదవ్, బ్యాటింగ్‌లో తిలక్ వర్మ, శివమ్ దూబె అద్భుత ప్రదర్శనే కీలక పాత్ర పోషించింది.

**టోర్నీలో మూడుసార్లు పాక్ ఓటమి**

ఆసియా కప్ టోర్నీలో భారత్ చేతిలో పాకిస్తాన్ మూడు సార్లు పరాజయం పాలైంది. లీగ్‌లో ఓ సారి, సూపర్-4లో రెండోసారి, ఫైనల్‌లో మరోసారి చిత్తుగా ఓడింది. మొత్తమ్మీద పాకిస్తాన్‌పై తమదే పైచేయి అని మరోమారు టీమిండియా నిరూపించుకుంది.

# నిర్లక్ష్యమా! కుట్రకోణమా?

>> ఉంటే టివికె విజయ్ ర్యాలీ సంఘటనకు సంబంధించి కేంద్ర హోంశాఖ సమగ్రనివేదికలు కోరింది. సంఘటన ఎలా జరిగింది, పూర్వాపరాలు, రాష్ట్రప్రభుత్వ చర్యలు వంటి వాటిపై సమగ్ర నివేదిక ఇవ్వాలని కోరింది. అలాగే తమిళనాడు ముఖ్యమంత్రి ఎంకె స్టాలిన్, మంత్రి ఉదయనిధి స్టాలిన్‌లు ఆసుపత్రుల్లో చికిత్సపొందుతున్న బాధితులను పరామర్శించారు. అనుకోకకుండా 30 వేలమందికిపైగా ఒక్కసారిగా వచ్చిపడటంతో తొక్కిసలాట జరిగింది. రాష్ట్రప్రభుత్వం మృతుల కుటుంబాలక పదిలక్షలు, బాధితులకు లక్షరూపాయలు చొప్పున పరిహారం ప్రకటిస్తే కేంద్రంనుంచి పిఎం సహాయనిధినుంచి మృతులకు రెండు లక్షలు, గాయపడినవారికి 50 వేల వంతున ఆర్థికసాయం ప్రకటించారు. బాధితులకు మెరుగైన చికిత్స అందించాలంటూ ఆదేశాలు జారీచేసారు. ఇదిలా ఉంటే టివికె చీఫ్ విజయ్‌పై పోలీసులు కేసునమోదుచేసిన సంగతి తెలిసిందే. పార్టీ ప్రధాన కార్యదర్శి ఆనంద్, జాయింట్ సెక్రటరీనిర్మల్‌కుమార్‌లపై ఎఫ్ఐఆర్‌లు నమోదుచేసారు. ఎడిజిపి ఎస్ డేవిడ్‌సన్ ధృవీకరించారు. విజయ్ ఇద్దరు సహాయకులపైనా ఎఫ్ఐఆర్ నమోదుచేసామన్నారు.

**మృతుల కుటుంబాలకు విజయ్ రూ.20 లక్షలు చొప్పనసాయం**

సంఘటన హృదయవిదారకంగా ఉందని, ఈ బాధ ఆ కుటుంబాల్లో ఎన్నటికీ వీడనిదని టివికె చీఫ్ విజయ్ పేర్కొన్నారు. మృతుల కుటుంబాలకు రూ.20లక్షల వంతున ఆర్థికసాయం అందిస్తామని, గాయపడినవారికి రెండు లక్షలచొప్పున సాయం చేస్తామని ప్రకటించారు. తమ ఆత్మీయులను కోల్పోయిన కుటుంబీకులందరికీ ఆయన ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

**తొక్కిసలాటపై కుట్రకోణం ఉంది: టివికె పార్టీ**

కాగా కరూర్‌లో జరిగిన తొక్కిసలాటలో కుట్రకోణం ఉందని, ర్యాలీలో గుర్తుతెలీని వ్యక్తులు రాళ్లు విసరడం, పోలీసులు లాఠీ ఛార్జిచేయడంవల్లనే తొక్కిసలాటపెరిగి ఈ ఘోరం జరిగిందని టివికె మద్రాస్ హైకోర్టును ఆశ్రయించింది. సిబిఐ లేదా ప్రత్యేక దర్యాప్తు బృందాన్ని ఏర్పాటుచేసి విచారణ జరిపించాలనికోరింది. టివికె తరపున న్యాయవాది ఎస్ అరివళగన్ ఈ పిటిషన్ దాఖలుచేసారు. హైకోర్టు చీఫ్‌జస్టిస్ దండపాణి నివాసానికి వెళ్లి విచారణ జరిపించాలని విజ్ఞప్తిచేసామని సోమవారం మధ్యాహ్నం 2.15 గంటలకు హైకోర్టులోని మధురైబెంచ్‌కు కేసు విచారణకు వస్తుందని తెలిపారన్నారు. ఇదిలా ఉంటే ఈ సంఘటనతో విజయ్ ఇంటికి భద్రతను పెంచారు. ఆదివారం ఉదయంనుంచే విజయ్ ఇంటివద్ద భారీ సంఖ్యలో పోలీసులను మొహరించారు.

**సంఘటనస్థలానికి ఏకసభ్య కమిషన్ ఛైర్మన్**

ఇదిలా ఉండగా ఆదివారం ప్రభుత్వం నియమించిన ఏకసభ్య కమిషన్ ఛైర్మన్ హైకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ అరుణా జగదీశన్ సంఘటన ప్రాంతాలను సందర్శించారు. అలాగే ఆసుపత్రిలో చికిత్సపొందుతున్న బాధితులను కూడా పరామర్శించారు. రాష్ట్ర డిజిపి ఇతర రెవెన్యూ జిల్లా కలెక్టర్, ఎస్‌పి ఇతర అధికారులనుంచి క్షేత్రస్థాయి నివేదికలు అందించాలని కోరారు. సంఘటన పూర్వాపరాలు, బాధ్యతారాహిత్యం, బందోబస్తు వివరాలు మొత్తం కావాలని ఆమె అధికారులను ఆదేశించారు.

# గరుడసేవకు పోటెత్తిన భక్తులు

>> ఆదివారం ఉదయం మోహినీ అవతారం వాహనసేవ ముగియగానే ఎక్కడి భక్తులు అక్కడే అలాగే గ్యాలరీల్లో, మాఢవీధుల్లో కూర్చున్నారు. మాఢవీధుల్లోని గ్యాలరీల్లో 2.80లక్షలమంది భక్తులు వాహనసేవలు వీక్షించే సౌకర్యం కలిగింది. దసరా సెలవులు, పెరటాసిమాసంతోబాటు ఆదివారం రాత్రి జరిగిన బ్రహ్మోత్సవాల్లో గరుడవాహనసేవ వీక్షణకు ఆంధ్రప్రదేశ్,తెలంగాణ రాష్ట్రాలనుండేగాక తమిళనాడు,కర్నాటక,మహారాష్ట్రల నుండి భక్తులు అనూహ్యంగా తిరుమలకు రావడంతో ఆదివారం ఉదయంనుండి కొండంతా భక్తజనసందోహంగా మారింది. ఉదయం 5గంటల నుండి ఆలయమాఢవీధుల్లోని గ్యాలరీల్లోకి భక్తులు చేరారు. మధ్యాహ్నం 12గంటలకు మాఢవీధుల్లోని గ్యాలరీల్లో 2.30లక్షల మంది భక్తులు నిండిపోయారు. మిగిలినభక్తులు గ్యాలరీల్లోకి చేరుకోవడానికి పోలీసులతో వాగ్వాదానికి దిగారు. ఎక్కడ భక్తులను అక్కడే నిలువరించారు. దాదాపు 50వేలమందివరకు భక్తులు తిరుమలలోనే పలు చోట్ల వెలుపల వేచివుండాల్సిన పరిస్థితి ఏర్పడింది.

మధ్యాహ్నం రెండుగంటల తరువాత భక్తులను గ్యాలరీల్లోకి అనుమతించలేదు. ఆదివారం ఉదయం భక్తుల రద్దీ మరింత రెట్టింపయ్యింది. ఉదయం నుండే గ్యాలరీల్లోకి చేరుకునే భక్తులసంఖ్య క్రమంగా పెరిగింది. మధ్యాహ్నం 12 గంటలకే తిరుమలలో ఆలయ తూర్పుమాఢవీధి, దక్షిణమాఢ,ఉత్తర పడమర వీధుల్లో గ్యాలరీలు పూర్తిగా నిండిపోయాయి. ఉదయం 11గంటల నుండి నిరంతరాయంగా భక్తులకు 14రకాల వంటకాలు తయారుచేసి నిరంతరాయంగా అర్ధరాత్రి 12గంటల వరకు సాంబార న్నం, పెరుగన్నం, బిస్మిల్లాబాత్, చక్కెర పొంగలి, 4లక్షల మజ్జిగ ప్యాకెట్లు, పాలు, కాఫీ, సాయంత్రం సుండలు, అటుకలు తదితర అన్నప్రసాదాలు,తాగునీరు శ్రీవారి సేవకులు, టిటిడి ఉద్యోగులు పంపిణీచేశారు.ఎప్పటికప్పుడు తిరుపతి జిల్లా ఎస్పీ సిసికెమెరాల ద్వారా క్రౌడ్‌మేనేజ్‌మెంట్ పరిశీలిస్తున్నారు. చిన్నపాటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా భారీగా 4వేలమంది పోలీసులతో భద్రత కల్పిస్తున్నారు.

**తిరుమలలో 38 ఎల్ఇడి స్క్రీన్లు:**

సకల సౌకర్యాలు కల్పించినా మధ్యాహ్నం నుండి గ్యాలరీల్లోకి చేరుకోలేని భక్తులకు గరుడవాహనసేవ వీక్షించేందుకు ఆలయ మాఢవీధుల్లో 22 ఎల్ఇడి స్క్రీన్లు ,భక్తుల రద్దీ వున్న ఇతరప్రాంతాల్లో 16కలిపి 38పెద్ద డిజిటల్ స్క్రీన్లపై వీక్షించారు.ఆదివారం ఒక్కరోజు భక్తులకు సంతృప్తికరంగా ఆనందనిలయుడ్ని దర్శనం కల్పించేందుకు,వాహనసేవ వీక్షణకు అన్ని దర్శనాలను రద్దుచేశారు. ఆదివారం మధ్యాహ్నం నుండి తిరుమలలోని అనేక ప్రాంతాలలో, మాఢవీధుల్లోని గ్యాలరీలను టిటిడి ఛైర్మన్ బిఆర్‌నాయుడు, టిటిడి ఇఒ అనిల్‌కుమార్‌సింఘాల్, సివిఎస్‌ఒ మురళీకృష్ణ, ఎస్పీ సుబ్బరాయుడు, ఇతర అధికారులు కలిసి స్వయంగా ఎక్కడికక్కడే ఎప్పటికప్పుడు భక్తుల సౌకర్యాలపై ఆరాతీస్తూ తనిఖీలు చేశారు. మధ్యాహ్ననికి 4వేల వాహనాలు నిండిపోవడంతో ప్రైవేట్ వాహనాలను, ట్యాక్సీలను, భక్తుల వాహనాలను తిరుమలకు అనుమతించలేదు. అలిపిరిలోనే పార్కింగ్ చేయించారు.

## వారం - వర్జ్యం

29-09-2025, సోమవారం
శ్రీ విశ్వావసు నామ సంవత్సరం,
ఆశ్వయుజ మాసం, దక్షిణాయణం
శరద్ ఋతువు, శుక్లపక్షం
సప్తమి సా.4.28
మూల పూర్తి
వర్జ్యం : రా.4.32-6.17
దు.మ.12.23-1.11,
2) మ.2.47-3.35
రాహుకాలం - ఉ.7.30-9.00

## వార్తాఫలం

**మేషం :** వృత్తి వ్యాపారాలు అనుకూలంగా ఉంటాయి. నూతన పెట్టుబడులలో నిదానం అవసరం.

**వృషభం:** శత్రువర్గం ఎంతగానో ఇబ్బంది పెడతారని మీరు భావిస్తారు. వాహనసౌఖ్యం.

**మిథునం:** ముఖ్యమైన పత్రాలను జత చేయవలసిన వాటిని మరిచిపోయే అవకాశం ఉంది.

**కర్కాటకం:** హితులు, శ్రేయోభిలాషులు, పెద్దలను కలుసుకొని చర్చలు సాగిస్తారు.

**సింహం:** ఉద్యోగయత్నాలు ముమ్మరం చేసి సానుకూల ఫలితాలను సాధిస్తారు.

**కన్య :** పుకారులను నమ్మకండి. సంతాన విద్యా విషయంలో కొంత అశాంతికి లోను అవుతారు.

**తుల :** శ్రమించి అనుకున్న పనులు ఆలస్యంగానైనా పూర్తిచేసి నామమాత్రపు ఫలితాలు సాధిస్తారు.

**వృశ్చికం:** భాగస్వామ్య పెట్టుబడులలో ఆలోచించి నిర్ణయాలు తీసుకోవడం చెప్పదగిన సూచన.

**ధనుస్సు:** మీ మాట దురుసుతనం వల్ల మిత్రులు సైతం శత్రువులుగా మారే ప్రమాదం ఉంది, జాగ్రత్త.

**మకరం:** బాధ్యతలను సక్రమంగా నెరవేరుస్తారు. నూతన కార్యక్రమాలకు శ్రీకారం చుడతారు.

**కుంభం:** పాత బాకీలు వసూలై ఆర్థిక అవసరాలు తీరుతాయి.

**మీనం :** ఇంట్లో శుభకార్యాల ప్రస్తావన ఉంటుంది. ఆరోగ్య సమస్యలు కొంత మెరుగుపడతాయి.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# అక్టోబర్ 2న ఖాదీయే ధరించండి

>> కారణం వల్ల ఈసారి విజయదశమి చాలా స్పెషల్‌గా నిలువనుంది. సరిగ్గా 100 ఏళ్ల క్రితం విజయదశమి పండుగ రోజునే ఆర్ఎస్ఎస్ ఆవిర్భవించింది. ఈ విజయదశమి రోజునే ఆర్ఎస్ఎస్ శత వార్షికోత్సవం కూడా జరగనుంది. ఆ సంస్థ వందేళ్ల ప్రస్థానం అపూర్వమైంది మాత్రమే కాదు, స్ఫూర్తిదాయకమైంది కూడా. వందేళ్ల క్రితం ఆర్ఎస్ఎస్ ఏర్పాటైన సమయానికి మన దేశం బానిస సంకెళ్లలో ఉంది. శతాబ్దాల తరబడి బానిస సంకెళ్లలో బందీ అయినందు వల్ల భారతీయుల ఆత్మవిశ్వాసం, ఆత్మ గౌరవాలకు మానిపోని గాయమైంది. దేశ ప్రజల్లో ఆత్మన్యూనతా భావం ఏర్పడింది. అందుకే దేశానికి స్వాతంత్ర్యం ఎంత ముఖ్యమో, సైద్ధాంతిక బానిసత్వం నుంచి స్వేచ్ఛ కూడా అంతే ముఖ్యంఅని ప్రధాని పేర్కొన్నారు. వికసిత్ భారత్ లక్ష్య సాధనకు దేశ ప్రజలు స్వయం సమృద్ధి బాటలో నడవడం తప్పనిసరని ప్రధాని నరేంద్ర మోడీ అన్నారు. ఇందుకోసం స్వదేశీ తయారీ ఉత్పత్తులనే కొనుగోలు చేయాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ప్రధాని అక్టోబర్ 2న గాంధీ జయంతిని పురస్కరించుకొని ప్రజలంతా ఖాదీ వస్త్రాలు కొనుగోలు చేసి ధరించాలని కోరారు. స్వాతంత్ర ఉద్యమ సమయంలో స్వదేశీ ఉత్పత్తులపై మహాత్మా గాంధీ ప్రజల్లో పెద్ద ఎత్తున అవగాహన కల్పించారని గుర్తు చేశారు. కాలక్రమంలో ఖాదీకి ప్రజాదరణ క్షీణించినప్పటికీ గత 11 ఏళ్లుగా మళ్లీ పెరుగుతోందని అన్నారు. ప్రపంచ ఆర్థిక రంగం అస్థిరతను, అనిశ్చితిని ఎదుర్కొంటున్న తరుణంలో మిగతా దేశాల మాదిరిగానే మనం కూడా సొంత ఆర్థిక ప్రయోజనాల విషయంలో అప్రమత్తంగా ఉండాలని, స్వదేశీ ఉత్పత్తుల వాడకానికి పెద్దపీట వేయాలని ప్రధాని మోడీ పిలుపునిచ్చారు. రాజకీయ పార్టీలు కూడా విభేదాలను పక్కనబెట్టి దీనిపై దేశవ్యాప్త విప్లవానికి నడుం బిగించాలని కోరారు. రానున్న రోజుల్లో వరుసగా పండుగలు ఉన్నాయి. ప్రతి పండుగకి మనం వస్తువులను కొనుగోలు చేస్తాం. ఈసారి జీఎస్టీ ఆదా ఉత్సవాలు కొనసాగుతున్నాయి. ఒక బలమైన సంకల్పంతో పండుగలను మరింత ప్రత్యేకంగా మార్చొచ్చు.

ఈ దఫా పండుగలను స్వదేశీ ఉత్పత్తులతోనే జరుపుకుంటామని నిర్ణయించుకుంటే, పండుగ తాలుకా సంతోషం మరింత రెట్టింపు అవుతుంది. షాపింగ్ చేసే సమయంలో ఒకల్ ఫర్ లోకల్ మంత్రాన్ని గుర్తుంచుకోవాలి. దేశంలో తయారైన వస్తువులనే కొనండి. చేనేత, హస్తకళాకారులు రూపొందించిన ఉత్పత్తులనే ఇంటికి తీసుకెళ్లండి. భారత పౌరులు కష్టపడి తయారు చేసిన వస్తువులనే వినియోగించండి. వీటిని పాటించడం ద్వారా మనం కేవలం వస్తువులను మాత్రమే ఇంటికి తీసుకెళ్లడం లేదు. ఒక విశ్వాసాన్ని తీసుకెళుతున్నాం. ఆత్మ నిర్భర భారత్ సాకారం కావాలంటే అందుకు స్వదేశీ ఒక్కటే మార్గం అని మోడీ అన్నారు. మన పండుగలే మన సంస్కృతిని కలకాలం సజీవంగా ఉంచుతాయి. ఛట్ పూజ సందర్భంగా మనం అస్తమిసున్న సూర్యుడిని పూజలతో గౌరవిస్తాం. యునెస్కో అపూర్వ సాంస్కృతిక వారసత్వ జాబితాలో ఛట్ పూజను చేర్పించే దిశగా కేంద్ర ప్రభుత్వం ప్రయత్నాలు చేస్తోంది. ఈ చేరిక జరిగితే, ప్రపంచవ్యాప్తంగా అన్ని దేశాల ప్రజలు ఈ పండుగ ప్రాధాన్యం గురించి తెలుసుకోవడం మొదలుపెడతారు. అంతర్జాతీయ పండుగగా ఛట్ పూజ మారుతుంది. కొంతకాలం క్రితం మా ప్రభుత్వం చొరవ వల్లే కోల్‌కతా దుర్గాపూజను యునెస్కో జాబితాలో చేర్చారని మోడీతెలిపారు.

# మున్సిపాలిటీలు నగర పంచాయతీలు

>> కొన్నింటిని మున్సిపాల్టీలు, కార్పొరేషన్లలో విలీనం చేయడం వంటి, మరికొన్ని పంచాయితీలను కలిపి ఉడా (అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ)లుగా అభివృద్ధి చేయడం వంటి అంశాలపై దృష్టి సారిస్తున్నారు. వాస్తవానికి గతంలోనే పట్టణీకరణకు కీలక మార్గదర్శకాలను జారీ చేశారు. పట్టణీకరణ తరువాత ఆయా ప్రాంతాల్లో జనాభా ప్రాతిపదికన కనీసం 20 నుంచి 40 వేల మంది వరకు ఉండాలని, ప్రతి చదరపు కిలోమీటర్కు 400 మందితో జనసాంద్రత ఉండాలని ఆ మార్గదర్శకాల్లో సూచించిన సంగతి తెలిసిందే. అలాగే ఆ ప్రాంతంలో నివసిస్తున్న వారిలో 25 శాతం వరకు ప్రజలు వ్యవసాయేతర కార్యక్రమాల్లో ఉపాధి పొందుతుండాలని, అక్కడ పరిశ్రమలను భారీగా ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకోవాలని కూడా నిర్దేశించారు. పట్టణీకరణ విధానాన్ని విస్తృతం చేసేందుకుగాను భూసేకరణ అవకాశాలను కూడా పెంచాలని పేర్కొన్నారు. ఆదాయం కోసమేనా..? ఆదాయాన్ని పెంచుకోవడం కోసమే రాష్ట్ర ప్రభుత్వం ఈ చర్య తీసుకుంటోందన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది. పల్లెలతో పోలిస్తే పట్టణాల్లో వివిధ రకాల పన్నులు, సేవల రుసుములు ఎక్కువన్న సంగతి తెలిసిందే. మౌళికవసతుల ఏర్పాటు సంగతి ఎలా ఉన్నప్పటికీ తక్షణం ఖజనాను నింపుకునే అవకాశం ఉండటంతో ఆ దిశలో ప్రభుత్వం అడుగులు వేస్తున్నట్లు భావిస్తున్నారు.

29-9Pg3exHMNWJQEKLCTV.qxd:29-9Pg3exHMNWJQEKLCTV.qxd 1/1/02 6:27 AM Page 1



# తిరుమల సమాచారం

## గరుడునిపై వేంకటాద్రివాసుడు అభయం

### గోవిందనామ స్మరణలతో మార్మోగిన తిరుమల



**తిరుమల,సెప్టెంబరు 28ప్రభాతవార్తప్రతినిధి:** 108 వైష్ణవదివ్యదేశాల్లో గరుడసేవ అత్యంత ప్రా ముఖ్యత సంతరించుకుంది. గరుడవాహనం ద్వారా స్వామివారు దాసానుదాస ప్రవృత్తికి తాను దాసుడని తెలియజేశారు. జ్ఞానవైరాగ్య ప్రాప్తికోరే మానవులు జ్ఞానవైరాగ్య రూపాలైన రెక్కలతో విరాజిల్లే భగవద్వాహనుడైన గరుడుని దర్శిస్తే సర్వపాపాలు తొలగుతాయని భక్తకోటికి తెలియ జేశారు. ఏడుకొండలస్వామి సాలకట్ల బ్రహ్మోత్స వాల్లో ఆదివారం రాత్రి విశేషాభరణాల అలంకృ తుడైన మలయప్పస్వామి తనకెంతో ప్రీతిపాత్ర మైన గరుడుని అధిరోహించి ఆలయ మాఢవీధు ల్లో ఊరేగారు. జగన్నాటక సూత్రధారి మలయ ప్పస్వామి భక్తజనానికి దర్శనమిచ్చాడు. చల్లటి వాతావరణంలో వింజామరలు చల్లగా విసురుతుండగా భక్తుల గోవిందనామస్మర ణల మెల్లగా మలయప్పస్వామి భక్తకోటిని కరుణిస్తూ భక్తకోటికి స్వామివారు సకలం నేను న్నానంటూ అభయమిచ్చాడు. ఏడుకొండలు ఏడులోకాలకు ప్రతీక. ఇందులో గరుడాద్రి (వేంకటాద్రి) పర్వతంపై కొలువై వున్న తిరుమల శ్రీవేంకటేశ్వ రుడు మహామహిమాన్విత మైన దేవుడు. ఈ వాహనసేవలో పెద్దజీయర్‌స్వామి, చిన్నజీయర్ స్వామి, టిటిడి ఛైర్మన్ బిఆర్ నాయుడు, బోర్డు సభ్యులు శాంతారాం, దివాకర్‌రెడ్డి, పనబాకలక్ష్మి, వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి, ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, జంగాకృష్ణమూర్తి, టిటిడి ఈఓ అనిల్‌కుమార్‌సిం ఘాల్ దంపతులు, తిరుపతి జిల్లా కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్, తిరుపతి కమి షనర్ మౌర్య, సివిఎస్‌ఓ మురళీకృష్ణ, తిరుపతి జిల్లా ఎస్పీ లంకెల సుబ్బరాయుడు,తిరుమల అడిషనల్‌ఎస్పీ రామకృష్ణ, డిఎస్పీ విజయశేఖర్, వివిఎస్‌లు ఎన్టీవిరామ్‌కుమార్, సురేంద్ర, ఆలయ డిప్యూటీ ఈఓ లోకనాథం ,సిపిఆర్‌ఓ డాక్టర్ తలారి రవి, అర్చకులు,వేదపండితులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.



## 'శృంగారరసాధిదేవతగా జగన్మోహనాకారుడు'

**తిరుమల,సెప్టెంబరు 28ప్రభాతవార్తప్రతినిధి:** కన్నులపండువగా సప్తగిరులపై జరుగుతున్న సాలకట్ల వార్షిక బ్రహ్మోత్సవాల్లో ఐదవరోజు ఆదివారం ఉదయం మోహినీఅలంకారంలో మలయప్పస్వామి ముగ్ధమనోహరంగా భక్తులను కటాక్షించాడు. ఉదయం నిత్యకైంకర్యాలు ముగిసిన తరువాత ఆలయంలోపల నుండి వెలుపలకు వచ్చిన శ్రీనివాసప్రభువు శృంగారరసాధిదేవతగా మోహినీరూపంలో భక్తులకు మోక్షంకలిగించాడు. ఆపదమొక్కుల వాడు శ్రీమలయప్పస్వామి దంతపుపల్లకిపై చేతిలో బంగారపుచిలుకను ధరించి మరోరూపంలో పక్కనే శ్రీకృష్ణుడు ఆలయంముందుకు వేంచేశారు. కమనీయమైన శ్రీకాంతునిరూపం జగత్సమ్మోహకంగా కనువిందుచేసింది. "పుంసాం మోహసరూపాయ" అన్నట్లు శ్రీమహావిష్ణువు ఏరూపం ఎత్తినా,పురుషులకు కూడా సమ్మోహకుడవుతాడు. ఈ వాహనసేవలో పెద్దజీయర్‌స్వామి,చిన్నజీయర్‌స్వామి, టిటిడి ఛైర్మన్ బిఆర్‌నాయుడు, బోర్డు సభ్యులు శాంతారం, దివాకర్‌రెడ్డి,పనబాకలక్ష్మి, వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి, ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, జంగాకృష్ణమూర్తి, టిటిడి ఈఓ అనిల్‌కుమార్ సింఘాల్ దంపతులు, సివిఎస్‌ఓ మురళీకృష్ణ, తిరుపతి జిల్లా ఎస్పీ లంకెల సుబ్బరాయుడు, ఆలయ డిప్యూటీ ఈఓ లోకనాథం ,సిపిఆర్‌ఓ డాక్టర్ తలారి రవి, అర్చకులు,వేదపండితులు పాల్గొన్నారు.



### గరుడకు ముందు వరుణుడి పలకరింపు

## వర్షాన్ని ఖాతరుచేయని భక్త జనం

**తిరుమల,సెప్టెంబరు 28 ప్రభాతవార్తప్రతినిధి:** ఏడుకొండలపై జరుగుతున్న వెంకన్న బ్రహ్మోత్సవాల్లో ఆదివారం రాత్రి జరిగిన అత్యంత ముఖ్యమైన గరుడవాహనసేవకు ముందు మధ్యాహ్నం వరుణదేవుడు పెద్దపెద్ద చినుకులతో పలకరించాడు. ఉదయం నుండి గ్యాలరీలను అంటిపెట్టుకున్న జనం వాహనసేవ వరకు కదల కమెదలక భక్తితో కూర్చున్నారు. ఉన్నఫళంగా వర్షం కురిసింది. వర్షానికి గ్యాలరీల్లో గంటలు తరబడి వేచివున్న భక్తులు ఏమాత్రం చలించలేదు. పదినిమిషాలు వర్షం కురిసింది. సాయంత్రం 4.30గంటలకు మళ్ళీ వరుణదేవుడు తిరుమలలో వర్షించినా భక్తులు చలించలేదు, సాయంత్రం 6.30గంటలకు ప్రారంభమైన గరుడవాహనసేవ సుమారు అర్ధగంటపాటుపైగా వాహనమండపంలోనే విఐపిలకు ప్రత్యేక దర్శనంకోసం నిలిపివుంచారు.రాత్రి 7.05గంటలకు వాహన మండపం నుండి కదలిన గరుడునిపై మలయప్పను చూసి భక్తులు గోవింద నామాలతో భక్తిని చాటుకున్నారు. కాగా ప్రతి ఏటా బ్రహ్మోత్సవాల్లో గరుడసేవకు వరుణుడు రావడం సంప్రదాయం.





## అన్నప్రసాదాలు, తాగునీరు అందాయా..

### గ్యాలరీల్లో సౌకర్యాలపై అడుగడుగునా టిటిడి ఛైర్మన్, ఇఒ ఆరా

**తిరుమల,సెప్టెంబరు 28ప్రభాతవార్తప్రతినిధి:** దసరా సెలవులు...ఆపై పెరటాసి మాసం బ్రహ్మోత్సవాల గరుడసేవ ఆదివారం రాత్రి జరగడంతో అనూహ్యంగా భక్తులు తిరుమలకు పోటెత్తారు. ఉదయం నుండి మాఢవీదుల్లోని గ్యాలరీలకు తరలిరావడంతో గరుడవాహనం రావడానికి ముందే మధ్యాహ్నం నుండి టిటిడి ఛైర్మన్ బిఆర్ నాయుడు,, టిటిడి ఈఓ అనిల్‌కుమార్‌సింఘాల్,ఇతర అధికారులు తమతమ హోదాను మరచి భక్తులను చేరువగా పలకరించారు.

ఆప్యాయంగా మాట్లాడి తాగు నీరు, కాఫీ, మజ్జిగ, అన్నప్రసాదాలు, సౌకర్యాల కల్పనపై, సదుపాయాల గురించి ఆరా తీశారు. గ్యాలరీల్లో శ్రీవారి సేవకులతో, సిబ్బందితో అందుతున్న సేవలపై భక్తులు సంతృప్తి వ్యక్తం చేయడంతో వారితో కరచాలనం చేసి మరీ ముందుకు కదులుతున్నారు.

# నేడు మూల నక్షత్రం సందర్భంగా పటిష్ట ఏర్పాట్లు

### రోజూ లక్ష దాటుతున్న భక్తుల సంఖ్య

### రద్దీ దృష్ట్యా ప్రత్యేక బలగాలు

### నేడు అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించనున్న సిఎం చంద్రబాబు



ఆదివారం మీడియాతో మాట్లాడుతున్న ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ లక్ష్మీశ, విజయవాడ సిపి రాజశేఖర్ బాబు

**విజయవాడ,సెప్టెంబరు 28,ప్రభాతవార్తప్రతినిధి:** దసరా ఉత్సవాల సందర్భంగా శ్రీకనక దుర్గమ్మ జన్మ నక్షత్రమైన మూల నక్షత్రం రోజున శ్రీ సరస్వతి దేవి అలంకారంలో దర్శనం ఇవ్వనున్న అమ్మవారిని దర్శించుకునేందుకు వచ్చే భక్తుల కోసం పటిష్ట ఏర్పాట్లు చేసినట్లు జిల్లా కలెక్టర్ లక్ష్మీశ తెలిపారు. మూల నక్షత్రం రోజున దర్శన ఏర్పాట్ల పై విజయవాడ నగర పోలీస్ కమిషనర్ రాజశేఖర్ బాబు, దుర్గగుడి ఈవో శీనా నాయక్ తో కలసి ఆదివారం మీడియా తో మాట్లాడారు. గడచిన నాలుగు రోజుల నుంచి ప్రతిరోజు లక్ష మందికి పైగా భక్తులు దర్శనం చేసుకున్నారని చెప్పారు. ఈరోజు లక్షన్నర వరకు భక్తులు రావచ్చని తెలియజేశారు. ఈరోజు రాత్రి 9 గంటల వరకే భక్తులను క్యూ లైన్ లోకి అనుమతిస్తామని చెప్పారు. రాత్రి 11 గంటల తర్వాత క్యూలైన్లో నిలబడే భకులు సరస్వతి దేవి అలంకారంలో అమ్మవారిని రేపు దర్శించుకుంటారని తెలిపారు. కృష్ణా నదికి వరద ఉధృతి పెరిగినందున, రెండవ నెంబర్ ప్రమాద హెచ్చరిక జారీ చేశామని తెలిపారు. భక్తులు అప్రమత్తంగా ఉండాలని, స్నానానికి నదిలో దిగడం వంటివి చేయవద్దని చెప్పారు. విజయవాడ నగర పోలీస్ కమిషనర్ రాజశేఖర్ బాబు మాట్లాడుతూ ఎన్నడూ లేని విధంగా అమ్మవారి దర్శనానికి భక్తులు విచ్చేస్తున్నారని తెలిపారు. సహజంగా రోజుకు 70 నుంచి 80000 ఉండే భక్తుల సంఖ్య ఇప్పుడు లక్ష దాటిందన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న స్త్రీ శక్తి పథకం, విజయవాడ ఉత్సవ్ కార్యక్రమం దీనికి కారణం కావచ్చు అని అన్నారు. 36 కంపార్ట్మెంట్ లన్నీ భక్తులతో నిండినట్టు చెప్పారు. పెరిగిన భక్తుల రద్దీ నేపథ్యంలో అదనంగా ఏపీ ఎస్పీ ప్లటూన్లను రప్పిస్తున్నామని, రోప్ పార్టీలు అందుబాటులో ఉంచుతున్నామని తెలిపారు. మొత్తం భక్తుల్లో విఐపి ల సంఖ్య రెండు శాతం మాత్రమేనని చెప్పారు. సోమవారం విఐపి పాసులు జారీ చేయడం లేదని చెప్పారు. భారీ వాహనాలు నగరంలోకి ప్రవేశించకుండా రేపు ట్రాఫిక్ ను మళ్లిస్తున్నట్లు చెప్పారు.

దుర్గగుడి ఈవో శీనా నాయక్ మాట్లాడుతూ సోమవారం రెండు లక్షల మంది అమ్మవారిని దర్శించుకుంటే అవకాశం ఉందని చెప్పారు. కుంకుమార్చన, శ్రీ చక్ర నవార్చన వంటి ప్రత్యేక పూజలు చేయించుకునేవారి కోసం భవాని ఘాట్, గాంధీ మ్యూజియం నుంచి వాహనాలు ఏర్పాటు చేశామని తెలిపారు. ఉదయం 7 నుంచి 8 మధ్య ఆ వాహనాలలోనే దేవస్థానానికి రావాలని, ఇతర వాహనాలను అనుమతించమని చెప్పారు.

సోమవారం మధ్యాహ్నం మూడున్నర నుంచి నాలుగున్నర గంటల మధ్య రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పిస్తారని తెలిపారు. భక్తులకు కోరినన్ని లడ్డూలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు.

# దుర్గమ్మ ఆశీస్సులతో అభివృద్ధి పథంలో రాష్ట్రం: మంత్రి సవిత

**విజయవాడ,సెప్టెంబరు 28,ప్రభాతవార్తప్రతినిధి:** విజయవాడ కనక దుర్గమ్మ ఆశీస్సులతో సీఎం చంద్రబాబు నేతృత్వంలో ఏపీ అభివృద్ధిలో దూసుకుపోతోందని రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి ఎస్.సవిత తెలిపారు. రాష్ట్రంపైనా, విజయవాడ నగర ప్రజలపైనా కనక దుర్గమ్మ చల్లని ఆశీస్సులు ఎప్పుడూ ఉంటాయన్నారు. దేవీ నవరాత్రుల్లో భాగంగా ఆదివారం ఏడో రోజు విజయవాడలోని ఇంద్రకీలాద్రిపై వెలిసిన కనక దుర్గమ్మవారికి రాష్ట్ర చేనేత, జౌళి శాఖ కమిషనర్ రేఖారాణితో కలిసి మంత్రి సవిత ఆదివారం పట్టు వస్త్రాలు సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మంత్రి సవితను అర్చకులు వేదాశీర్వచనంతో పాటు తీర్థప్రసాదాలు అందజేశారు. అనంతరం ఆమె మీడియా పాయింట్ వద్ద మాట్లాడారు. లక్షలాది తరలొస్తున్న భక్తులకు ఎటువంటి ఇబ్బందులూ తలెత్తకుండా దేవస్థానం అధికారులు పకడ్బందీ ఏర్పాట్లు చేశారన్నారు. కనక దుర్గమ్మ చల్లని దీవెనతో సీఎం చంద్రబాబు నేతృత్వంలో ఏపీ అభివృద్ధిలో దూసుకుపోతోందన్నారు. రాష్ట్రంపైనా, విజయవాడ నగర ప్రజలపైనా కనక దుర్గమ్మ చల్లని ఆశీస్సులు ఎప్పుడూ ఉంటాయని మంత్రి ఆకాంక్షించారు.

**ఉచిత దర్శనం:** లక్షలాదిగా తరలొస్తున్న భక్తులకు అమ్మవారి ఉచిత దర్శనం కల్పిస్తున్నట్లు మంత్రి సవిత వెల్లడించారు. ఆదివారం నుంచి దసరా ఉత్సవాలు ముగిసేవరకు ఉచిత దర్శనాలకు అనుమతిచ్చారన్నారు. అమ్మవారి దర్శనానికి స్త్రీ శక్తి పథకం ఎంతో దోహదం చేస్తోందని, సుదూరం నుంచి మహిళలు ఉచిత బస్సు ప్రయాణం ద్వారా ఇంద్రకీలాద్రికి చేరుకుంటున్నారని మంత్రి సవిత తెలిపారు. కనకదుర్గమ్మను దర్శించుకున్న అనంతరం మంత్రి సవిత క్యూ లైన్లో ఉన్న భక్తులతో మాట్లాడారు. ఏర్పాట్లు, సౌకర్యాల గురించి అడిగి తెలుసుకున్నారు. ఏర్పాట్లన్నీ బేషుగ్గా ఉన్నాయని భక్తులు సంతృప్తి వ్యక్తంచేశారు. కొండపై ఏర్పాటు చేసిన ప్రత్యేక వైద్య శిబిరాలను మంత్రి సవిత పరిశీలించారు. ఏయే మందులు అందుబాటులో ఉన్నాయో అడిగి తెలుసుకున్నారు. భక్తుల కోసం ఆర్ఎంపీ శాఖ కష్టపడుతున్న వైద్య ఆరోగ్య సిబ్బందిని మంత్రి సవిత ప్రశంసించారు. అంతకుముందు ఆలయానికి వచ్చిన మంత్రి సవితకు ఆలయ అధికారులు, అర్చకులు సంప్రదాయ రీతిలో ఘన స్వాగతం పలికారు. ఏడో రోజు ఆదివారం అమ్మవారు శ్రీమహాచండీ అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు.





## ఉప్పొంగి ప్రవహిస్తున్న కృష్ణమ్మ

### ప్రాజెక్టు 26 క్రస్ట్ గేట్ల ద్వారా నీటి విడుదల

### జలాశయం నీటిమట్టం 585.80 అడుగులు

**నాగార్జునసాగర్, ప్రభాతవార్త సెప్టెంబరు 28:** నాగార్జున సాగర్ జలాజయానికి ఉరకలేస్తున్న కృష్ణమ్మ ఎగువప్రాంతాలలో విస్తారంగా కురుస్తున్న వర్షాలతో ఉధృతంగా కృష్ణమ్మ ప్రవహిస్తున్నది. ఆదివారం సాయంత్రానికి సాగర్ ప్రాజెక్టుకు 5,88,580,క్యూసెక్కుల వరద నీరు వచ్చిచేరుతుంది,ఈ నేపథ్యంలో ప్రాజెక్టు అధికారులు 26 రేడియల్ క్రస్ట్ గేట్లను విడుదల చేసి 5,45,884,క్యూసెక్కుల నీరు,విడుదల చేస్తున్నారు,ఇందులో 2గేట్లు 20 అడుగులు, 24,గేట్లు15 అడుగుల ఎత్తు విడుదల చేశారు. జలాశయం పూర్తిస్థాయి నీటిమట్టం 590 అడుగులు,కాగా ప్రస్తుత నీటిమట్టం585.80 అడుగులకు చేరుకుంది,ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటి సామర్థం 312.0450టీఎంసీలు కాగా ప్రస్తుతం 299.7430,టీఎంసీల నీరు నిల్వఉంది. కుడికాల్వద్వారా 8,529, క్యూసెక్కులు, విడుదలను నిలిపివేశారు, జలా శయం ప్రధాన జల విద్యుత్ కేంద్రం ద్వారా 32,967, క్యూసెక్కులు ఎస్ఎల్‌బీసీ ద్వారా 12,00, క్యూసెక్కులు, నీరు దిగుబకు విడుదలవుతుంది, అదేవిధంగా ప్రాజెక్టు నుంచి అవుట్ ఫ్లో పూర్తిస్థాయిలో 5,88,580,క్యూసెక్కుల నీరు దిగువకు కొనసాగుతోంది.

## నేడు శరన్నవరాత్రుల్లో కీలకఘట్టం

### శ్రీ సరస్వతి దేవిగా దుర్గమ్మకు సిఎం పట్టువస్త్రాలు

### దుర్గమ్మకు మంత్రి సవిత పట్టువస్త్రాలు

**ఇంద్రకీలాద్రి, సెప్టెంబరు 28, ప్రభాతవార్త:** అమ్మలగన్న అమ్మ బెజవాడ దుర్గమ్మ ఆలయంలో దసరా ఉత్సవాలు అంగరంగ వైభవంగా కొనసాగుతున్నాయి. దుర్గమ్మవారు శ్రీ మహాచండీ దేవిగా భక్తులను ఆదివారం అనుగ్రహించారు. రాత్రి పది గంటల వరకు దుర్గమ్మవారిని లక్ష పదివేల మంది భక్తులు దర్శించుకున్నారని ఇఓ వికె శీనా నాయక్ తెలిపారు. కలెక్టర్ .లక్ష్మీషా, విజయవాడ సిపి రాజశేఖర్‌బాబు, కమీషనర్ .రామచంద్రమోహన్, .ఇఓ వికె .శీనా నాయక్ లు ఏర్పాట్లు ఎప్పటి కపుడు పరిశీలించారు. అమ్మవారి దర్శనానికి భక్తుల సంఖ్య అంతకంతకు పెరుగుతుండడంతో మూలానక్షత్రంరోజున సోమవారం భక్తులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. సుమారు 2లక్షల మంది సోమవారం శ్రీ అమ్మవారిని జన్మనక్షత్రం రోజు న దర్శించుకుంటారని అంచనా. దుర్గమ్మవారిని అర్జున అవార్డు గ్రహీత జ్యోతి సురేఖ ఆదివారం దర్శించుకున్నారు. బెజవాడ దుర్గమ్మవారి అలంకారం కోసం దాతలు సిఎం రాజేష్ రు.10లక్షల విలువైన 90 గ్రాముల బంగారు ఆభరణాలను తమ భార్య ప్రకృతి పేరిట విరాళంగా అందించారు. అలాగే ఉచిత ప్రసాదానికి విజయవాడకు చెందిన మంజూష రు.1లక్ష విరాళాన్ని అందించారు. దుర్గమ్మవారికి రాష్ట్ర మంత్రి సవిత పట్టువస్త్రాలు అందించారు. ఏడవరోజైన ఆదివారం రాత్రి 10 గంటలకు ఒక లక్ష పదివేల మంది భక్తులు దర్శించుకున్నట్లు ఇఓ వికె శీనా నాయక్ వెల్లడించారు.

దుర్గమ్మవారిని ఆదివారం శ్రీ మహాచండీదేవి అవతారంలో జస్టిస్ ఐఎఎస్ అధికారి అజయ్ జైన్, ఎమ్మెల్యే రాధాకృష్ణ, రిటైర్డ్ జస్టిస్ కృపాసాగర్, జస్టిస్ సునీల్ చౌదరి, జస్టిస్ కిరణ్మయి, అర్జున అవార్డు గ్రహీత జ్యోతి సురేఖ, ఎంపి కేశినేని శివనాథ్, మంత్రి కందుల దుర్గేష్, ఏపి ఛీఫ్ సెక్రటరి కె. విజయానంద్ తదితర ప్రముఖులు దర్శించుకున్నారు.

త కృష్ణానదిలో పెరిగిన వరద నీటని కలెక్టర్ లక్ష్మీషా పరిశీలించారు. ఈ సందర్భంగా భక్తులు జల్లు స్నానాలు మాత్రమే చేయాలని చెప్పారు. వరద వల్ల ఇబ్బంది లేకుండా రెండంచెల బ్యారికెడ్లు ఏర్పాటు చేయించారు. దసరాకు వచ్చే భక్తులను జల్లు స్నానాలు మాత్రమే చేయడానికి అనుమ తించాలని అధికారులను ఆదేశించారు.


## 75యేళ్లు నిండటంతోనే బాధ్యతల నుంచి తప్పుకున్నా

### సిపిఐ కంట్రోల్ కమిషన్ ఛైర్మన్ నారాయణ



**విజయవాడ,సెప్టెంబరు 28,ప్రభాతవార్తప్రతినిధి:** పార్టీ తాజా నిబంధనవళిని అనుసరించి కీలక బాధ్యతలనుంచి తప్పుకున్నట్లు సీపీఐ క్రమశిక్షణా కమిటీ ఛైర్మన్ డాక్టర్ కంకణాల నారాయణ స్పష్టం చేసారు.తన వయసు 75 ఏళ్ళు నిండటంతో జాతీయ కార్యదర్శి పదవి నుంచి తప్పుకున్నట్లు తెలిపారు.సీపీఐ కంట్రోల్ కమీషన్ ఛైర్మన్‌గా తనను పార్టీ జాతీయ సభలో ఎన్నుకున్నారన్నారని తెలిపారు.. తన సామాజిక మాధ్యమ ఖాతాలో ఈ విషయాన్ని స్పష్టంగా వివరించారు. 75 ఏళ్ళు నిండిన వారు కీలక పదవుల నుంచి రిలీవ్ కావాలని చండీఘడ్‌లో జరిగిన పార్టీ జాతీయ మహాసభలో నిర్ణయం తీసుకున్నారు. పార్టీ ప్రధాన కార్యదర్శి పదవికి మాత్రం సడలింపునిచ్చారు. దాన్ని అనుసరించి ఆ పదవిలో డి.రాజా కొనసాగుతారు' అని వివరించారు. పార్టీలో అంతర్గత సమస్యలు ఉత్పన్నమైనప్పుడు వాటిని సక్రమంగా పరిష్కరించేందుకు కంట్రోల్ కమీషన్‌ను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. సమకాలీన రాజకీయకంశాలు,ఇతర సమస్యలపై తాను స్పందించి మాట్లాడతానన్నారు.పార్టీలో నూతనాలోచన విధానాలు కలిగిన యువ నాయకత్వం అవసరమన్నారు.

## మత్సకారులకు ప్రయోజనం లేని 'ఫిష్‌ఆంధ్రా': మంత్రి అచ్చెన్నాయుడు



**విజయవాడ,సెప్టెంబరు28,ప్రభాతవార్తప్రతినిధి:** వైసీపీ ప్రభుత్వంలో మత్సకారులకు కొత్తగా ఒక్క బోటు, వల,వాహనం వంటివేవీ ఇవ్వలేదని, ప్రధానమంత్రి మత్స్యసంపద యోజన క్రింద కేంద్రం నిధులిస్తూ వాటిని 'ఫిష్ ఆంధ్రా'కు మళ్ళించారని వ్యవసాయశాఖ మంత్రి అచ్చెన్నాయుడు మండిపడ్డారు. రూ.51 కోట్లు ఖర్చు చేసి షాపులు నిర్మించారని, వీటిలో చాలా వరకు పనిచేయడం లేదని,అసలు ఫిష్‌ఆంధ్రా వల్ల మత్స్యకారుల్లో ఎవరికీ ప్రయోజనం కలగలేదన్నారు.ఈ మేరకు మంత్రి కార్యాలయం విడుదల చేసిన ప్రకటనలో 2014-19 మధ్య మత్సకారులకు స్వర్ణయుగంగా ఉండేదని, వేట నిషేధ భృతి రూ.4వేల చొప్పున ఇవ్వడంతో పాటు చేపలు పట్టుకునేందుకు అన్నీ అందించామని చెప్పారు. గత ప్రభుత్వం ఆపేసిన డీజిల్ సబ్సిడీని ఈ ప్రభుత్వం ఇచ్చిందని, ప్రమాదవశాత్తూ మరణించిన 63 మందికి రూ.5 లక్షల చొప్పున సాయం అందచేశామని చెప్పారు.కాకినాడ ఎంఎల్‌ఏ వనమాడి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ కేజ్ కల్చర్ తీసుకురావాలని కోరారు. ఆక్వా రైతాంగానికి తమ ప్రభుత్వం పూర్తి అండగా ఉంటుందన్నారు.ఆక్వా ఉత్పత్తులకు గిట్టుబాటు ధర కల్పనలో ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా ఉంటుందన్నారు. వ్యవసాయరంగంలో యూరియా వాడకాన్ని తగ్గించమంటున్నామని,ఇందుకు ప్రతిగా కొన్ని ప్రోత్సాహాలు ఇస్తామన్నారు.

# కరూర్ తొక్కిసలాట ఘటనపై ఉప ముఖ్యమంత్రి పవన్ దిగ్భ్రాంతి

**విజయవాడ,సెప్టెంబరు 28,ప్రభాతవార్తప్రతినిధి:** తమిళనాడులోని కరూర్‌లో నటుడు, తమిళగ వెట్రి కళగం (టీవీకే) పార్టీ అధ్యక్షుడు విజయ్ నిర్వహించిన ర్యాలీలో జరిగిన తొక్కిసలాట ఘటనపై ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి, జనసేన అధినేత పవన్ కల్యాణ్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ దుర్ఘటన అత్యంత దురదృష్టకరమని ఆయన విచారం వ్యక్తం చేశారు. ఈ ఘటనకు సంబంధించి పవన్ కల్యాణ్ ఒక ప్రకటన విడుదల చేశారు. ప్రాథమిక సమాచారం ప్రకారం ఈ తొక్కిసలాటలో 31 మంది మరణించారని తెలిసి షాక్‌కు గురయ్యానని తెలిపారు. మృతుల్లో ఆరుగురు చిన్నారులు కూడా ఉండటం తనను తీవ్రంగా కలచివేసిందని ఆవేదన వ్యక్తం చేశారు. మరణించిన వారి కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ ప్రమాదంలో గాయపడిన వారికి తమిళనాడు ప్రభుత్వం తక్షణమే మెరుగైన వైద్య సేవలు అందించాలని పవన్ కల్యాణ్ విజ్ఞప్తి చేశారు. క్షతగాత్రులు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.

## రాజ్యాంగంపై ప్రతిపౌరుడుకి అవగాహన ఉండాలి

### రైల్వే ఎస్సీ,ఎస్టీ ఉద్యోగుల సంఘం ఎడి ఎస్ కిశోర్ కుమార్

**గుంతకల్లు రైల్వే, సెప్టెంబరు 28, ప్రభాత వార్త:** భారతదేశపు ప్రతిపౌరుడికి రాజ్యాంగ అవగాహన కల్పించడమే తమ ధ్యేయమని అఖిల భారత రైల్వే ఎస్సీ,ఎస్టీ ఉద్యోగుల సంఘం గుంతకల్లు డివిజన్ అదనపు డివిజనల్ కార్యదర్శి జీ.ఎస్.కిశోర్ కుమార్ పేర్కొన్నారు. స్థానిక రైల్వే స్టేషన్ ప్రాంగణంలో జరిగిన కార్యక్రమంలో రాజ్యాంగ పుస్తకాలను పౌరులకు అందజేశారు. ప్రస్తుత ఆధునిక యుగంలో యువతకు రాజకీయ అవగాహన కల్పించడంతోపాటు దేశపౌరుల ప్రాథమిక హక్కులు, రక్షణ, భద్రతలను కల్పించాలనే ఉద్దేశంతో రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ రాజ్యాంగాన్ని రూపోందించారని వీటిని క్షేత్ర స్థాయిలో నివసించే పౌరులవరకు ప్రతి ఒక్కరికి అందించాలనే లక్ష్యంతో రాజ్యాంగ పుస్తకాల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టామన్నారు. కార్యక్రమంలో రైల్వే ఎస్సీ,ఎస్టీ ఉద్యోగుల సంఘం పూర్వ అధ్యక్షుడు ఇ.వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.



రాజ్యాంగ పుస్తకాలను పంపిణీ చేస్తున్న కిశోర్ కుమార్

వార్త

ఇద్దరి మధ్య వైరం సంభవించిందంటే అందుకు వారిలో ఒక్కరే కారణం కావచ్చు. కాని అది దీర్ఘకాలం కొనసాగిందంటే ఇద్దరూ బాధ్యులే.

-థామస్ ఫుల్లర్

# గుణపాఠం ఇంకెప్పుడు?

జనం పోగుబడినచోట రద్దీ ఏర్పడుతుంది. అలాంటిచోట గందరగోళం, తొక్కిసలాటకు ఆస్కారం ఉంటుంది. హడావుడి, ఆందోళనల మధ్య తొక్కిసలాటలు సర్వసాధారణం. అలా అని సరిపెట్టుకోవడం కన్నా గత అనుభవాల బేరీజుతో మరో దుస్సంఘటన జరగకుండా చూసుకోవడం విజ్ఞుల లక్షణం. ప్రతి దుస్సంఘటన మరో కొత్తదారికి మలుపు కావాలి. ఈ మధ్యకాలంలో సందర్భం, సమయం ఏదైనా ఇలాంటి సంఘటనలు జరిగి దాని వైఫల్యాలను పూస గుచ్చినట్లు బహిర్గతపరిచాయి. అన్ని సంఘటనల్లోనూ విషాదాన్ని. ముఖ్యంగా ప్రాణనష్టాన్ని చవిచూసాము. అవన్నీ మానవ తప్పిదాలు కారణంగా, నిర్వాహకుల నిర్లక్ష్యం వలన సంభవించినట్లు నిరూపితమయ్యాయి. దేవాలయాలు, జాతరలు, ఎన్నికల ప్రచారర్యాలీలు, సెలబ్రిటీలు హాజరయ్యే వేడుకల సందర్భంగా జనం పోగుబడినప్పుడు, అలాంటి ప్రదేశాల్లో జాగ్రత్తలు తీసుకోవాల్సిన బాధ్యత పోలీసు యంత్రాంగం మీద ఉంటుంది. ఇలాంటి కార్యక్రమాలు, జనసమ్మోహన యాత్రలు, రాజకీయ పక్షాల రకరకాల విన్యాసాలకు జనాల రద్దీని బట్టి పోలీస్ అనుమతులు తీసుకోవడం అవసరం. కానీ తమిళనాడు కరూర్‌లో టీవీకె పార్టీ అధినేత సినీ యాక్టర్ విజయ్ ర్యాలీ సందర్భంగా కనీసం 40 మంది మృతి చెందారు. ఇక్కడి విషయం గురించి చర్చించుకోవాలంటే వాస్తవాలు భిన్నంగా ఉన్నాయి. పోలీసు ఉన్నతాధికారులు చెబుతున్న వివరాలను బట్టి ఆ పార్టీ తమ ర్యాలీకి కేవలం 10 వేల మందిని వస్తారని అనుమతి తీసుకోగా, 27 వేలమంది జనం పిల్లాపాపలతో తరలివచ్చారు. అనుమతులిచ్చిన పోలీసు యంత్రాంగం కూడా స్వీయ అంచనాలు వేసుకునీ మరీ అనుమతులు ఇవ్వాలి. అవసరమైన భద్రత కల్పించాలి. అవన్నీ చేయకుండా వాళ్ల అంచనా మేరకు భద్రత కల్పించామని తేలికగా తీసిపడేయడం పోలీసు విధి, నిర్వహణ అనిపించుకోదు. విషాద ఘటనల నేపథ్యం, జనఅంచనాలు, ఏర్పాట్లు గురించి సమీక్షించి విశ్లేషిస్తే నేతలు, అధికారులు ఎవరికివారు తాజా దుస్సంఘటనకు తాము బాధ్యత కాదంటే తాము బాధ్యత కాదనే ధోరణితో ఉన్నారు. ప్రాణనష్టం సంభవించినపుడు కేవలం సంతాపాలు వ్యక్తం ఊరుకోగలరే తప్ప మరో ప్రమాదాన్ని నివారించే ప్రయత్నాలు చేయలేకపోతున్నారు. కనీసం వ్యవస్థను, ఆ వ్యవస్థలోని బాధ్యతారాహిత్యాన్నీ కూడా మందలించలేకపోతున్నారు. ఇదీ కలియుగ ధర్మం. మరోసారి అలాంటి దుస్సంఘటనలు జరుగకుండా ఎలాంటి చర్యలు తీసుకున్నారన్న విషయంపై పర్యవేక్షణ లేక కనీసం సమీక్షలు జరిపిన సందర్భాలు కూడా కానరావు. తమిళనాట ఎంజీ రామచంద్రన్, కరుణానిధి, జయలలిత, రజనీకాంత్, కమల్ హాసన్, తాజాగా ఇప్పుడు దళపతి విజయ్‌లకు చెప్పుకో దగినంతమంది అభిమానులున్నారు. వారంతా రాజకీయ ప్రవేశమున్నవారే. పైగా వారివారి రాజకీయ ప్రచారసభలకు భారీ బందోపస్తు అలవాటు పడినవారే. వారిని చూడగలగడం తమ అదృష్టమని, పూర్వజన్మ సుకృతమని భావించే అభిమానులే ఎక్కువమంది ఉన్నారు. రాజకీయాల్లోకి వచ్చే కథానాయకులకు ఆ మాత్రం ఫాలోయింగ్ ఉండడం కొత్తేమీ కాదు. అలాంటి రాష్ట్రంలో ప్రజాదరణ ర్యాలీ నిర్వహించుకోవల్సినప్పుడు ఆయా పార్టీ నిర్వాహకులకు, ప్రభుత్వ పోలీసు యంత్రాంగానికి బాధ్యత ఉంటుంది. వారు తగినన్ని జాగ్రత్తలు తీసుకోవాల్సి ఉంటుంది. అలాంటి సందర్భాల్లో ఏమాత్రం ఆదమరచి ఉన్నా అనుకోని సంఘటనలు జరిగే వీలుంది. ఇప్పుడదే జరిగింది. కరూర్ ర్యాలీకి విజయ్ ఉదయం 12 గంటలకు వస్తారని ప్రకటించగా దాదాపు 7 గంటలు ఆలస్యంగా హీరో చేరుకున్నారు. వారానికి 2 రోజులు ప్రజల్ని కలిసేందుకు విజయ్ పర్యటన ప్రణాళిక ప్రకారమే ఈ కార్యక్రమం మొదలైంది. ఏమైతేనేం రాత్రి 7.20కి బస్ కరూర్‌చేరుకోగా విజయ్ ప్రసంగం ప్రారంభిస్తుండగానే, అంతవరకు వేచివున్న జనం తమ హీరోను చూడాలని ముందుకు కదిలారు. అందులో చిన్నపాప తప్పిపోయిందన్న మాటలు వినిపించగా జనంలో అలజడి బయలుదేరి తొక్కిసలాట జరిగింది. అప్పటికే నిరాహారంగా, కనీసం మంచినీళ్లు కూడా అందుకోలేని పరిస్థితిలో ఉన్న అభిమానులు స్పృహతప్పి కిందపడిపోయారు. అదే సమయంలో విజయ్ మాట్లాడుతూ రేపటి అసెంబ్లీ ఎన్నికల్లో టీవీకే, డిఎంకెల మధ్యనే పోటీ ఉంటుందని, బీజేపీకి ఓటు వేయొద్దని, డిఎంకె, బీజేపీల మధ్య రహస్య ఒప్పందాలున్నాయని అన్నారు. ఇలాంటి రాజకీయ ప్రసంగంతో అలజడి పెరిగింది. తొక్కిలాస మొదలైంది. దాంతో ఊపిరాడక పదహారు మంది స్త్రీలు, ఎనిమిది మంది చిన్నారులు మృతి చెందారు. దాదాపు వంద మంది క్షతగాత్రులయ్యారు. వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు. ఆ తర్వాత మరికొందరు చనిపోవడంతో ఆదివారం నాటికి మృతుల సంఖ్య నలభైకి పెరిగింది. సమయం, సన్నివేశం ఏదైనా అది దుర్ఘటనలకు దారి తీసిన సందర్భాలకు మసిపూసి మారేడు కాయ చేసినట్లుండకూడదు. దీని వలన ప్రజలకు కానీ, దుఃఖిత కుటుంబాలకు కానీ మేలు చేకూరదు. గతంలో ఎన్టీఆర్ వంటి అగ్రనేతలు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో తెలుగుదేశం పార్టీ ప్రకటించి తెలుగునాట పల్లె పల్లెకూ రథయాత్ర చేసినప్పుడు కూడా మచ్చుకు ఒకటైనా దుస్సంఘటన నమోదు కాలేదు. కాగా నేడు టివికె పార్టీ పకడ్బందీగా ఏర్పాట్లు చేయడంలో వైఫల్యం చెందినందునే చేదు అనుభవాన్ని ఎదురుచూడాల్సి వచ్చింది.

ఎత్తైన పర్వతాలను ఎక్కేందుకు ఎలా వంగి నడుస్తామో ఉన్నత లక్ష్యాలను సాధించేందుకు కొంత అణుకువతో మెలగాలి.



రామకృష్ణ పరమహంస

కొందరు గొప్పవారుగా జన్మిస్తారు, మరికొందరు గొప్పవారుగా జీవిస్తారు. ఇంకా కొందరు గొప్పవారుగా తయారవుతారు.



ఫ్రాంక్లిన్

# ప్రజావాక్కు



## పిల్లల భవిష్యత్తుకు అల్పాహార పథకం

తెలంగాణ ప్రభుత్వం తమిళనాడు ఉదయం అల్పాహార పథకాన్ని ఆదర్శంగా తీసుకోవడం శుభపరిణామం. పేద కుటుంబాల పిల్లలు తరచుగా ఉదయం అల్పాహారం లేకుండా పాఠశాలకు వెళ్తారు. దాంతో చదువుపై ఏకాగ్రత తగ్గి, హాజరు కూడా ప్రభావితమవుతుంది. అలాంటి పరిస్థితుల్లో పాఠశాలలోనే పోషకాహారంతో కూడిన అల్పాహారం అందిస్తేవిద్యార్థులు ఆరోగ్యంగా, ఉత్సాహంగా చదువుకోవచ్చు. తమిళనాడులో ఈ పథకంమంచి ఫలితాలు ఇచ్చినట్లు అనుభవం చెబుతోంది. అదే మార్గంలో తెలంగాణ కూడా అడుగులువేయడం, పిల్లల భవిష్యత్ పట్ల ప్రభుత్వ కట్టుబాటును సూచిస్తుంది. పథకం విజయవంతం కావాలంటే వంట నాణ్యత, పర్యవేక్షణ, పారదర్శకత కీలకం.

- తిప్పర్తి శ్రీనివాస్, చొప్పదండి

## జనరిక్ మందులపై అవగాహన అవసరం

జనరిక్ మందులవినియోగాన్ని ప్రోత్సహించడం నేటి సమాజానికి, ముఖ్యంగా ఆర్థికంగా బలహీన వర్గాల వారికి అత్యంత కీలకం. బ్రాండెడ్ మందులతో సమానమైన నాణ్యతతో, 30నుంచి 80తక్కువ ధరకు లభించే జనరిక్ మందులు ప్రజల ఆరోగ్యహక్కును సాకారం చేయగలవు. జనరిక్ ఔషధాలు ప్రపంచ ఆరోగ్య ప్రమాణాలకు అనుగుణంగాతయారవుతాయి. బ్రాండెడ్ కంపెనీలు మార్కెటింగ్, బ్రాండింగ్‌ల కోసం చేసే అనవసర ఖర్చులు జనరిక్ మందులకు ఉండవు. అందుకే అవి తక్కువ ధరకే అందుబాటులోకి వస్తాయి. జనరిక్ మందుల వాడకం పెరిగితే, వైద్య ఖర్చులు తగ్గుతాయి.

- సి.హెచ్.ప్రతాప్, శ్రీకాకుళం

## ప్రకృతిని కాలుష్య రహితం చేద్దాం

అప్పట్లో వర్షాలు పడి వరదల్లో కొట్టుకు వచ్చిన మురికి నీరు చెరువుల్లోకి చేరికాలుష్యంగా మారడంతో ఆ మురికి నీటిని స్వచ్ఛమైన నీరుగా మార్చడానికి పెద్దలందరూ ఔషధ గుణాలు కలిగిన అరుదైన పువ్వులతో శాస్త్రీయంగా భక్తితో బతుకమ్మ పండుగను జరుపుకుని నీటిని కాలుష్య రహితంగా చేసేటోళ్లు..ఈ రోజుల్లో తంగేడు, గునుగు పువ్వులు కరువయ్యి. కాగితపు పూలకు కలర్లు అద్ది శాస్త్రీయపూలను మరిచి వ్యాధుల బారిన పడేలా చేస్తున్నారు. ఇకనైనా ప్రకృతి పూలను తెచ్చి పేరుద్దాం.

- కాల్వ నిఖిత, సిద్దిపేట

## లడఖ్‌లో అశాంతి

లడఖ్‌లో లేహ్ పట్టణంలో కొనసాగుతున్న నిరసనలు హింసాత్మక రూపుదాల్చడం, నలుగురి మృతికి దారితీయడం ఆందోళనకరం. కర్ఫ్యూ విధించడం ద్వారా ప్రభుత్వం పరిస్థితిని అదుపులోకి తెచ్చినా, దీర్ఘకాలిక పరిష్కారం కోసం వెంటనే చర్యలు చేపట్టాల్సి ఉంది. జమ్మూ కాశ్మీర్ నుండి వేరుగా కేంద్ర పాలిత ప్రాంతంగా 2019లో లడఖ్ ఏర్పడినప్పుడు అక్కడి ప్రజల్లో సంతోషం వ్యక్తమైంది. తమ చిరకాలపుకోరిక ఒకరాష్ట్రంగా ఏర్పడడం అన్నది సాధ్యం కావడానికి మొదటి మెట్టుగా భావించారు. ఆ తర్వాత లెఫ్టినెంట్ గవర్నర్ ద్వారా కేంద్రం, స్థానికంగా లేహ్ ప్రాంతానికి, కార్గిల్ ప్రాంతానికి చెరొక అభివృద్ధి మండళ్ల ఏర్పాటు ద్వారా పాలనసాగిస్తోంది. ఈశాన్యంలో అమలవుతున్న ఆరవ షెడ్యూల్ గిరిజన ప్రాంతాలకు స్వయం పాలన కోరుతూవస్తున్నారు. ఆదిశగా నిరసనలు, నిరహార దీక్షలు జరుగుతున్నా పెద్ద స్థాయిలో హింస ప్రబలడం ఇదే మొదటిసారి.

- డా.డి.వి.జి. శంకరరావు, పార్వతీపురం

## ప్రాజెక్టులు నిర్మించాలి

తెలంగాణ పురోగమిస్తుంది రాష్ట్రంవిడిపోతే స్వయం సమృద్ధత సాధిస్తాం అని చేసిన పోరాటం గొప్ప మార్పును తెస్తుంది. తెలంగాణ ధాన్యం ఉత్పత్తిలో మొదటి స్థానం సాధించింది. దానికి ప్రధానకారణం చెరువులు కుంటలు మాత్రమే. ఒకనాడు పల్లె పల్లెనా పల్లేర్లు మొలిసే అని పాటపాడుకున్న ఈ నెల ఇవ్వాళ మహబూబ్‌నగర్‌లో కూడా పచ్చటిపొలాలు కనిపిస్తున్నాయి. వాటికి ప్రధాన కారణం కల్వకుర్తి బీమా నెట్టెంపాడ్ కోయిల్ సాగర్ లాంటి ప్రాజెక్టులు ప్రధాన కారణం అయితే ఇప్పుడు ఇది అంత ఎందుకంటే మిషన్ కాకతీయ పథకం ద్వారా పూడిక తీత పనులు జరిగి నీటి నిల్వ సామర్థ్యం బాగా పెరిగింది. తద్వారా జనగామ భద్రాద్రి కొత్తగూడెం మహబూబ్ నగర్ లాంటి కరువు ప్రాంతాలు సైతం జలాన్ని ఒడిసిపట్టడంలో ముఖ్యపాత్ర పోషిస్తున్నాయి.

- భారత అవినాష్, జనగామ

## నిబంధనలు మార్చాలి

భారత దేశంలో ఎన్నికల నిర్వహణలోఎలెక్షన్ కమిషన్ కొన్ని మార్పులు తీసుకురావలసిన ఆవశ్యకతఉంది. ముఖ్యంగా సార్వత్రిక ఎన్నికలు దేశం మొత్తం ఒకేసారి నిర్వహించాలి. అలాగే ముందస్తు ఎన్నికలు నిషేధించాలి. దీనివల్ల ప్రజాధనం వృధా కాకుండా చూడవచ్చు. అలాగే ఎన్నికలను పకడ్బందీగా నిర్వహించాలి. ఎన్నికల నిర్వహణలో లోసుగులను సరి చేయాలి.

- డి. చాంద్ బాషా, కర్నూలు

మనవి

ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సామాజిక, రాజకీయ విశ్లేషణాత్మక రచనలు పంపగోరు రచయితలు మాకు పంపే వ్యాసాలు ఇతర పత్రికలకు కూడా పంపడం సరైన విధానం కాదు. సహకరిస్తారని ఆశిస్తాం. -ఎడిటర్

(e-mail: editpage@vaartha.com)

# ఉద్యోగ కల్పనకు ప్రాధాన్యత ఇవ్వాలి

**అధిక సంఖ్యలో ఉద్యోగాలు కల్పిస్తేనే ప్రోత్సాహకాలు పారిశ్రామిక రంగానికి కల్పించాలి. 2019 బడ్జెట్లో కార్పొరేట్ పన్నును 30 నుంచి 25శాతానికి తగ్గించారు. ఉపాధి అవకాశాలు మాత్రం పెరగలేదు. కార్పొరేట్ సంస్థలు ఈ ప్రోత్సాహకంతో మిగిలే నిధులతో కొత్త పెట్టుబడి పెట్టాలన్నది దీన్ని ఉద్దేశం. అయితే జరిగిందేమిటి ఉద్యోగ కల్పన కల్పించలేదు. ఉద్యోగులను ఎంతమంది నియమించుకుంటారో కంపెనీలు ప్రభుత్వానికి ముందుగా తెలియజేయాలి. ప్రతి ఆర్థిక సంవత్సరం ఉద్యోగాలను పెంచుకుంటూపోయే కంపెనీలకు రాయితీలు ఇవ్వాలి. ఎక్కువ మందిని నియమించండి తక్కువ పన్ను చెల్లించండి అనేది ప్రభుత్వ విధానం కావాలి. యువతకు కావాల్సిన సాంకేతిక పరిజ్ఞానాన్ని అటు కంపెనీలు ఇటు ప్రభుత్వాలు కల్పించాలి. పాలకులు ఉద్యోగ కల్పనకు ప్రాధాన్యత ఇవ్వాలి.**

డాక్టర్ ఎనుగొండ నాగరాజ నాయుడు

నేడు దేశంలో ఉత్పాదక రంగం కుదేలై ప్రభుత్వరంగ సంస్థలను ప్రైవేటుపరం చేయడం వలన మేకిన్ ఇండియా లాంటి పథకాలు సఫలీకృతం కానందున అటు చైనా ఇటు అమెరికా నుంచి అనేక యంత్రాలు, యంత్ర పరికరాలు దిగుమతి చేసుకోక తప్పడం లేదు. పారిశ్రామిక రంగాన్ని పెట్టుబడిదారులకు అప్పగించడం వలన సరళీకృత ఆర్థిక విధానాల వలన జరిగిన ఫలితమిది. కుదేలైన తయారీ రంగం ఒకవైపు ఉండగా నేడు దేశానికి దిక్కుగా సేవల రంగం మాత్రమే ముఖ్యంగా ఐటీరంగం వలన మనం ప్రపంచంలో అగ్రదేశాల సరసన ఉన్నాం. ప్రపంచ దిగ్గజ కంపెనీలలో సైతం మన ఐఐటీ, ఎన్ఐటి, ఐఐఎంలలో చదివిన మన దేశపు విద్యార్థులే సీఈఓలుగా ఉన్నారు. ప్రపంచ సాఫ్ట్వేర్ రంగంలో రాణించడం మనకు గర్వకారణం. దీని పునాదులు ఆనాడు ప్రభుత్వమే ఐఐటీలను ఎన్ఐటీలను స్థాపించి ఐటీ రంగాన్ని అభివృద్ధి చేయడం వలననే జరిగిందనేది మరువరాదు. ఐఐటీలలో ఎన్ఐటీలలోనూ చదువుకున్న యువత ప్రపంచ పెట్టుబడిదారుల దేశాలలో ఉద్యోగాలు పొందేందుకు వలసపోయి వీరంతా అమెరికా, బ్రిటన్, ఆస్ట్రేలియా, యూరప్, దేశాలలో ఆర్థికాభివృద్ధికి గణనీయమైన కృషిచేస్తున్నారు. ప్రపంచ అగ్రగామి కంపెనీలైన గూగుల్, మైక్రోసాఫ్ట్, ట్విట్టర్, వంటి వాటి సీఈవోలుగా మనవారు ఉండటం సంతోషించదగ్గ విషయమే. కృత్రిమ మేధస్సు (ఏఐ) ప్రపంచ సాంకేతిక దృశ్యాన్ని మార్చుతున్న యుగంలో భారతదేశం ఒక కీలకమైన మలుపుదగ్గరఉన్నది. ఐటీ శక్తిగా మనదేశానికి ఎంతో ఖ్యాతి విశాలమైన సాంకేతిక ప్రతిభ ఉన్నప్పటికీ ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశం ఇంకా సొంతంగా ఏఐ ప్లాట్ఫామ్లను అభివృద్ధి చేయలేదు. టిసిఎస్, ఇన్ఫోసిస్, విప్రో వంటి ఐటీ దిగ్గజాలను ప్రపంచానికి అందించిన దేశం మనది. కానీ ఓపెనెల్ నుంచి విడుదలైన చాట్‌జిపిటికు లేదా చైనాకు చెందిన డీప్సీక్ సమానమైన సొంత ఏఐ ఉత్పత్తులను మనం ఇంకా తయారు చేయలేదు. ఈ లోటు ఇప్పుడు మన ముందు ఒక పెద్ద సవాల్ నిలబెట్టింది. పెట్టుబడి పరిశోధనలతోపాటుప్రభుత్వ ప్రైవేటు సంస్థల మధ్య మరింత సమగ్ర సహకారం అవసరం. సరియైన మౌలిక సదుపాయాలు నిధులు లేకుండా స్వదేశీ ఏఐ అభివృద్ధి అసాధ్యం. రీసెర్చ్ అండ్ డెవలప్మెంట్‌పై మన దేశం స్థూల జాతీయోత్పత్తిలో ఒక శాతం కన్నా తక్కువగానే ప్రభుత్వం ఖర్చు చేస్తున్నది. అంటే ఇక ఏఐ ఎలా అభివృద్ధి చెందుతుంది? ఈ రంగంపై విదేశీయులపై ఆధారపడలేం కదా? చైనా అయితే తన స్థూల జాతీయుత్పత్తిలో 2.43 శాతం కృత్రిమ మేధాపైన ఖర్చు చేస్తున్నది. చైనా కృత్రిమ మేధా రంగంలో అమెరికాతో దాదాపు సమాన స్థాయిని పొందడానికి రెండు అంశాలను కారణాలుగా చెప్పవచ్చు. మొదటిది వాణిజ్య సైనిక అనువర్తల అప్లికేషన్లో సెమీ కండక్టర్లను ఉత్పత్తి చేయడానికి అవసరమైన ప్రత్యేక యంత్రాలు, పరికరాలు ఏఐ ప్రాసెసర్ల నుంచి హార్డ్వేర్ ఉత్పత్తులు ఏఐ మోడల్స్‌వరకు మొత్తం డిజిటల్ టెక్నాలజీ రంగంలో అవసరమైన అన్నిటిని విషయంలో స్వయం సమృద్ధిని, సాంకేతిక ఆధిపత్యాన్ని చేరుకోవడానికి చురుకైన స్థిరమైన జాతీయ విధానం కలిగి ఉన్నది. ఇటువంటి పరిస్థితులలో మనదేశం కృత్రిమ మేధా అభివృద్ధికి చేపట్టవలసిన వ్యూహం ఇంతవరకు లేకపోవడం శోచనీయం. నేడు దేశంలో కృత్రిమమేధా ఆధారిత కంపెనీలలో ఉన్న ఉద్యోగాలు పోతున్నాయి. ఉద్యోగస్తులను తొలగిస్తున్నారు. కృత్రిమ మేధా అభివృద్ధి చెందిన నేపథ్యంలో ఇటీవల టాటా కన్సల్టెన్సీ కంపెనీలో 12వేలమంది ఉద్యోగస్తులను తొలగించినారు. టెక్నాలజీ ఆధారిత కార్పొరేట్ సంస్థలు ఉపాధి అవకాశాలు కల్పించగలవా? మన యువతకు ఆ సాంకేతిక పరిజ్ఞానం



లేదుకదా? మూలధన సాంద్రత, ఉత్పత్తి పద్ధతుల ద్వారా కాకుండా శ్రమ సాంద్రత అంటేఎక్కువగా ఉద్యోగ అవకాశాలు కల్పించే ప్రాజెక్టులకు పాలకులు ఎందుకు పోవడం లేదు. వీరికి దేశంలో ఉన్న నిరుద్యోగ సమస్య తెలియదా? ఏటా రెండు కోట్లమందికి ఉద్యోగాలు ఇస్తామని కదా ప్రధానమంత్రి అయింది. ఉద్యోగాలు ఇవ్వడం ద్వారా ప్రజల ఆదాయాలు పెంచడం ఇష్టం లేదా? కంపెనీల ఆదాయాలు పెరిగితే పాలకులకు ఎంత లాభాలు గిట్టుబాటు లభిస్తుందో తెలియదుగానీ ప్రజలకు మాత్రం వాళ్ల భూములు ఖనిజ సంపద, అటవీ సంపద పోగొట్టుకోవడం తప్పనిసరి అయింది. ఏఐ ఆధారిత ఇన్ఫర్మేషన్ టెక్నాలజీకి ఎవరు వ్యతిరేకులు కారు. ఈ టెక్నాలజీని మన నిరుద్యోగులకు అందించితే తప్ప ఏఐ ఆధారిత కంపెనీలో ఏ ఒక్కరికి ఉద్యోగ కల్పన చేయలేవు. యువత నిరాశ నిస్పృహలతో పని, పాటలేకుండా ఉంటే ఈ దేశానికి దిక్కెవరు? పాలకులు నిరుద్యోగ యువతను నిర్లక్ష్యంచేస్తున్నందున యువత జాతి నిర్మాణంలో భాగస్వాములు కాలేకపోతు న్నారు. అటు ఆర్థికాభివృద్ధికి ఇటు సామాజిక భద్రతకు నష్టం వాటిల్లేది యువతలోఅశాంతి హెచ్చరిల్లడంవల్లే కదా? యువతలో నూతన ఉత్సాహం నింపి జీవితం పట్ల ఆశలు రేకెత్తించి అలాంటి విధాన కార్యక్రమాలు రూపొందించి చేపడితే పాలకులు త్రికరణ శుద్ధిగా యువతీ యువకులను అధునాతన ప్రపంచంలోమమేకం చేయగలిగితే శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానంతో కాలాన్ని మించిన వేగంతో యువత పరిగెత్తగలదు. చదివిన చదువుకు సరైన ఉద్యోగం దొరకక కనీస సంపాదనకు సైతం నోచుకోక దుర్భర పరిస్థితిలో మన యువత ఉండటం శోచనీయం. డిగ్రీ పోస్ట్ గ్రాడ్యుయేషన్ పూర్తి చేసి వ్యవసాయ కూలీలుగా పనిచేస్తున్న వైనం పాలకులు ఎందుకు పట్టించుకోవడం లేదో అర్థం కావడం లేదు. సాంకేతిక పరిజ్ఞానం చాలావేగంగా అభివృద్ధి చెందడం, జాబ్ మార్కెట్ కూడా సాంకేతిక విద్య అభివృద్ధి చెందడం వలన యువతకు అనుకూలమైన కావలసిన నైపుణ్యాలను కల్పించగలిగితే సాంకేతిక సాధికారికతో దేశం మెరిసిపోతుంది. ఎందుకనగా ఇంజినీరింగ్ పట్టభద్రులు కూడా సగానికి పైగా నిరుద్యోగులుగా ఉన్నారు. ప్రపంచంలో అత్యంత అల్ప స్థాయిలో సాంకేతిక నైపుణ్యాలను కలిగిన దేశం మనది. మొత్తం శ్రామికులలో కేవలం 4.69 శాతం మాత్రమే శ్రామికులకు ఎంతో కొంత నైపుణ్యం కలిగి ఉన్నారు. మొత్తం శ్రామికులలో చైనాలో 24శాతం, అమెరికాలో 52శాతం, యునైటెడ్ కింగ్డమ్ 68శాతం, జర్మనీలో 75 శాతం, జపాన్‌లో 80శాతం, సౌత్ కొరియాలో 96శాతం శ్రామికులకు పూర్తి నైపుణ్యాలతో ఆర్థిక అభివృద్ధికి ఆయా దేశాలలో సహాయపడుతున్నారు. మన దేశంలో మాత్రమే అత్యంత తక్కువ స్థాయిలో నైపుణ్యం కలిగిన శ్రామికులు ఉన్నారు. కావున మనదేశంలో శ్రామికుల నైపుణ్య శాతం పెంచాలి. ముఖ్యంగా యువత సాంకేతిక నైపుణ్యాన్ని పెంచగలిగితే దేశాభివృద్ధి వేగంగా జరుగుతుంది. దేశాభివృద్ధికి జనాభా నిధిగా ఉండటం మూలాన ఉపాధి అవకాశాలు కల్పించ లేనందువలన ఉపాధి రంగంలో వీరిశాతం కేవలం జనాభాలో రెండు శాతం మాత్రమే. వీరు మాత్రమే నైపుణ్యాలు అభివృద్ధి శిక్షణపొంది ఉన్నారు. కావున యువతకు నైపుణ్య శిక్షణ ఇవ్వడం తక్షణ ఆవశ్యకత ఉన్నదని గమనించాలి. అప్పుడే మన దేశం మూడవ అతిపెద్ద ఆర్థికవ్యవస్థగా అభివృద్ధి చెందగలదు. యునెస్కో లెక్కల ప్రకారం మన దేశంలో సైన్స్ అండ్ టెక్నాలజీ మ్యాథమెటిక్స్ కోర్సులు చేస్తున్నవారు ప్రపంచంలోనే ఎక్కువ. సేవల రంగాలకు సంబంధించిన విద్యా సాంకేతిక పరిజ్ఞానం నేర్చుకుంటున్నవారు మనదేశంలో 26 మిలియన్ల దాటారు. తద్వారా దేశంలో ఎలక్ట్రానిక్స్ తదితర ఉత్పత్తులను చేయవచ్చును. అలా చేయకుండా మన ప్రభుత్వం ఈ వస్తువులను ఎక్కువగా విదేశాల నుండి దిగుమతి చేసుకుంటున్నారు. అధిక సంఖ్యలో ఉద్యోగాలు కల్పిస్తేనే ప్రోత్సాహకాలు పారిశ్రామిక రంగానికి కల్పించాలి. 2019 బడ్జెట్లో కార్పొరేట్ పన్నును 30 నుంచి 25శాతానికి తగ్గించారు. ఉపాధి అవకాశాలు మాత్రం పెరగలేదు. కార్పొరేట్ సంస్థలు ఈ ప్రోత్సాహకంతో మిగిలే నిధులతో కొత్త పెట్టుబడి పెట్టాలన్నది దీన్ని ఉద్దేశం అయితే జరిగిందేమిటి ఉద్యోగ కల్పన కల్పించలేదు. ఉద్యోగులను ఎంతమంది నియమించుకుంటారో కంపెనీలు ప్రభుత్వానికి ముందుగా తెలియజేయాలి. ప్రతి ఆర్థిక సంవత్సరం ఉద్యోగాలను పెంచుకుంటూ పోయే కంపెనీలకు రాయితీలుఇవ్వాలి. ఎక్కువమందిని నియమించండి తక్కువ పన్ను చెల్లించండి అనేది ప్రభుత్వ విధానంకావాలి. యువతకు కావాల్సినసాంకేతిక పరిజ్ఞానాన్ని అటు కంపెనీలు ఇటుప్రభుత్వాలు కల్పించాలి. పాలకులు ఉద్యోగ కల్పనకు ప్రాధాన్యత ఇవ్వాలి. ●

# నదుల పరిరక్షణతోనే మానవాళి మనుగడ

డా. బుర్ర మధుసూదన్ రెడ్డి

భూగ్రహ జీవనాడులుగా జీవనదులు భూమాత ఉపరితలంపై నిరంతరం ఏరులై పారుతూనే ఉన్నాయి. పర్యావరణంలో అతి ప్రధానమైన వనరులుగా జీవ నదులు ప్రాణికోటికి విశిష్ట సేవలను అందిస్తున్నాయి. నదులు ప్రవహించే జలాలు మాత్రమే కాదు, భూమండల గుండె సవ్వడులు. ఈ పుణ్యనదులు ధరణికే ప్రాణమిచ్చేవరాలు. పృథ్వీపై నెలకొన్న సహజ నదులు దేవుడిచ్చిన అపూర్వ వరప్రసాదాలు. జీవనదులు బిలియన్ల మానవాళికే కాదు సకల జీవకోటికి అవసరాలకు తాగు నీటిని, ఆహారాన్ని, జీవనోపాధులను కల్పిస్తున్నాయి. నదీతీరాలు మానవ వికాస కేంద్రాలు, ఆవాస క్షేత్రాలు. ప్రపంచవ్యాప్త జీవవైవిధ్య పునరుద్ధరణతోపాటు సంరక్షణ బాధ్యతలను తీసుకుంటున్నాయి. సువిశాల భారతదేశ పుణ్యభూమిపై ప్రవహిస్తున్న గంగా, గోదావరి, యమున, నర్మద, సింధు, మహానది, కావేరి లాంటి జీవనదులు దేవతలుగా పూజించబడుతున్నాయి. ఏ దేశం లోనైనా నదులు జీవకోటికి తాగు నీటిని ఇవ్వడమే కాకుండా వ్యవసాయం, పరిశ్రమలు, ఉపరితల రవాణా రంగాలకు ఊపిరిగా నిలుస్తున్నాయి. నీటి ప్రాధాన్యాన్ని గుర్తించిన కేంద్రప్రభుత్వం ఇటీవల జలశక్తి మంత్రిత్వశాఖను కూడా ఏర్పాటు చేసి పలు నదుల పరిరక్షణ చర్యలను తీసుకుంటున్నాయి. గత ఐదుదశాబ్దాలుగా మంచి నీటివనరుల్లో జీవించే జీవరాశుల్లో దాదాపు 83శాతం వరకు కనుమరుగయ్యాయని తెలుస్తున్నది. నేటి డిజిటల్ యుగంలో మారుతున్న జీవనశైలి, జీవన విలువల నడుమ నదుల పరిరక్షణ యజ్ఞా నికి అనేక అవాంతరాలు ఎదురవుతున్నాయి. నదీ జలాల కాలుష్యం, పారిశ్రామిక వ్యర్థాల తలనొప్పి, నదీజలాలదుర్వి నియోగం, అర్థరహిత డ్యామ్‌ల నిర్మాణం, జలాల అక్రమ తరలింపు, వాతావరణ ప్రతికూల మార్పులు, స్వార్థానికి నదీమతల్లిని వెన్నుపోటు పొడవడం, అక్రమ మైనింగ్, అడవుల నరికివేత, ఆహార అభద్రత, ఆరోగ్యంపై ప్రతికూల ప్రభావం, ప్రణాళిక రహిత పట్టణీకరణ, నదీజలాల పరిరక్షణ చట్టాల ఉల్లంఘనలు లాంటి కార్యకలాపాలతో నదీ జలాలు పలుచబడడం లేదా గరళ కేంద్రాలుగా మారడం కొనసాగుతున్నది. నదీ జలాల పరిరక్షణ, పునరుద్ధరణ చర్యలను వేగవంతం చేయడానికి ప్రజా చైతన్య కార్యక్రమాల నిర్వహణకు 1980 నుంచి ప్రతి ఏటా సెప్టెంబర్ నాలుగవ ఆదివారం, అనగా 28 సెప్టెంబర్ 2025 రోజున ప్రపంచ వ్యాప్తంగా 'ప్రపంచ నదుల దినం' లేదా 'వరల్డ్ రివర్స్ డే' వేడుకలను నిర్వహించడం జరుగుతున్నది. 2025 ప్రపంచ నదుల దినం ఇతివృత్తంగా 'ఆరోగ్యకరమైన నదులు, ఆరోగ్య వంతమైన భవిష్యత్తు' అనబడే అంశాన్ని తీసుకొని ప్రచారం నిర్వహించుట జరుగుతోంది. నీటికాలుష్య కట్టడి, నీటిని వ్యాపారంగామార్చే ప్రైవేట్ రంగాల రెక్కలు విరవడం, నదీ జలాల దుర్వినియోగాలను అరికట్టడం, వ్యర్థాలను నదుల్లో కలుగకుండా అడ్డుకట్ట వేయడం, శుద్ధజలాల సంరక్షణ, నదీ తీరాల దురాక్రమణలను వ్యతిరేకించడం, వాటర్‌షెడ్ నిర్మాణాలు చేపట్టడం, నదుల జీవవైవిధ్యాలను కాపాడడంలాంటి చర్యలు తీసుకోవడం ద్వారా నదుల పునరుద్ధరణ జరిగి పూర్వపు శుద్ధ జలాలు తిరిగి జరజరా వాగులై, ఏరులై, నదులై నవ్వుతూ ప్రవహిస్తాయి. నదుల పరిరక్షణతో సుస్థిరాభివృద్ధి ముడిపడి ఉంటుంది. ప్రపంచ మానవాళి ఐక్యత తో మానవహారం పడితేనే శుద్ధ నదీజలాల పునర్వైభవం సుసాధ్యం అవుతుంది. నదుల పరిరక్షణ అంటే మానవాళి మనుగడను కాపాడుకోవడమే అని భావించాలి. కాలుష్య నదీజలాలు జీవకోటి ఉనికికే పెను ప్రమాదాలని గుర్తుంచుకోవాలి. ●

# ఫ్యాక్టరీల చట్టసవరణ బిల్లును ఉపసంహరించాలి!

బొల్లిముంత సాంబశివ రావు

చంద్రబాబు నాయకత్వాన ఉన్న కూటమి ప్రభుత్వం 16 నెలలుగా ప్రజావ్యతిరేక, రైతాంగవ్యతిరేక, కార్మిక వ్యతిరేక విధానాలు అమలు జరుపుతూ ఉంది. అందులో భాగమే ఆంధ్రప్రదేశ్ ఫ్యాక్టరీల చట్టసవరణ బిల్లు. ఇదికార్మిక, శ్రామిక వ్యతిరేకబిల్లు. ఆంధ్రప్రదేశ్ దుకాణాల, వాణిజ్య సంస్థల చట్ట సవరణ బిల్లు 2025ను కార్మికశాఖ మంత్రి వాసం శెట్టి సుభాష్ 2025న శాసనసభలో ప్రవేశపెట్టగా సభ ఆమోదంతెలిపింది. సవరణబిల్లు ప్రకారం దుకాణాలు, వాణిజ్యసంస్థల్లో పనిచేసే రోజువారీ వేలలు 8నుండి 10 గంటలకు, ఫ్యాక్టరీ కార్మికుల రోజువారి పనిగంటలు 9 నుండి 10గంటలకు పెరిగాయి. మహిళలు రాత్రి 7 గంటల నుండి ఉదయం 6 గంటల వరకు పనిచేసేందుకు బిల్లులో ఆమోదం తెలపటం జరిగింది. గతంలో మూడు నెలల్లో75 గంటలుగా ఉన్న ఓవర్టైమ్పునిబిల్లు ద్వారా 144 గంటలకు పెంచారు. బిల్లులో సవరించిన అంశాలన్నీ1948 ఫ్యాక్టరీల చట్టంలో పేర్కొన్న కార్మిక హక్కులకు పూర్తి వ్యతిరేకంగా ఉన్నాయి. సవరణబిల్లు కోసం ఏపీ ఫ్యాక్టరీల చట్టంలోని అనేక నిబంధనల్లో మార్పుల చేస్తూ చంద్రబాబు ప్రభుత్వం ముసాయిదా బిల్లును విడుదలచేసింది. ఈ ముసాయిదా బిల్లునే ఇప్పుడు శాసనసభ, శాసనమండలి ఆమోదించాయి. చట్టంలోని సెక్షన్ 54 అనేది కార్మికుల పని గంటలకు సంబంధించినది. కార్మికుడు రోజుకు, వారానికి ఎన్నిగంటలు పనిచేయాలి అనేది ఈసెక్షన్ పేర్కొంటుంది. దీని ప్రకారం కార్మికుడు రోజుకి8.30గంటలు పనిచేయాలి. ఇందులో భోజన విరామం 30నిమిషాలు ఉంటుంది. చట్టంలోనిసెక్షన్ 54లో మార్పులు చేసిరోజుకి 10.30 గంటలు పనిచేయాలని, అందులో భోజన విరామం అర్ధగంటగా బిల్లులో పేర్కొనటం జరిగింది. ప్రస్తుతం చేస్తున్న 9గంటలకన్నా అదనంగా గంటపనిచేయాలి. దుకాణాల్లో పనిచేసే వారు అదనంగా రెండుగంటలు పనిచేయాలి. ఈసవరణతో ఎటువంటి వేతనం లేకుండా కార్మికుని అదనపు శ్రమశక్తిని యజమానులు కొల్లగొట్టిలాభాలు పొందుతారు. అదనపు శ్రమ చేయటంవల్ల కార్మికుడు దోపిడీకిగురౌతాడు. రాష్ట్రాన్ని స్వర్ణాంధ్రగా మారుస్తానని చంద్రబాబు చెప్పటం అంటే కార్మికులను శ్రమదోపిడీకి గురిచేసి జీవితాలను అంధకారంలోకి నెట్టి, యజమానులు లాభాలుపెంచటమా! చట్టసవరణ బిల్లులో వారానికి 48 గంటల పని యథాతథంగా ఉంటుందని చెప్పటం ఆశ్చర్యంగా ఉంది. రోజుకి 10 గంటల ప్రకారం వారంలో60 గంటలు పనిచేయాలి. అలాంటప్పుడు 48 గంటలు ఎలా అమలు జరుగుతుంది. అందుకు సంబంధించిన వివరాలు ఏమీచెప్పలేదు. పనిదినాలు తగ్గితేనే అది సాధ్యం అవుతుంది. ఫ్యాక్టరీలచట్ట సవరణబిల్లుకు ముందు ప్రతి మూడు నెలలకు 50నుండి75 గంటలు కార్మికుని



వ్రాతపూర్వక అనుమతితో అదనంగా ఓవర్టైమ్పని చేయించవచ్చు. సవరణల బిల్లులో దాన్ని144 గంటలకు పెంచారు. దీనివల్ల విశ్రాంతిలేకుండా కార్మికులపై పనిభారంతో వత్తిడికిలోనై, ప్రమాదాలు, ఆరోగ్యసమస్యలు ఏర్పడతున్నాయి. ఓవర్టైమ్పని చేసినందుకు ఇచ్చేవేతనంలో కూడా వ్యత్యాసం ఉంది. ఇద్దరు చేయాల్సిన పనిని ఒకని చేత చేయిస్తారు. దీనివల్ల ఫ్యాక్టరీ యజమాని అదనంగా కార్మికులను నియమించుకునే అవసరంలేకుండా అధికలాభాలు పొందితే, మరోపక్క ఉపాది లేమితో నిరుద్యోగం పెరుగుతుంది. చట్టసవరణలకు ముందు అత్యవసర సర్వీసుల్లో సమ్మె చేయాలంటే 14 రోజుల ముందు సమ్మెనోటీసు ఇవ్వాలి. దీన్ని అత్యవసరంకాని సర్వీసులకు కూడా సవరణల తర్వాత వర్తింపచేశారు. ఫలితంగా అత్యవసరం కాని సర్వీసుల్లో నోటీస్ ఇవ్వకుండానే సమ్మె చేసే హక్కును కార్మికులు కోల్పోతారు. చట్టఉల్లంఘనపైన, ఫ్యాక్టరీల్లో ప్రమాదాలపైనా యాజమాన్యం చిన్నపాటి నష్టపరిహారంతో తప్పించుకునేందుకు చట్టంలోసవరణ చేయటం జరిగింది. దీన్ని అవకాశంగా తీసుకుని యాజమాన్యం ప్రమాదాల బాధ్యత నుంచి, చట్టఉల్లంఘనల నుంచి శిక్షను తప్పించుకునే అవకాశం ఏర్పడింది. ప్రమాదాలకు గురైయ్యే కార్మికులకులభించే పరిహారం నిరుపయోగంగా మారుతుంది. ఫ్యాక్టరీల చట్టంలోని సెక్షన్ 66 ప్రకారం మహిళాకార్మికులతో రాత్రి ఏడు గంటల తర్వాత ఉదయం 6 గంటలలోపు పనిచేయించకూడదు. దీన్ని సవరిస్తూ బిల్లులో మహిళలు రాత్రిపూట కూడా పనిచేయవచ్చని పేర్కొనటం జరిగింది. ఇది మహిళలకు సమానహక్కు కల్పించటంగా పేర్కొంది. వాస్తవంలో తక్కువ వేతనంతో మహిళల శ్రమశక్తిని యజమానులు కొల్లగొట్టే అవకాశం బిల్లుద్వారా కల్పించటమే. భారత సామాజిక వ్యవస్థ అర్థభూస్వామ్య సంస్కృతిని కొనసాగిస్తున్నది. ఫలితంగా పురుషాధిక్యత కొనసాగుతూ స్త్రీని విలాస వస్తువుగా చూస్తున్నది. స్త్రీలపై నిరంతరం అనేక అత్యాచారాలు, హత్యలు కొనసాగుతున్నాయి. ఫ్యాక్టరీల్లో పట్టపగలే స్త్రీలు బలవంతపు అత్యాచారాలకు గురౌతున్నారు. అలాంటి పరిస్థితుల్లో రాత్రిపూట పనిచేసే మహిళా కార్మికులకు భద్రతఎలా ఉంటుంది. యజమానులు కల్పించే మహిళాభద్రత ఎలాంటిదో స్త్రీలకు, ప్రజలకు తెలిసిన విషయమే. 2022లో కేంద్రంలోని మోడీప్రభుత్వం, ఎన్నోపోరాటాలు చేసిసాధించుకున్న 44 కార్మిక చట్టాలను ఏకీకృతం చేయటం పేరుతో కార్మిక హక్కులను హరిస్తూ నాలుగులేబర్ కోడ్‌లుగా మార్చివాటిని చట్టాలుగా మార్చేందుకు పార్లమెంట్లో ప్రవేశపెట్టినప్పుడు టిడిపి పార్టీ దానికి మద్దతు తెలిపింది. అప్పుడే తన కార్మిక వ్యతిరేకతను చాటుకుంది. కార్మికవ్యతిరేక విధానాలు అమలు జరపడంలో మోడీవిధానాలనే చంద్రబాబు ప్రభుత్వంఅమలు చేస్తున్నది. ఏపీఫ్యాక్టరీల చట్టసవరణబిల్లు ద్వారా పరిశ్రమల, సంస్థలపై ప్రస్తుత చట్టంవల్ల కలిగే విధానపరమైన ఇబ్బందులు తొలగించేందుకు చేసిందిగా కూటమి ప్రభుత్వం చెప్పటం ద్వారా పరిశ్రమల, ప్రయోజనాల ప్రయోజనాలుకాపాడి, కార్మికహక్కులను కాలరాయటంఅన్నకూటమిప్రభుత్వవిధానం బయటపడింది. చంద్రబాబు ఆలోచనలు, విధానాలు పెట్టుబడిదారుల, ఫ్యాక్టరీల యజమానుల చుట్టూ తిరుగుతూ, కార్మిక హక్కులను హరించేవిగా ఉంటాయి. అందులో భాగమే ఫ్యాక్టరీలచట్ట సవరణబిల్లు. ఈబిల్లునువెంటనేఉపసంహరించాలి. ●

# బీహార్‌లో నితీశ్‌కు ఎదురుగాలి!

### ఈసారి మహాఘట్ బంధన్‌కు అవకాశం

### నిరుద్యోగం, శాంతిభద్రతలే ప్రధానాంశాలు

### ఎన్డీఏ సర్కార్‌పై పెరిగిన వ్యతిరేకత

### ఆర్జేడీకి ఒబిసి, ఇబిసిల మద్దతు

### కాంగ్రెస్‌కు ఓట్లు పెరిగే అవకాశం

### 105-114 సీట్లకే ఎన్డీఏ పరిమితం

### ఎంజీబీకి 118-126 స్థానాలు పక్కా

### లోక్ పాల్ ప్రి-పోల్ సర్వేలో వెల్లడి






**న్యూఢిల్లీ, సెప్టెంబరు 28 :** బీహార్ అసెంబ్లీ ఎన్నికలకు సంబంధించి అక్టోబర్ మొదటి వారంలో షెడ్యూల్ విడుదల కానుంది. ఇప్పటికే అధికార ఎన్డీఏ, ప్రతిపక్ష మహాఘట్‌బంధన్‌లు ఎన్నికల ప్రచారాన్ని అనధికారికంగా ప్రారంభించాయి. పార్టీల మధ్య, నేతల మధ్య విమర్శలు, ప్రతివిమర్శలు, ఆరోపణలు, ప్రత్యారోపణలు వెల్లువెత్తుతున్నాయి. దీంతో బీహార్‌లో రాజకీయ వాతావరణం వేడెక్కింది. ఈ నేపథ్యంలో బీహార్ ప్రజలు ఏమనుకుంటున్నారు? అని 'లోక్ పోల్' అనే సంస్థ ప్రి-పోల్ సర్వే చేపట్టింది. మూడు వారాలపాటు రాష్ట్రమంతా కలియతిరిగి ఓటర్ల అభిప్రాయాలు సేకరించింది. ఆ సర్వే వివరాలను 'ఎక్స్' వేదికగా విడుదల చేసింది. ఈసారి ఎన్నికల్లో బీజేపీ- జేడీయూ నేతృత్వంలోని ఎన్డీఏ కూటమికి 38-41శాతం ఓట్లతో 105 నుంచి 114 సీట్లు మాత్రమే వచ్చే అవకాశముంది. అలాగే ప్రతిపక్ష మహాఘట్‌బంధన్ కూటమికి 39-42శాతం ఓట్లతో 118 నుంచి 126 స్థానాలు కైవసం చేసుకోనుంది. ఇతరులు, ఇందులో ప్రధానంగా ప్రశాంత్ కిశోర్ పార్టీకి 12 నుంచి 16శాతం వరకు ఓట్లు రావచ్చని, అయితే 2 నుంచి 5 సీట్లు మాత్రమే గెలవగలుగుతాయని సర్వే తేల్చింది. అసెంబ్లీలో 243 స్థానాలుండగా, 122 స్థానాలు సాధించిన పార్టీ లేదా కూటమి అధికారం చేజిక్కించుకోనుంది. అయితే, ఎన్నికలకు ముందు ఓటింగ్ జరిగే సమయానికి బట్టి అంచనాలు తారుమారు అయ్యే అవకాశముందని 'లోక్ పోల్' సంస్థ అభిప్రాయం వ్యక్తం చేసింది. బీహార్‌లో ఇటీవల కాలంలో పెరిగిపోతున్న నిరుద్యోగం, వలసలు ఈసారి ఎన్నికల్లో ప్రధాన అంశాలు కానున్నాయి. నితీశ్ ప్రభుత్వంపై ప్రజావ్యతిరేకత పెరిగిందని సర్వేలో వెల్లడైంది. ఆరోగ్య సమస్యలు, అవినీతి, క్షీణిస్తున్న శాంతిభద్రతల ప్రభావం నితీశ్ పాలనపై పడిందని చెబుతోంది. గతంలో ఎన్డీఏకు వెన్నుదన్నుగా నిలిచిన ఓబీసీ, ఈబీసీలు ఈసారి ఆర్జేడీ- కాంగ్రెస్ వైపు మొగ్గుచూపుతున్నారు. కాంగ్రెస్ కులగణన సహాయంతో ఎస్సీలు, ఈబీసీల్లో ఉదా-చమర్, ముసాహర్, మల్లా తదితర కులాల్లో ఓటు బ్యాంకును గణనీయంగా పెంచుకునే అవకాశముంది. జేడీయూ బలమైన ఓటు బ్యాంకు కూడా ఈసారి ఆర్జేడీకి మద్దతివ్వనున్నారు. ముస్లింలు- యాదవుల ఏకీకరణ దేశాన్ని బలోపేతం చేస్తోందని ఆయా వర్గాల్లో నమ్మకం పెరుగుతోంది. దీంతో జేడీయూ ప్రభావం క్రమంగా తగ్గుతోందని పేర్కొంది. బీజేపీ ఓటు బ్యాంకుకు జాన్ సూరజ్ పార్టీ గండికొట్టే అవకాశాలు మెండుగా కనిపిస్తున్నాయి. బీజేపీకి బనియాల కులం మద్దతు ఉంది. అయితే, జాన్ సూరజ్ పార్టీ ఉన్నత కులాల ఓటర్లను లక్ష్యంగా చేసుకుంది. ఫలితంగా బీజేపీకి ఆయా కులాల నుంచి నెగిటివ్ ఫలితాలు వచ్చే అవకాశాలున్నట్లు కనిపిస్తోంది. మై బెహన్ మాన్ యోజన, ఉచిత విద్యుత్ వంటి పథకాల కారణంగా మహిళా ఓటర్లు మహాఘట్‌బంధన్ వైపు చూపుతున్నట్లు కనిపిస్తోంది. ఓట్ల దొంగతనం కూడా ప్రభావం చూపే అవకాశముంది. రాహుల్ గాంధీ ఇమేజ్ మెరుగుపడిందని, ఓటర్ల కోసం ఆయన చేసిన యాత్ర, ప్రజా సమస్యలపై దృష్టి సారించిన నాయకుడిగా ఇమేజ్ పెరుగుతున్నట్లు పేర్కొంది. ఉత్తర ప్రదేశ్ సరిహద్దు ప్రాంతంలోని స్థానాలలో బీఎస్పీ ప్రభావం క్షీణించడంతో మహాఘట్ బంధన్‌కు అవకాశాలు పెరిగే అవకాశముంది.

## బీహార్ ఎన్నికలకు

## 470 మంది పరిశీలకులు!

**పాట్నా, సెప్టెంబరు 28:** బీహార్ అసెంబ్లీ ఎన్నికలకు సమయం దగ్గరపడుతున్న వేళ కేంద్ర ఎన్నికల సంఘం ఏర్పాట్లు ముమ్మరంచేస్తోంది. ఈ క్రమంలో 470 మంది పరిశీలకులను నియమించింది. వీరిలో 320 మంది ఐఎస్‌లు కాగా 60 మంది ఐపిఎల్‌లతోపాటు మరో 90 మంది ఇతర ఉన్నతాధికారులున్నారు. బీహార్ అసెంబ్లీ ఎన్నికలతోపాటు మరో ఏడు స్థానాల్లో ఉప ఎన్నికలు నిర్వహించేందుకు ఈసీ రెడీ అవుతోంది. ఎన్నికల సమయంలో అవకతవకలకు తావులేకుండా చూడటం, క్షేత్రస్థాయిలో నిష్పక్షపాత పోటీ వాతావరణం కల్పించాలని జనరల్, పోలీసులు ఖర్చుల పరిశీలకులను నియమిస్తున్నది.

అక్టోబరు తొలివారంలోనే బీహార్‌లో ఎన్నికల సంసిద్ధతపై సమీక్ష నిర్వహించనున్న ఈసీ అంతకుముందురోజే పరిశీలకులకు దిశానిర్దేశం చేస్తోంది. మొత్తం 243 మంది సభ్యులున్న బీహార్ అసెంబ్లీ గడువు నవంబరు 22తో ముగియనుంది. ఇందుకోసం ఎన్నికల ప్రక్రియను పూర్తిచేసేందుకుఈసీ సన్నాహాలు చేస్తోంది. ఇప్పటికే ఓటర్ల జాబితాకు సంబంధించి ప్రత్యేక సమగ్ర సవరణను పూర్తిచేయగా ఇందుకు సంబంధించిన అంశం సుప్రీంకోర్టు విచారణలో ఉంది.




## నటి సంజనకు సుప్రీంకోర్టు నోటీసులు

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 28:** డ్రగ్స్ కేసులో సినీ నటి సంజనా గల్రానికి సుప్రీంకోర్టు నోటీసులు జారీ చేసింది. నైజీరియన్ డ్రగ్ పెడ్లర్‌తో సంజనా సంబంధాలపై ఆరోపణలు, 2020నాటి డ్రగ్స్ కేసులో నటి సంజనా గల్రానీకి కర్ణాటక హైకోర్టు మార్చి 25, 2024 క్లీన్ చిట్ ఇస్తూ తీర్పునిచ్చింది. దీన్ని సవాల్ చేస్తూ సిద్ధరామయ్య ప్రభుత్వం సుప్రీంకోర్టును ఆశ్రయించిన విషయం విదితమే. ఈ కేసులో సుప్రీంకోర్టు తాజాగా నటి సంజనా గల్రానీతోపాటు మిగతా వారికి నోటీసులు జారీ చేసింది. డ్రగ్స్ పంపిణీ, విక్రయం ఆరోపణలతో సంజనా గల్రానీ గతంలో అరెస్టయ్యారు. ఈ కేసును విచారించిన కర్ణాటక హైకోర్టు.. ఆమెకు క్లీన్ చిట్ ఇచ్చింది. అయితే, విచారణలో సంజనా ఫోన్ కాల్స్ డాటా, ఇతర వివరాలు, నగదు లావాదేవీలతోపాటు నైజీరియన్ డ్రగ్ పెడ్లర్‌తో ఆమెకున్న సంబంధాలను కర్ణాటక హైకోర్టు పరిగణనలోకి తీసుకోలేదని ప్రభుత్వం ఆరోపించింది. ఈ మేరకు కర్ణాటక ప్రభుత్వం తరఫున అదనపు అడ్వకేట్ జనరల్ అమన్ పన్వర్ సుప్రీంకోర్టులో వాదనలు వినిపించారు. దీంతో నటి సంజనా సహా డ్రగ్స్ కేసులో గతంలో హైకోర్టు క్లీన్ చిట్ ఇచ్చిన వారికి జస్టిస్ సూర్యకాంత్, జాయ్‌మాల్య బాగ్చి సుప్రీంకోర్టు ధర్మాసనం తాజాగా నోటీసులు జారీ చేసింది. ఈ కేసు విచారణను వాయిదా వేసింది.

## బ్యూనస్ ఏరీస్‌లో ముగ్గురు యువతుల దారుణ హత్య

**బ్యూనస్ ఏరీస్, సెప్టెంబరు 28:** అర్జెంటీనా రాజధాని బ్యూనస్ ఎరీస్‌లో అత్యంత దారుణమైన ఘటన చోటుచేసుకుంది. ముగ్గురు యువతులను చిత్రహింసలు పెట్టి హత్య చేయడమే కాకుండా, ఈ ఘోరకృత్యాన్ని సోషల్ మీడియాలో ప్రత్యక్ష ప్రసారం చేయడం దేశవ్యాప్తంగా సంచలనం సృష్టిస్తోంది. ఈ పాశవిక చర్యకు వ్యతిరేకంగా వేలాది మంది ప్రజలు వీధుల్లోకి వచ్చి నిరసనలు తెలిపారు. బాధిత కుటుంబసభ్యులతో కలిసి పార్లమెంట్ వరకు భారీర్యాలీ నిర్వహించి, దోషులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. బ్యూనస్ ఏరీస్ శివారు ప్రాంతానికి చెందిన మోరెనా వెర్డి (20), బ్రెండా డెల్ కాస్టిల్లో (20), లారా గుటియెర్రెజ్ (15) అనే ముగ్గురు అమ్మాయిలు ఈ నెల 19న అదృశ్యమయ్యారు. ఐదు రోజుల తర్వాత,ఒక ఇంటి పెరట్లో వారి మృతదేహాలను పోలీసులు పాతిపెట్టిన స్థితిలో కనుగొన్నారు. డ్రగ్స్ ముఠాతో ఉన్న విభేదాలే ఈ హత్యలకు కారణమని పోలీసులు ప్రాథమికంగా నిర్ధారించారు. పార్టీ పేరుతో యువతులను ఒక వ్యాన్‌లోకి ఎక్కించుకుని, ఈ దారుణానికి ఒడిగట్టినట్లు తెలిపారు. ఈ కేసు విచారణలో భాగంగా అదుపులోకి తీసుకున్న నిందితుల్లో ఒకరు హత్యను ఇన్‌స్టాగ్రామ్‌లోని ఒక ప్రైవేట్ అకౌంట్‌లో ప్రత్యక్ష ప్రసారం చేసినట్లు వెల్లడించడం అందరినీ దిగ్భ్రాంతికి గురి చేసింది. సుమారు 45మంది ఈ లైవ్‌ను చూసినట్లు అధికారులు తెలిపారు. నా దగ్గర డ్రగ్స్ దొంగిలిస్తే ఇలాగే జరుగుతుందని ఒక ముఠా నాయకుడు వీడియోలో హెచ్చరించినట్లు సమాచారం. నిందితులు బాధితుల వేళ్లను నరికి, గోళ్లను పీకి, తీవ్రంగా కొట్టి ఊపిరా డకుండా చేసి చంపారని



స్థానిక మీడియా కథనాలు పేర్కొన్నాయి. ఈ ఘటనపై స్పం దించిన జాతీయ భద్రతా మంత్రి పాట్రిసియా బుల్రిచ్ మాట్లాడుతూ ఇప్పటివరకు ముగ్గురు పురుషులు, ఇద్దరు మహిళలతో సహా ఐదుగురిని అరెస్ట్ చేసినట్లు ప్రకటించారు. ఐదో నింది తుడిని బొలీవియా సరిహద్దు నగరమైన విల్లాజోన్‌లో పట్టుకున్నట్లు తెలిపారు. ఈ హత్యలకు ప్రధాన సూత్రధారిగా భావిస్తున్న 20 ఏళ్ల పెరూ దేశస్థుడి కోసం పోలీసులు గాలిస్తున్నారు. మరోవైపు, ఈ లైవ్ స్ట్రీమింగ్ తమ ప్లాట్‌ఫామ్‌పై జరిగిందనడానికి ఎటువంటి ఆధారాలు లభించలేదని ఇన్‌స్టాగ్రామ్ మాతృసంస్థ మెటా ఒక ప్రకటనలో తెలిపింది. ఈ దారుణమైననేరంపై దర్యాప్తు చేస్తున్న అధికారులకు తాముపూర్తిగా సహకరిస్తున్నామని మెటా ప్రతినిధి చెప్పారు.నిరసనలో పాల్గొన్న బాధితుల కుటుంబసభ్యులు కన్నీరుమున్నీరయ్యారు. జంతువులతో కూడా ఇంత క్రూరంగా ప్రవర్తించరు. మాకు న్యాయం జరగాలంటూ వారు ఆవేదన వ్యక్తం చేశారు.

## సోనమ్ దిష్టిబొమ్మలు దగ్ధంచేయకుండా చర్యలు తీసుకోండి

### మధ్యప్రదేశ్ హైకోర్టు తక్షణ ఆదేశాలు

**భోపాల్,సెప్టెంబరు 28:** మేఘాలయలో హనీమూన్ సందర్భంగా కొత్తగా పెళ్లైన భర్తను హత్య చేసిన నిందితురాలు సోనమ్ రఘువంశీ దిష్టిబొమ్మను దసరా రోజున దహనం చేయడాన్ని మధ్యప్రదేశ్ హైకోర్టు నిషేధించింది. నిందితురాలు లేదా ఇతర వ్యక్తుల దిష్టిబొమ్మలను దహనం చేయకుండా చూడాలని అధికారులను ఆదేశించింది. ఇండోర్‌కు చెందిన వ్యాపారవేత్త రాజా రఘువంశీకి సోనమ్‌తో పెళ్లి జరిగింది. అనంతరం కొత్త జంట హనీమూన్ కోసం మేఘాలయ వెళ్లారు. అక్కడ ప్రియుడితో కలిసి భర్తను సోనమ్ హత్య చేసింది. ఈ కేసుపై దర్యాప్తు చేసిన పోలీసులు సోనమ్, ఆమె ప్రియుడు రాజ్ కుష్వాహా, ఇతర నిందితులను అరెస్ట్ చేశారు. దసరా రోజున 'సుర్పణక దహనం' కోసం 11 తలల దిష్టిబొమ్మను సిద్ధం చేస్తున్నట్లు ఇండోర్‌కు చెందిన సామాజిక సంస్థ 'పౌరుష్' తెలిపింది. సోనమ్‌తో పాటు భర్తలు, పిల్లలు, అత్తమామలను దారుణంగా హత్య చేసిన నిందితులైన మహిళల చిత్రాలు ఉంటాయని పేర్కొంది. మరోవైపు సోనమ్ తల్లి సంగీత ఆ సంస్థకు వ్యతిరేకంగా మధ్యప్రదేశ్ హైకోర్టును ఆశ్రయించింది. జస్టిస్ ప్రణయ్ వర్మతో కూడిన సింగిల్ బెంచ్ ఈ పిటిషన్‌పై విచారణ జరిగింది. అలాంటి దిష్టిబొమ్మ దహనానికి అనుమతి లేదని శనివారం తీర్పునిచ్చింది. పిటిషనర్, ఆమె కుమార్తె, కుటుంబం ప్రాథమిక హక్కులను ఇది ఉల్లంఘిస్తుందని పేర్కొంది. కాగా, 'భారతదేశం వంటి ప్రజాస్వామ్య దేశంలో ఇలాంటి చర్య ఆమోదయోగ్యం కాదు. రాజ్యాంగంలోని ఆర్టికల్ 14, 21 కింద హామీ ఇచ్చిన ప్రాథమిక హక్కులను ఉల్లంఘించలేరు' అని కోర్టు స్పష్టం చేసింది. అలాంటి దిష్టిబొమ్మ దహనం జరగకుండా చూడాలని, మహిళా నిందితులు, వారి కుటుంబాల ప్రతిష్టను దెబ్బతీసే చట్టవిరుద్ధమైన లేదా రాజ్యాంగ విరుద్ధమైన చర్యలను నిరోధించాలని జిల్లా కలెక్టర్, పోలీస్ కమిషనర్, స్టేషన్ హౌస్ ఆఫీసర్లను హైకోర్టు ఆదేశించింది.



## సెక్యూరిటీ దళాల దాడుల్లో 17 మంది పాక్ తాలిబన్‌లు మృతి



**ఇస్లామాబాద్, సెప్టెంబరు 28:** పాకిస్తాన్ వాయవ్యప్రాంతంలో ఆదేశ భద్రతా దళాలు జరిపిన మెరుపుదాడుల్లో సుమారు 17 మంది పాకిస్తానీ తాలిబన్ యోధులు మృతిచెందారు. ఖైబర్ ఫఖ్తూన్‌ఖ్వా ప్రావిన్స్‌లోని కరక్ ప్రాంతంలో ఈ దాడులు జరిపారు. ప్రాంతీయ పోలీస్ చీఫ్ షెహబాజ్ ఇలాహి వివరాలప్రకారం ఈ దాడుల్లో ముగ్గురు పోలీస్ అధికారులకు కూడా తీవ్ర గాయాలయ్యాయి. పూర్తి వివరాలు ఇవ్వని చీఫ్ వీరిని ఖ్వార్జి అని మాత్రమే చెప్పారు. వీరంతా పాకిస్తాన్ తాలిబన్‌కు చెందినవారని తెలిపారు. ఇటీవలి కాలంలో టిటిపై ఆకస్మికదాడులు, ప్రత్యేక ఆపరేషన్లు నిర్వహిస్తున్న సంగతి తెలిసిందే. వాయవ్య ప్రాంతంలోనే దేరా ఇస్మాయిల్‌ఖాన్ జిల్లాలో 13 మంది టిటిపి ఫైటర్లు చనిపోయారు. ఇటీవలికాలంలో పాకిస్తాన్‌లో మిలిటెంట్ హింసపెరిగిపోయింది. వేర్పాటువాదుల దాడులు ఎక్కువయ్యాయి. పాకిస్తానీ తాలిబన్ కూడా ఈ దాడులు నిర్వహించింది. ఈ సంస్థనే తెహ్రీక్ ఇ తాలిబన్ పాకిస్తాన్ లేదా టిటిపి అని కూడా పిలుస్తారు. అఫ్ఘన్ తాలిబన్లతో సంబంధాలు ఎక్కువ ఉన్న టిటిపి పాక్ ప్రభుత్వ దళాలపై మెరుపుదాడులు చేస్తోంది. 2021లో ఆఫ్ఘన్ తాలిబన్ అధికారం లోకి వచ్చినప్పటినుంచి టిటిపి మిలిటెంట్లు, కమాండర్లు ఆఫ్ఘనిస్తాన్‌లో ఆశ్రయం పొందుతున్నారు.

## ప్రపంచ దేశాల్లో 80% సమస్యలన్నీ వృద్ధనేతల వల్లనే..


### అమెరికా మాజీ అధ్యక్షుడు బరాక్ ఒబామా



**శ్రీనగర్, సెప్టెంబరు 28:** ప్రపంచదేశా ల్లో 80శాతం మంది వృద్ధ నేతలు అధికారం పట్టుకుని వేలాడుతుండటంవల్లనే సమస్యలు పెరుగుతున్నాయని అమెరికా మాజీ అధ్యక్షుడు బరాక్ ఒబామా అన్నారు. పిరమిడ్లతో సహా ప్రతిదానిపైనా తమ పేర్లను చెక్కడం వంటివాటివల్ల సమస్యలు ఎదురవుతున్నాయన్నారు. 77 ఏళ్లవయసులో అగ్రరాజ్యానికి అధ్యక్షుడుగా ఉన్న ట్రంప్‌ను ఉద్దేశించే ఆయన ఈ వ్యాఖ్యలు చేసారని అంతా అనుమానిస్తున్నారు. లండన్‌లో జరిగిన ఒక ఈవెంట్‌లో ఒబామా మాట్లాడుతూ ప్రపంచ సమస్యల్లో 80శాతం మరణానికి భయపడే వృద్ధులు అధికారాన్ని పట్టుకుని వేలాడుతుండటంవల్లనేనని చెప్పడం సమంచితం. వారు ఏదీ వదులుకోరు. వారు పిరమిడ్‌లను నిర్మిస్తారు. ప్రతిదానిపైనా తమ పేర్లను చెక్కించుకుంటారని అన్నారు. బ్రిటిష్ చరిత్రకారుడు డేవిడ్ ఒలుసొగాతో జరిగిన ముఖాముఖిలో ఈవ్యాఖ్యలు చేసారు. 2017నుంచి 2018 వరకూ అమెరికా అధ్యక్షుడిగా ఉన్న బరాక్ ఒబామా 2019లో కూడా సాధారణంగా వృద్ధులు ముఖ్యంగా బాగా ముదిమి వయసు బారిన పడినవాళ్లు అధికారం అనే మార్గంనుంచి బయటకు రారని అన్నారు. పారాసిటమాల్ వాడితే గర్భస్థశిశువుల్లో ఆటిజం పెరుగుతుందన్న ట్రంప్ వ్యాఖ్యలపైనా ఒబామా విమర్శించారు. ట్రంప్ వ్యాఖ్యలు సత్యదూరమని ఒబామా కొట్టిపారేసారు.

## ఆధార్ అప్‌డేట్‌కు ఇకపై రుసుముల బాదుడు

### కొత్తకార్డులు ఉచితమే




**న్యూఢిల్లీ, సెప్టెంబరు 28:** ఆధార్ కార్డు సంబంధించిన వివిధ సర్వీసులకు ఇకపై అదనపు ఛార్జీలు చెల్లించాల్సి వస్తుంది. ఆధార్ సేవల యూజర్ ఛార్జీలను పెంచుతూ యూనిక్ ఐడెంటిఫికేషన్ అథారిటీ ఆఫ్ ఇండియా (యూఐడీఏఐ) ప్రకటించింది. అయితే, కొత్త ఆధార్ కార్డుల జారీ సర్వీసులు ఉచితంగానే అందిస్తామని తెలిపింది. కానీ, ఇప్పటికే జారీ చేసిన ఆధార్ కార్డుల్లో అడ్రస్ మార్చుకోవడం, నిర్ణీత వయసు వారు వేలి ముద్రలను అప్డేట్ చేయడం వంటి సేవలకు ఛార్జీలు విడతల వారీగా పెంచుతున్నట్లు తెలిపింది. మొదటి విడతలో పెంచిన ఛార్జీలు అక్టోబర్ 1 నుంచే అమలులోకి తీసుకొస్తున్నారు. 17 ఏళ్ల వయసు దాటిన వారు తమ ఆధార్ కార్డులో వేలి ముద్రలను అప్డేట్ చేసుకోవాలంటే ప్రస్తుతం ఈ సర్వీసులకు రూ.100 వసూలు చేస్తున్నారు.అయితే, దీనిని రూ.125కు పెంచారు. ఇక అడ్రస్ మార్చుకునేందుకు ప్రస్తుతం రూ.50 మేర వసూలు చేస్తుండగా ఈ ఛార్జీలను రూ.75కు పెంచుతున్నారు. అక్టోబర్ 1వ తేదీ నుంచే పెరిగిన ఛార్జీలు అమలులోకి వస్తాయని యూఐడీఏఐ పేర్కొంది. ఈ మేరకు యూఐడీఏఐ హెడ్ ఆఫీసులోని డిప్యూటీ డైరెక్టర్ హిమాన్షు దేశంలోని అన్ని యూఐడీఏఐ ప్రాంతీయ కార్యాలయాలకు సమాచారం అందించారు. కొత్త ఆధార్ ఎన్‌రోల్మెంట్ ఉచితంగానే ఉంటుంది. చిన్న పిల్లలు 5 సంవత్సరాల నుంచి 7 ఏళ్ల మధ్య వారు తప్పనిసరిగా బయోమెట్రిక్ అప్డేట్ చేయాల్సి ఉంటుంది. వారికి సైతం ఈ సేవలు ఉచితంగానే ఉంటాయి. అలాగే 15 ఏళ్ల నుంచి 17 ఏళ్ల వయసు వారికి సైతం ఎలాంటి ఛార్జీలు ఉండవు. 17 ఏళ్ల వయసు దాటిన వారికి కొత్త ఛార్జీలు వర్తిస్తాయి. రెండో విడతలో ఈ ఛార్జీలు రూ.100, రూ.125గా నిర్ణయించారు. ఇవి అక్టోబర్ 1, 2028 నుంచి అమలులోకి వస్తాయి. ఇక మూడో విడతలో సెప్టెంబర్ 30, 2031 నుంచి రూ.90 నుంచి రూ.150గా ఉంటాయని యూఐడీఏఐ తెలిపింది. మరోవైపు 2026, జూన్ 14వ తేదీ వరకు మై ఆధార్ పోర్టల్ ద్వారా ఆన్‌లైన్లో ఆధార్ డాక్యుమెంట్ అప్డేట్ ఉచితంగా చేసుకోవచ్చని యూఐడీఏఐ తెలిపింది. ఆ తర్వాత ఛార్జీలు చెల్లించాల్సి వస్తుంది. ఇక ఆఫ్‌లైన్ ద్వారా ఆధార్ నమోదు కేంద్రాల్లో అయితే ఇప్పుడు కూడా ఛార్జీలు కట్టాలి. అయితే, ఆధార్ కేంద్రాల్లో ఇప్పటికీ రూ.50, రూ.100 పాత ఛార్జీలనే ప్రదర్శిస్తున్నారని తెలుస్తోంది. కొత్త వాటిని అక్టోబర్ 1వ తేదీ తర్వాత ప్రదర్శించే అవకాశాలు ఉన్నాయి. పేరు మార్పు, చిరునామా మార్పు, ఫోన్ నంబర్ మార్పు, బయోమెట్రిక్ అప్డేట్ వంటి వాటికి కొత్త ఛార్జీలు వర్తిస్తాయి. చిన్న పిల్లల ఆధార్ బయోమెట్రిక్ అప్డేట్ కోసం యుఐడిఎఐ స్కూళ్లలోనే ప్రత్యేక క్యాంపులు నిర్వహిస్తోంది.



## భారత్ విషయాల్లో జోక్యం చేసుకోం

### రష్యా అధ్యక్షుడు పుతిన్

**న్యూయార్క్, సెప్టెంబరు 28:** ఈ యేడాది చివర్లో రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ భారత్‌లో పర్యటించనున్నట్లు ఆ దేశ విదేశాంగ మంత్రి సెర్గీ లవ్రోవ్ పేర్కొన్నారు. ఐక్యరాజ్యసమితి జనరల్ అసెంబ్లీ సమావేశాలకు ఆయన హాజరయ్యారు. తర్వాత భారత విలేకరులతో మాట్లాడారు. డిసెంబరులో పుతిన్ భారత్‌లో పర్యటించేందుకు సిద్ధమవుతున్నారని లవ్రోవ్ తెలిపారు. ఇరు దేశాల మధ్య విస్తృతమైన ద్వైపాక్షిక అజెండా ఉందన్నారు. వాణిజ్యం, సైనిక, సాంకేతికత, కృత్రిమ మేధ వంటి కీలక విషయాల్లో సన్నిహిత సంబంధాలు ఉన్నాయని పేర్కొన్నారు. ఇరుదేశాల మధ్య జరిగే సాధారణ దౌత్య చర్చల్లో భాగంగా ఈ యేడాదిలో భారత విదేశాంగ మంత్రి ఎస్.జైశంకర్ మాస్కోలో పర్యటించే అవకాశం ఉందని, తాను కూడా భారత్‌లో పర్యటిస్తానని తెలిపారు. వాణిజ్యం, ఇంధన సంబంధిత అంశాల్లో భారత్ చర్యల్లో తాము జోక్యం చేసుకోమని లవ్రోవ్ స్పష్టం చేశారు. వీటిపై స్వయంగా నిర్ణయాలు తీసుకొనే సామర్థ్యం ఆ దేశానికి ఉందన్నారు. చమురు వాణిజ్య విధానాలపై భారత వైఖరిని ఆయన కొనియాడారు. ఈ సందర్భంగా చమురు కొనుగోళ్లపై ఇంతకుముందు జైశంకర్ పేర్కొన్న విషయాలను లవ్రోవ్ మరోసారి ప్రస్తావించారు. అమెరికా తన చమురును అమ్మాలనుకుంటే.. దీనికి సంబంధించిన నిబంధనలపై చర్చించేందుకు సిద్ధంగా ఉన్నామని జైశంకర్ పేర్కొన్నట్లు తెలిపారు. కానీ, యుఎస్‌తో కాకుండా రష్యా లేదా ఇతర దేశాలతో వాణిజ్యం కొనసాగించడం అనేది తమ సొంత విషయమని ఆయన తెలిపినట్లు వెల్లడించారు. దీనిని ఉదహరిస్తూ భారత్‌కు ఆత్మగౌరవం ఉందని లవ్రోవ్ వ్యాఖ్యానించారు.

## భారత్‌పై నోరుపారేసుకున్న అమెరికా మంత్రి లుట్నిక్

**వాషింగ్టన్, సెప్టెంబరు 28:** అమెరికా వాణిజ్య మంత్రి హోవార్డ్ లుట్నిక్ మరోసారి భారత్‌పై నోరుపారేసుకున్నారు. అమెరికాతో వాణిజ్య భాగస్వాములైన భారత్, బ్రెజిల్ వంటి దేశాలు తమ గురించి మాట్లాడేటప్పుడు అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించారు. వారు తమ మార్కెట్లను తెరిచి అమెరికా ప్రయోజనాలకు హానీ కలిగించే విధానాలను వెంటనే రద్దు చేసుకోవాలన్నారు. స్విట్జర్లాండ్, బ్రెజిల్, భారత్ వంటి దేశాలను అగ్రరాజ్యం మరింత సరిచేయాల్సిన అవసరం ఉందని ఓ ఇంటర్వ్యూలో ప్రేలాపనలు చేశారు. ఆయా దేశాలు తమతో ఆలోచించి మాట్లాడాలని అన్నారు. రష్యా ఉక్రెయిన్‌తో యుద్ధం మొదలుపెట్టాకే భారత్ రాయితీపై రష్యా నుంచి ముడిచమురు కొనుగోళ్లు పెంచిందని లుట్నిక్ ఆరోపించారు. ఇప్పటికైనా ఎవరివైపు ఉండాలనే విషయంపై మోడీ ప్రభుత్వం తగిన నిర్ణయం తీసుకోవాలన్నారు. లుట్నిక్ గతంలోనూ ఇదే విధంగా భారత్‌పై నోరు పారేసుకున్నారు.



## ఇద్దరు వ్యక్తులపై కాంగ్రెస్ నాయకుడి దాడి



**భోపాల్, సెప్టెంబరు 28:** కాంగ్రెస్ నేత కుమారుడు ఇద్దరు వ్యక్తులపై దాడి చేయడంతోపాటు వారిని బెదిరించాడు. నగరంలోని సగం మంది తన పేరు వింటే భయపడతారని వారితో అన్నాడు. ఈ వీడియో క్లిప్ సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది. బాధిత వ్యక్తుల ఫిర్యాదుతో కాంగ్రెస్ నేత కుమారుడిపై కేసు నమోదైంది. మధ్యప్రదేశ్ రాజధాని భోపాల్‌లో ఈ సంఘటన జరిగింది. ఈనెల 3న అనికేత్ బైరాగి తన బావమరిది నీరజ్‌తో కలిసి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత, అసెంబ్లీ మాజీ స్పీకర్ ఎన్‌పీ ప్రజాపతి కుమారుడు నీర్ ప్రజాపతి ఇంటికి వెళ్లి కలిశాడు. ఆయన మేనల్లుడు అమిత్ ప్రజాపతి, నీరజ్ మధ్య జరిగిన వివాదాన్ని ప్రస్తావించాడు. కాగా, వివాదాన్ని పరిష్కరించడానికి బదులు అనికేత్, నీరజ్‌ను నీర్ ప్రజాపతి దుర్భాషలాడాడు. వారిద్దరిని కొట్టాడు. 'భోపాల్‌లో సగం మంది తన పేరుకు భయపడతారు' అని బెదిరించాడు.

## సంక్షిప్తంగా..

### విద్యార్థినులను వేధించిన స్వామీజీ అరెస్టు



**ఆగ్రా, సెప్టెంబరు 28:** విద్యార్థినులపై లైంగిక వేధింపులు, కోట్ల రూపాయల ఆర్థిక మోసం వంటి తీవ్ర ఆరోపణలతో కొన్ని రోజులుగా పరారీలో ఉన్న వివాదాస్పద స్వామీజీ చైతన్యానంద సరస్వతిని ఎట్టకేలకు పోలీసులు అరెస్ట్ చేశారు. పక్కా సమాచారంతో రంగంలోకి దిగిన అధికారులు, ఆదివారం తెల్లవారుజామున 3:30 గంటల సమయంలో ఆగ్రాలోని ఓ హోటల్‌లో అదుపులోకి తీసుకున్నారు. ఢిల్లీలోని శ్రీ శారద ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఇండియన్ మేనేజ్‌మెంట్ రీసెర్చ్‌కు డైరెక్టర్‌గా పనిచేసిన చైతన్యానంద (62) అసలు పేరు పార్థసారథి. ఆర్థికంగా వెనుకబడిన వర్గాల (ఈడబ్ల్యూఎస్) స్కాలర్‌షిప్‌పై చదువుకుంటున్న 17 మందికి పైగా విద్యార్థినులతో అసభ్యంగా ప్రవర్తించాడని, వారిని తాకుతూ వేధించాడని, అసభ్యకర సందేశాలు పంపాడని తీవ్రమైన ఆరోపణలు వెల్లువెత్తాయి. అర్ధరాత్రి తన గదికి రావాలని విద్యార్థినులను బలవంతం చేసేవాడని, వారి కదలికలను ఫోన్ ద్వారా నిత్యం గమనించే వాడని ఎఫ్ఐఆర్‌లో పేర్కొన్నారు.

### నార్త్‌కరోలినా రెస్టారెంట్‌లో కాల్పులు: ముగ్గురు మృతి

**నార్త్‌కరోలినా, సెప్టెంబరు 28:** అమెరికాలో మరోసారి కాల్పుల మోత మోగింది. నార్త్ కరోలినాలో ఓ దుండగుడు వినూత్న రీతిలో రెస్టారెంట్‌పై దాడికి పాల్పడ్డాడు. బోటులో వచ్చి జనంపై విచక్షణారహితంగా కాల్పులు జరిపిన ఈ ఘటనలో ముగ్గురు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోగా, పలువురు తీవ్రంగా గాయపడ్డారు. ఈ దారుణ ఘటనతో స్థానికంగా భయాందోళనలు నెలకొన్నాయి. విల్మింగ్టన్‌కు సమీపంలోని సౌత్ పోర్ట్ యాట్ బేసిన్ ప్రాంతంలో ఉన్న 'అమెరికన్ ఫిష్ కంపెనీ' అనే రెస్టారెంట్‌లో శనివారం రాత్రి 9:30 గంటల సమయంలో ఈ దాడి జరిగింది. రెస్టారెంట్ సమీపంలోని నీటిలో ఒక బోటు వచ్చి ఆగింది. అందులో ఉన్న ఓ వ్యక్తి ఒక్కసారిగా రెస్టారెంట్‌లోని వారిపై తుపాకీతో కాల్పులు జరపడం ప్రారంభించాడు. అనంతరం అదే బోటులో వేగంగా పరారయ్యాడు. ఈ ఘటనలో మొత్తం ఏడుగురిపై బుల్లెట్లు దూసుకెళ్లినట్లు పోలీసులు ప్రాథమికంగా నిర్ధారించారు.



### సోషల్ నెట్‌వర్కింగ్‌లో నంబర్ వన్ 'అరట్టై'..



**చెన్నై,సెప్టెంబరు 28:** చెన్నైకి చెందిన జోహో కార్పొరేషన్ అభివృద్ధి చేసిన 'అరట్టై' యాప్ ప్రస్తుతం సోషల్ మీడియాలో ట్రెండింగ్‌లో ఉంది. యాపిల్ యాప్ స్టోర్‌లో సోషల్ నెట్వర్కింగ్ విభాగంలో ఇది నంబర్ వన్ స్థానంలో నిలిచింది. 'అరట్టై' అంటే తమిళంలో "మాట్లాడటం" అని అర్థం. టెక్స్ట్ మెసేజ్‌లు,వాయిస్/ వీడియోకాల్స్, ఫొటోలు, వీడియోలు, డాక్యు మెంట్లు పంపడం, స్టోరీస్, ఛానల్స్ క్రియేట్ చేయడం ఇలా వ్యక్తిగత మరియు వృత్తిపరమైన అవసరాలకు తగిన ఫీచర్లతో ఈ యాప్‌ను రూపొందించారు. దేశీయ ఉత్పత్తులు, సేవలను వినియోగించాలని ప్రధాని మోదీ పిలుపు మేరకు ఈ యాప్‌ను కేంద్రమంత్రులు ధర్మేంద్రప్రదాన్, అశ్వినీ వైష్ణవ్ ప్రోత్సహిస్తున్నారు. తాజాగా తాను జోహోకు మారుతున్నట్లు కేంద్ర మంత్రి అశ్వినీ వైష్ణవ్ ప్రకటించారు. మైక్రోసాఫ్ట్ పవర్ పాయింట్ బదులుగా జోహోతోనే తాజా కేబినెట్ ప్రజెంటేషన్ తయారు చేసినట్లు ఆయన తెలిపారు.

### బాలికపై ఆరునెలలుగా అత్యాచారం: నిందితుడి అరెస్టు

**లక్నో,సెప్టెంబరు 28:** ఒక వ్యక్తి బాలికను కిడ్నాప్ చేశాడు. ఒకచోట నిర్బంధించి ఆరు నెలలుగా అత్యాచారానికి పాల్పడ్డాడు. చివరకు బాలికను నిర్బంధించిన ప్రాంతాన్ని పోలీసులు గుర్తించారు. ఆమెను రక్షించడంతోపాటు నిందితుడిని అరెస్ట్ చేశారు.

ఉత్తరప్రదేశ్‌లోని భదోహి జిల్లాలో ఈ సంఘటన జరిగింది. మోధ్ పోలీస్ స్టేషన్ పరిధిలోని గ్రామానికి చెందిన 16 ఏళ్ల బాలిక మార్చి 22న అదృశ్యమైంది. ఆమె తల్లి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. దీంతో పోలీసులు కేసు నమోదు చేశారు. మూడు రోజులపాటు అన్ని చోట్ల వెతికారు. కాగా, 21 ఏళ్ల ఆశిష్ కుమార్ సరోజ్ ఆ యువతిని మభ్యపెట్టి లోబర్చుకుని కిడ్నాప్ చేసినట్లు దర్యాప్తులో పోలీసులు తెలుసుకున్నారు. ఆరు నెలల తర్వాత సెప్టెంబర్ 26న ప్రయాగ్‌రాజ్ జిల్లాలోని సంగం రైల్వే స్టేషన్ సమీపంలో ఆ బాలికను రక్షించారు. ఆశిష్ కుమార్ తనను నిర్బంధించి పలుమార్లు అత్యాచారానికి పాల్పడినట్లు ఆమె ఆరోపించింది. దీంతో నిందితుడిని పోలీసులు అరెస్ట్ చేశారు.



# దక్షిణ కొరియాలో మంత్రుల పర్యటన

- సుస్థిర నగరాల అభివృద్ధికి అవసరమైన అంశాలపై అధ్యయనం
- నామి ఐలాండ్, చియాంగ్ గెచెవోన్ వాగు, హాన్ నదిని పరిశీలన
- ఏపీఈడీబీ ఆధ్వర్యంలో మంత్రుల బృందం మూడు రోజులపాటు పర్యటన



**రాజంపేట, సెప్టెంబర్ 28 ప్రభాతవార్త:** అమరావతితో పాటు రాష్ట్రంలో సుస్థిర నగరాల అభివృద్ధి, రాష్ట్రానికి పెట్టుబడుల సాధన కోసం మంత్రులు నారాయణ, బీసీ జనార్దన్ రెడ్డి దక్షిణ కొరియాలో పర్యటిస్తున్నారు. ఆంధ్రప్రదేశ్ ఆర్థికాభివృద్ధి సంస్థ(ఏపీఈడీబీ) ఆధ్వర్యంలో మంత్రులు, అధికారులు దక్షిణ కొరియా పర్యటనకు వెళ్లారు. స్థానిక కాలమానం ప్రకారం ఆదివారం ఉదయం 11.40 గంటలకు ఆ దేశ రాజధాని సియోల్ చేరుకున్నారు. ఆ తర్వాత దక్షిణ కొరియాలోని నామీ ఐ ల్యాండ్ సీఈవో మిన్ క్యోంగ్ వూతో మంత్రి నారాయణ, సీఆర్డీఏ కమిషనర్ కన్నబాబు భేటీ అయ్యారు. దక్షిణ కొరియాలో సహజ సిద్ధమైన, సాంస్కృతిక, సాంప్రదాయక పర్యాటక ప్రదేశంగా ఉన్న నామీ ఐలాండ్ ప్రపంచ పర్యాటకులను విశేషంగా ఆకర్షిస్తున్నది. సియోల్‌లో ఉన్న అతి పెద్ద పర్యాటక ప్రాంతం ఇదే కావడం విశేషం. ఇక్కడ అంతర్జాతీయ కన్వెన్షన్ సెంటర్లతో ఏడాది పొడవునా సంగీత ఉత్సవాలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తూ ఆర్థికంగానూ అభివృద్ధి సాధిస్తోంది. నామీ ద్వీపం అభివృద్ధి, పర్యాటకులను ఆకట్టుకునేందుకు తీసుకున్న చర్యలపై సీఈవోతో మంత్రి నారాయణ చర్చించారు. 4,60,000 చ.మీ. విస్తీర్ణంలో అందమైన చెట్లు, పూల మొక్కలతో పర్యాటకులను విశేషంగా ఆకర్షిస్తున్న నామీ ద్వీపంలో అనుసరిస్తున్న విధానాలను అమరావతిని బ్లూ గ్రీన్ సిటీగా రూపుదిద్దడంలో పరిగణనలోకి తీసుకోవాలని మంత్రి నారాయణ నిర్ణయించారు. మధ్యాహ్నం లంచ్ తర్వాత సియోల్‌లోని చియాంగ్‌గేచెఒన్ వాగును మంత్రులు నారాయణ, బీసీ జనార్దన్ రెడ్డి పరిశీలించారు. 30 ఏళ్ల క్రితం పూర్తిగా మురుగునీటితో తీవ్ర కాలుష్యకారకంగా ఉండి ఆ తర్వాత అత్యంత పరిశుభ్రంగా మారిన చియాంగ్‌గేచెఒన్ వాగును పరిశీలించారు. 2003-2005 మధ్యకాలంలో సియోల్ నగరంలో మెరుగైన వాతావరణం కల్పించడం కోసం "చియాంగ్‌గేచెఒన్" పునరుద్ధరణ ప్రాజెక్టును స్థానిక ప్రభుత్వం చర్యలు చేపట్టింది. సియోల్ నగర వాతావరణాన్ని మెరుగుపరచడం కోసం చేసిన ప్రయత్నం ఫలించి నేడు అత్యంత ఆహ్లాదకరంగా చియాంగ్‌గేచెఒన్ వాగు పరిసర ప్రాంతాలు మారాయి. ముఖ్యంగా గతంలో అత్యంత మురికిగా, కాలుష్య కారకంగా ఉండే "చియాంగ్‌గేచెఒన్" వాగులోని నీరు.. నేడు పునరుద్ధరణ తర్వాత ఎంతో స్వచ్ఛంగా మారడం, గాలి నాణ్యత పెరగడం, శబ్ద కాలుష్యం తగ్గడం.. తద్వారా జీవవైవిధ్యం మెరుగుపడటం ఈ వాగు పునరుద్ధరణలో ప్రత్యేకత. ఏపీలో కాలుష్య కారకంగా మారిన నదులు, కాలువలు, వాగులు వంటి వాటిని పునరుద్ధరించే కోణంలో ఈ వాగును మంత్రులు, ఏపీ ప్రభుత్వ ఉన్నతాధికారులు ఎం.టీ.కృష్ణబాబు, కన్నబాబు పరిశీలించారు. సాయంత్రం దక్షిణ కొరియాలో హాన్ నదిని మంత్రులు పరిశీలించారు. దక్షిణ కొరియా రాజధాని సియోల్ ను నగరం మధ్యలో ప్రవహించే హాన్ నది.. నదీ పరిసర ప్రాంతాలను మంత్రులు పరిశీలించారు. సియోల్ అభివృద్ధిలో అంతర్భాగంగా నిలుస్తూ, నగరవాసులకు ఆహ్లాదకర వాతావరణ కల్పిస్తూ.. పర్యాటకులను ఆకర్షిస్తుండటం హాన్ నది యొక్క ప్రత్యేకత. అమరావతి నిర్మాణంలో సైతం ఇటువంటి ఆహ్లాదకర వాతావరణం కల్పించే కోణంలో హాన్ నది తీర ప్రాంతాలను మంత్రులు పరిశీలించారు. హాన్ నది పరివాహక ప్రాంతంలో అనేక పార్కులు, వంతెనలు, సైకిల్ మార్గాలు వంటి అభివృద్ధి నిర్మాణాలతో ఆధునిక రాజధానులకు సరికొత్త రూపంగా సియోల్ నిలుస్తుంది. కృష్ణానది తీరంలో అమరావతి రాజధాని నిర్మిస్తున్న క్రమంలో హాన్ నది.. తరహాలో ఆధునిక రాజధాని నిర్మాణంలో కృష్ణ తీరంలో అభివృద్ధికి ఉన్న అవకాశాలపై మంత్రులు స్థానిక అధికారులతో చర్చించారు. రాత్రికి దక్షిణ కొరియా రాజధాని సియోల్‌లో భారత రాయబార కార్యాలయం డిప్యూటీ చీఫ్ ఆఫ్ మిషన్ నిశికాంత్ సింగ్, షాలిని సింగ్ దంపతుల ఆహ్వానం మేరకు స్థానిక శరవణ భవన్‌లో మంత్రులు పి. నారాయణ, బీసీ జనార్దన్ రెడ్డి, ప్రభుత్వ ఉన్నతాధికారులు టి. కృష్ణబాబు, కాటమనేని భాస్కర్, కన్నబాబు తదితరులు



## సమసమాజ స్థాపనే జాషువా ఆశయం

### గుర్రం జాషువా జయంతి సభలో పలువురు వక్తలు

**అనంతపురం, సెప్టెంబర్ 28 ప్రభాతవార్త బ్యూరో:** సమాజంలోని అసమానతలు రూపుమాపి సమసమాజం వైపుగా అడుగులు వేసే ఆశయంగా గుర్రం జాషువా సాహిత్యం సాగిందని వేమన పౌండేషన్ ఆధ్వర్యంలో యస్.యస్.బి.యన్ కళాశాలలో ఆదివారం జరిగిన గుర్రం జాషువా జయంతి సభలో వక్త, సాహిత్య విమర్శకులు డా.కల్లూరి ఆనందరావు పేర్కొన్నారు. విశాంత ఉపకులపతి, వేమన పౌండేషన్ అధ్యక్షులు ఆచార్య కాడా రామకృష్ణారెడ్డి అధ్యక్షతన సభ కొనసాగింది. ఈ సందర్భంగా ఆనందరావు మాట్లాడుతూ.. సమాజ స్థితిగతులను పద్యం ద్వారా ఎలుగెత్తి ప్రజలను చైతన్యవంతం చేయడంలో జాషువా కృషి అనన్యమైనదని అన్నారు. మరో వక్త డా.అప్పిరెడ్డి హరినాథరెడ్డి.. వేమన జాషువాలను తులనాత్మకంగా విశ్లేషించారు. ఇరువురు కవులు తాము ఏ వర్గాలను విమర్శించారో ఆ వర్గాలు సైతం వీరి ప్రతిభను గుర్తించేలా చేసారని అన్నారు. సమాజ పురోగతికి వీరి సాహిత్యం చేదోడుగా నిలిచిందన్నారు. ఈ సందర్భంగా ప్రముఖ పద్యగాయకులు వేంకటేశ్వర ప్రసాద్ జాషువా పద్యాలను గానం చేసారు. ఈ కార్యక్రమంలో ఆచార్య లక్ష్మీనారాయణ రెడ్డి, రామకృష్ణారెడ్డి, పౌండేషన్ సభ్యులు లోకన్న కృష్ణారెడ్డి, నాగాశేషారెడ్డి, కవులు సురేష్, రియాజ్ అహమ్మద్, జూటూరు షరీఫ్, మధురశ్రీ, వన్నప్ప, వీరభద్రప్ప, టి.వి రెడ్డి రామాంజినేయులు తదితరులు పాల్గొన్నారు

## సమసమాజ నిర్మాణ స్ఫూర్తి ప్రదాత గుర్రం జాషువా

- రాష్ట్ర సాంస్కృతిక శాఖ మంత్రి కందుల దుర్గేష్

**విజయవాడ, సెప్టెంబరు 28 ప్రభాతవార్త ప్రతినిధి:** కలాన్ని ఆయుధంగా వాడుకొని సమాజంలోని రుగ్మతలను రూపుమాపిన వ్యక్తి మహాకవి గుర్రం జాషువా అని రాష్ట్ర సాంస్కృతిక శాఖ మంత్రి కందుల దుర్గేష్ అన్నారు. ఆదివారం విజయవాడ ఎన్టీఆర్ కలెక్టరేట్ కార్యాలయంలోని పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో ఏపీ భాషా సాంస్కృతిక శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన పద్మభూషణ్ గుర్రం జాషువా 130వ జయంతి వేడుకల్లో మంత్రి కందుల దుర్గేష్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. తొలుత జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమాన్ని మంత్రి దుర్గేష్ ప్రారంభించారు. నవయుగ కవి చక్రవర్తి జాషువా చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా తెలుగు సాహిత్యం కోసం కృషి చేస్తున్న డా. కనకదుర్గ ప్రసాద్ రావు, డా. పాలపర్తి శ్రీధర్, మీసాల లక్ష్మణ, కె.గురువమ్మలకు కవికోకిల పద్మభూషణ్ గుర్రం జాషువా 2025 పేరిట ఒక్కొక్కరికి రూ.50 వేల నగదు పురస్కారాలను మంత్రి ప్రదానం చేశారు. పొట్లూరి హరికృష్ణకు జాషువా ప్రతిభా పురస్కారాన్ని అందజేసారు. అంతకుముందు భాషా సాంస్క ృతిక శాఖ సంచాలకులు రేగుళ్ల మల్లిఖార్జున రావు రచించిన విశ్వనరుడు పుస్తకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సాంస్కృతిక, సృజనాత్మక సమితి చైర్ పర్సన్ తేజస్వి పొడపాటి, ఎన్టీఆర్ కలెక్టర్ జి. లక్ష్మీశ, నాటక రంగ అకాడమీ చైర్మన్ గుమ్మడి గోపాలకృష్ణ, సాంస్కృతిక శాఖ అధికారులు సుమన్, శ్రీనివాస్, ప్రముఖ రంగ స్థల, సినీ నటుడు మీసాల లక్ష్మణ్, నంది అవార్డు గ్రహీత డా. కనకదుర్గా ప్రసాద్ రావు, కత్తి గురువమ్మ, డా. శ్రీధర్, జానపద కళల అకాడమీ మాజీ ఛైర్మన్ పొట్లూరి హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు. మంత్రి దుర్గేష్ మాట్లాడుతూ తెలుగు సాహిత్యాన్ని తన పాండిత్యంతో పరవశింపజేసిన మహోన్నత వ్యక్తి గుర్రం జాషువా అన్నారు. భావితరాలకు మహాకవి గుర్రం జాషువా గొప్పతనాన్ని తెలపాల్సిన అవసరాన్ని వివరించారు. భావితరాలకు గుర్రం జాషువా భావజాలాన్ని ముందుకు తీసుకెళ్లాల్సిన అవసరం ఉందన్నారు. జాషువాపై ఆలపించిన గీతాలు ఆహుతులను ఆకట్టుకున్నాయి.



జాషువా జయంతి సభలో భాషా సాంస్కృతిక శాఖ సంచాలకులు రేగుళ్ల మల్లిఖార్జున రావు రచించిన విశ్వనరుడు పుస్తకాన్ని ఆవిష్కరణ

## కురుబలను రాజకీయంగా, ఆర్థికంగా ఉన్నత స్థితికి తీసుకుని వస్తాం



**విజయవాడ, సెప్టెంబరు 28 ప్రభాతవార్త ప్రతినిధి:** కురుబలను రాజకీయంగా, ఆర్థికంగా ఉన్నత స్థితికి తీసుకురావడమే ప్రభుత్వ లక్ష్యమని బిసి సంక్షేమశాఖ మంత్రి ఎస్ సవిత తెలిపారు. తాడేపల్లిలోని క్యాంపు కార్యాలయంలో మంత్రిని కురుబ కార్పొరేషన్ ఛైర్మన్ దేవేంద్రప్ప, ఇతర నాయకులు ఆమెను కలిశారు. సామాజికంగా కురబలు ఎదుర్కొంటున్న పలు సమస్యలపై వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. గత ఎన్నికల్లో కురుబలకు అధిక ప్రాధాన్యమిచ్చారని చెప్పారు. కురుబల సమస్యలను సిఎం చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని మంత్రి హామీ ఇచ్చారు. బిసిల అభ్యున్నతికి చంద్రబాబు కట్టుబడి ఉన్నారన్నారు.కురబలకు అన్ని విధాలు ప్రభుత్వ సహకారం ఉంటుందన్నారు. కురబల నుంచి మంచి విద్యావంతులు అధికారులు, రాజకీయవేత్తలు. వైద్యులు, ఇంజినీర్లు తయారు కావాలన్నారు. అందుకు ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు. మంత్రిని కలిసిన వారిలో కురుబ సంక్షేమ సంఘం నాయకులు బి ప్రసాద్, ఎం సదాశివ తదితరులు ఉన్నారు.



## మన్‌కీబాత్ ప్రతి భారతీయునికి ప్రేరణ

**అనంతపురం, సెప్టెంబర్ 28 ప్రభాతవార్త బ్యూరో:** అనంతపురంలోని అలెగ్జాండర్ ఫంక్షన్ హాల్లో ప్రధానమంత్రి నరేంద్ర మోడి మన్ కీ బాత్ కార్యక్రమాన్ని రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ ప్రజలతో, నాయకులతో, కార్యకర్తలతో, కలిసి వీక్షించారు. ఈ సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్ర మోడి, షహీద్ భగత్‌సింగ్ త్యాగస్ఫూర్తి, లతా మంగేష్కర్ గాన మాధుర్యం, గాంధీ జయంతి సందర్భంలో ఖాదీ ప్రోత్సాహం, మహిళా సాధికారత విజయాలు, సముద్రయానంలో యువ మహిళా సాహసాలు, స్వచ్ఛ భారత్ ఉద్యమం, అలాగే రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ సేవా భావం వంటి అంశాలను ప్రస్తావించారు. తరువాత మంత్రి సత్యకుమార్ యాదవ్ మాట్లాడుతూ.. మోడి మన్‌కీ బాత్ ప్రతి భారతీయునికి ప్రేరణ. భగత్‌సింగ్ వంటి మహనీయుల త్యాగస్ఫూర్తి మనకు మార్గదర్శి. ఖాదీకి మద్దతు, మహిళా సాధికారత, యువత సాహసాలు, శుభ్రత ఇవన్నీ ఆచరణలో పెడితేనే దేశం శక్తివంతమవుతుంది. ప్రజలతో కలిసి ఈ కార్యక్రమాన్ని వీక్షించడం నాకు గర్వకారణం అని తెలిపారు.

## డీజెడ్‌బిఐ.కామ్ వెబ్‌సైట్ ప్రారంభం



ఆయుష్ వైద్యశాల కోసం రూపొందించిన డీజెడ్‌బిఐ.కామ్ వెబ్‌సైట్‌ను ప్రారంభించిన మంత్రి సత్యకుమార్‌కు మెమెంటో అందజేస్తున్న అధికారులు

**అనంతపురం, సెప్టెంబర్ 28 ప్రభాతవార్త బ్యూరో:** ప్రపంచవ్యాప్తంగా ఉన్న ఆయుష్ వైద్యశాల కోసం రూపొందించిన డీజెడ్‌బిఐ.కామ్ వెబ్‌సైట్‌ను రాష్ట్ర ఆరోగ్య, కుటుంభ సంక్షేమ శాఖ, ఆయుష్ శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ ఆదివారం స్థానిక గెస్ట్ హౌస్‌లో ప్రారంభించారు. డిజెడ్‌బిఐ ప్రైవేట్ లిమిటెడ్, బెంగళూరు అనే ఒక స్టార్ట్ అప్ కంపెనీ ఆయుష్ వైద్యులను ప్రపంచ నలుమూలల ఉన్న ఎవరైనా స్వస్థత, ఆయుష్ చికిత్సలను (ఆయుర్వేద, యోగ నాచురోపతి, యునాని, సిద్ద హోమియోపతి) కోరుకునే వారికోసం వైద్యులచే వైద్యసేవల కొరకు తయారు చేయబడిన ఒక ఆన్‌లైన్ వేదిక ద్వారా ఆయుష్ వైద్యులను, హాస్పిటల్స్‌ను క్లినిక్‌లను, వైద్య వృత్తిలో ఉన్న ఇతర నిపుణులను, ఫార్మసీలను, ల్యాబ్‌లను, స్వస్తియన్‌లను (ఆరోగ్యం పొందాలని కోరుకునే వారు) వీరందరినీ ఒక ఏకీకృత వేదిక ద్వారా అనుసంధించటం ద్వారా ఇంటివద్దకే వైద్యము, ఆన్‌లైన్ ద్వారా వైద్యులను సంప్రదించటం, వైద్యులు వీడియో కన్సల్టేషన్ ద్వారా స్వస్తియన్లకు (రోగులకు) చికిత్సలను అందుబాటులోకి తేవడం, అంతేకాక భారత్ దేశంలోని ఏమూలకైనా కొరియర్ ద్వారా నేరుగా మందులు పంపించే వెసలుబాటు ఇలాంటి అనేక సౌకర్యాలతో సంప్రాదాయ ఆయుష్ వైద్య వెబ్‌ను ప్రారంభించడం ఆనందంగా ఉందన్నారు. ఈ సందర్భంగా డిఐజెడ్‌బిఐ ప్రైవేట్ లిమిటెడ్ సీఈఓ దాకవరపు సురేష్ మాట్లాడుతూ.. తమ సంస్థ సభ్యులకు ఒక సంవత్సరం పాటు పూర్తిగా ఉచితంగా సాఫ్ట్‌వేర్ పరిష్కారాలను అందించటం ద్వారా సాంప్రదాయ ఆరోగ్య సంరక్షణ పద్ధతలను శక్తివంతం చేస్తామన్నారు. వైద్యులు సేవలందించే క్రమంలో తమ సాంకేతికత ద్వారా వారి శ్రమని తగ్గించి మెరుగైన వైద్యం అందించటానికి తోడ్పాటు అందిస్తామన్నారు. అంతరాలను తగ్గించడం, నమ్మకాన్ని పెంపొందించడం, సమగ్ర ఆరోగ్య సంరక్షణను అందరికీ అందుబాటులోకి తీసుకురావడం లక్ష్యం అని తెలియ చేశారు. ఈ కార్యక్రమంలో డిఐజడ్‌బిఐ హెల్త్ వెల్‌నెస్ హెడ్ డా.రజిత యాదవ్ వీరబోయిని కో ఫౌండర్, డిజబీఐ నతురయి హెల్త్ వెల్‌నెస్ హాస్పిటల్ బెంగళూరు, డాక్టర్ నాగేశ్వరరావు వీరబోయిని ఛైర్మన్ గోకుల్ ఆయుర్వేదిక్ హాస్పిటల్ అనంతపురము, ముదిగుబ్బ ఎంపిపి ఆదినారాయణ యాదవ్ పాల్గొన్నారు.



దుకాణం దారునితో మాట్లాడుతున్న కలెక్టర్

## జిఎస్‌టి తగ్గింపు ధరలను అమలు చేయాలి

### శ్రీకాళహస్తిలో అంగడంగడికి వెళ్లి కలెక్టర్ పరిశీలన

**శ్రీకాళహస్తి, సెప్టెంబర్ 28 ప్రభాతవార్త:** ప్రతి షాపు నిర్వాహకులు తగ్గించిన జిఎస్‌టి మేరకు ధరలను ఖరారు చేసుకొని విక్రయించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్ వెంకటేశ్వరన్ సూచించారు. అయితే తమకు పాత ధరలతోనే సరకులు సరఫరా అవుతున్నాయని దుకాణం దారులు కలెక్టర్‌కు వివరణ ఇచ్చారు. శ్రీకాళహస్తిలో జిల్లా కలెక్టర్ నాలుగుమాడ వీధుల్లో దుకాణం దుకాణానికి వెళ్ళి నిర్వాహకులతో జిఎస్‌టికి సంబంధించి అవగాహన ర్యాలీ నిర్వహించారు. ప్రభుత్వం జిఎస్‌టి తగ్గింపు సంబంధించి ప్రజల్లో అవగాహన కల్పించాలని సూచించారు. ఈ నేపథ్యంలో కలెక్టర్ వెంకటేశ్వరన్ జనాల్లోనూ, దుకాణం దారుల్లో అవగాహన కల్పించుటకు చొరవ చూపారు. ప్రతి గడపకు జిఎస్‌టి తగ్గింపు పలాలు అందేలా విస్తృత ప్రచారం చేసారు. ఈ సందర్భంగా దుకాణం దారులు కలెక్టర్ దృష్టికి తెచ్చిన సమస్యలపై స్పందిస్తూ వాటిని త్వరగా పరిష్కరిస్తామని కలెక్టర్ వెంకటేశ్వరన్ భరోసా ఇచ్చారు. తాము ఉత్పత్తి దారులతో చర్చిస్తున్నామని వివరించారు. కొత్త తగ్గిపు పన్నుతో ఎంఆర్‌పిలు వస్తాయని వివరించారు. కలెక్టర్ నాలుగుమాడ వీధుల్లోని ప్రతి అంగడి వద్దకు వెళ్ళ కొనుగోలుదారులు, అమ్మకం దారులతో మమేకమయ్యారు. బంగారు దుకాణాలు, బుక్‌స్టాల్స్ బేరివారి మండపం వద్ద ఉన్న సూపర్‌బజార్‌లో వస్తువులపై ఉన్న ధరలను అమ్మకం దారుడు అందిస్తున్న ధరలను పరిశీలించారు. సూపర్‌బజార్ యజమాని మహమ్మద్‌తో చర్చించారు. అలాగే బుక్‌స్టాల్ యజమాని అరవిందరెడ్డితో చర్చించారు. వారు జిఎస్‌టి తగ్గింపు ఇన్వాయిస్ రావటం లేదని బిల్లులు చూపారు. అయితే కొనుగోలు దారులు తమను నిలదీస్తున్నారని కలెక్టర్‌కు వివరించారు. క్షేత్రస్థాయిలో సమస్యలను తెలుసుకున్న కలెక్టర్ వీటిని పరిష్కరించుటకు చర్యలు తీసుకుంటామని భరోసా ఇచ్చారు.

### ప్రతిగడపకు ఫలాలు అందాలి

క్షేత్ర స్థాయిలో పరిశీలనలు, అవగాహన కల్పించిన కలెక్టర్ వెంకటేశ్వరన్ మీడియాతో మాట్లాడుతూ జిఎస్‌టి ఫలాలు ప్రతి గడపకు చేరాలన్నది ప్రభుత్వ లక్ష్యం అని వివరించారు. నిత్యావసర వస్తువులు, మెడికల్స్, ఎలక్ట్రానిక్స్ పరికరాలపై జిఎస్‌టి తగ్గింపు వచ్చిందని వీటిని ప్రతి వినియోగదారునికి అవగాహన కల్పించి ఆ ఫలాలను దక్కేలా చర్యలు తీసుకుంటున్నామని వివరించారు. ఈ అవగాహన ర్యాలీలో శ్రీకాళహస్తి ఆర్‌డిఓ భాను ప్రకాష్‌రెడ్డి, మున్సిపల్ కమిషనర్ భవాని ప్రసాద్, వాణిజ్య పన్నుల అధికారులు, సచివాలయ ఉద్యోగులు పాల్గొన్నారు.





## కాత్యాయిని అలంకారంలో ముత్యాలమ్మ

**శ్రీకాళహస్తి, సెప్టెంబర్ 28 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తి పుణ్యక్షేత్రంలో పండగలు సంబరాల్ని నింపుతున్నాయి. పంచభూత లింగాల్లో వాయులింగేశ్వరుడు స్వయంభువుగా వెలసిన దివ్యక్షేత్రంలో అమ్మవారు జ్ఞాన ప్రసూనాంబ దేవిగా వెలసి భక్తుల కొంగుబంగారంగా వరాలిస్తున్నారు. ఆదివారం నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా జ్ఞాన ప్రసూనాంబ దేవిని కాళరాత్రి అలంకారం నిర్వహించారు. ఈ అలంకారం భక్తుల్ని ఇట్టే ఆకట్టుకునేటట్లు తీర్చిదిద్దారు. ముత్యాలమ్మగుడి వీధిలోని ముత్యాలమ్మ ఆలయంలోనూ, ఏడుగంగమ్మలు వెలసిన ఆలయాల్లో విశేష పూజలు చేశారు. కాగా దక్షిణ కాళిమాత ఆలయం, పానగల్‌లోని పొన్నాలమ్మ ఆలయంలో అమ్మవారి విగ్రహాలకు విశేష అలంకారాలు నిర్వహించారు. శనివారం జ్ఞాన ప్రసూనాంబ అమ్మవారు, ముత్యాలమ్మ ఆలయం, ఏడుగంగమ్మల ఆలయం అమ్మవారి విగ్రహాలకు కాత్యాయిని అలంకారం నిర్వహించారు.

## కాణిపాకంలో గరుడసేవ

**కాణిపాకం, సెప్టెంబర్ 28 ప్రభాతవార్త:** కాణిపాకం శ్రీవరసిద్ది వినాయకస్వామివారి దేవస్థానం అను బంధ ఆలయమైన శ్రీశ్రీదేవి భూదేవి పెరిందేవి సయిత వరద రాజసా ్వమి ఆలయంలో ఆదివారం రాత్రి గరుడసేవను అత్యంత వైభవోపేతంగా నిర్వహించారు. కలియుగ వైకుంఠం తిరుమలలో గరుడసేవ జరిగే సమయంలో శ్రీవరదరాజస్వామి ఆలయంలో స్వామివారికి గరుడ సేవను నిర్వహించడం ఆనవాయితీ. ఈ కార్యక్రమానికి కాణిపాకంకు చెందిన యాదవ వంశస్థులు ఉభయ దారులుగా వ్యవహరించారు. ఈ మేరకు ఆలయంలో పగలు స్వామి వారి మూలవిరాట్‌కు అర్చకులు వేదపండితుల మంత్రోచ్చారణల నడుమ ప్రత్యేక పూజలు చేసి దూపదీప నైవేద్యాలను సమరి ్పంచారు. ప్రత్యేక హోమాలను నిర్వహించారు. తిరిగి రాత్రి స్వామి, అమ్మవార్ల ఉత్సవ మూర్తులను అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం తన కిష్టమైన అలంకరించిన గరుడ వాహనంపై వుంచి మంగళ వాయిద్యాల నడుమ గ్రామ పురవీధుల గుండా ఘనంగా ఊరేగించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధికారులు, ఉత్సవ ఉభయదారులు, వివిధ ప్రాంతాల నుండి వచ్చిన భక్తులు పాల్గొన్నారు.



## విజయలక్ష్మీ దేవిగా ఆదిలక్ష్మీ అమ్మవారు

**రాపూరు (నెల్లూరు), సెప్టెంబరు 28 ప్రభాతవార్త:** ప్రముఖ పుణ్యక్షేత్రమైన పెంచలకోనలో శ్రీ పెనుశిల లక్ష్మీనృసింహ స్వామి వారి పట్టమహిషి అయిన శ్రీ ఆదిలక్ష్మీ అమ్మవారికి నిర్వహిస్తున శరన్నవరాత్రి ఉత్సవాలు 7వ రోజైన ఆదివారం అమ్మవారికి శ్రీ విజయలక్ష్మీ దేవి అలంకారం నిర్వహించారు. ఇందులో భాగంగా ఉదయం అమ్మవారి మూలమూర్తికి పట్టువస్త్రాల సమర్పణ, పూలాంగి సేవ నిర్వహించారు. తదుపరి అమ్మవారి ఉత్సవ మూర్తికి పాలు, పెరుగు, నెయ్యి, తేనె, పంచదార, పలు రకాలైన సుగంధ ద్రవ్యాలు, పండ్ల రసాలతో ప్రత్యేకంగా స్నపన తిరుమంజనం (అభిషేకం) నిర్వహించారు. అమ్మవారి మూలమూర్తికి పూలాంగి సేవ, సామూహిక కుంకుమార్చన నిర్వహించారు. అనంతరం అమ్మవారికి పద్మపీఠోత్సవం, ఆస్థాన సేవ నిర్వహించారు. తదుపరి అమ్మవారికి విజయ లక్ష్మీదేవి అలంకరణ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఉప కమీషనర్ పోరెడ్డి శ్రీనివాసుల రెడ్డి, సీనియర్ సహాయకుడు పాలవల్లి లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## గోపూజ ద్వారా ముక్కోటి దేవతల అనుగ్రహం

**రాపూరు (నెల్లూరు), సెప్టెంబరు 28 ప్రభాతవార్త:** ప్రతి నిత్యం గోపూజ చేయడం ద్వారా జనులకు ముక్కోటి దేవతల అనుగ్రహం లభిస్తుందని భగవతి కరుణామయి శ్రీశ్రీశ్రీ విజయేశ్వరీ దేవి తెలిపారు. ప్రముఖ పుణ్యక్షేత్రమైన పెంచలకోనలోని శ్రీ మాతృదేవి విశ్వశాంతి ఆశ్రమంలోని మణిద్వీప మహా సంస్థానంలో నిర్వహిస్తున్న దేవి నవరాత్రి ఉత్సవాలలో 7వ రోజైన ఆదివారం ఉదయం 5 గంటలకు గర్భాలయంలోని శ్రీ లలితాంబికా దేవి, శ్రీ మహా లక్ష్మీదేవి, శ్రీ మహా సరస్వతీ దేవిలకు, శ్రీ మహా గణపతి, శ్రీ సుబ్రమణ్యేశ్వరల స్వాములకు అభిషేకాలు, సుప్రభాత సేవ నిర్వహించారు. ఉదయం 6.30కి వేదపారాయణం, శ్రీ మహా రుద్రాభిషేకం, శ్రీ లలితాంబికా దేవి, శ్రీ మహా లక్ష్మీదేవి, శ్రీ మహా సరస్వతీ దేవిల ఉత్సవ మూర్తులకు ఆశ్రమ వ్యవస్థాపకరాలు భగవతి కరుణామయి శ్రీశ్రీశ్రీ విజయేశ్వరీ దేవి తన స్వహస్తాలతో అభిషేకాలు, విశేష అర్చనలు, కమలార్చనలు, మహా మంగళ హారతులు నిర్వహించి, భక్తులకు దేవి నవరాత్రుల ప్రాముఖ్యతను అనుగ్రహ బాషణం చేశారు. 9.30 నుండి మధ్యాహ్నం 1 గంట వరకు ఆశ్రమంలోని యాగశాలలో శ్రీ మహా గణేశ హోమం, శ్రీ లలితా సహస్రనామ హోమం, శ్రీ ఛండీ హోమం, నవగ్రహ శాంతి హోమం, శ్రీ లక్ష్మీ నృసింహ హోమం, శ్రీ అరుణ హోమం, శ్రీ ఆదిత్య హృదయ హోమం, శ్రీ సుబ్రమణ్య మూల మంత్ర హోమం, శ్రీ నాగేంద్ర మూలమంత్ర హోమం, శ్రీ సర్పసూక్త హోమాలు నిర్వహించి భగవతి విజయేశ్వరీ దేవి పూర్ణాహుతిని హోమగుండాలలో సమర్పించారు. సాయంత్రం 6.30కి మణిద్వీప మహా సంస్థానంలో సామూహిక శ్రీ లలితా సహస్రనామ కుంకుమార్చన, రాత్రి శ్రీ లలితాంబికా దేవికి శ్రీ శాఖాంబరీ దేవి అలంకారం నిర్వహించి, గజ వాహనంపై ఆశ్రమంలోని మాఢవీదులలో క్షేత్రోత్సవం నిర్వహించారు.



విజయనగరం పార్వతీపురం మన్యం వార్త 25 Glorious years

## అట్టహాసంగా ఏఎంసీ పాలకవర్గం ప్రమాణ స్వీకారోత్సవం



నెల్లిమర్ల, సెప్టెంబర్ 28, ప్రభాతవార్త

రైతుల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం కట్టుబడి పని చేస్తున్నదని ఎంఎల్ఏ లోకం నాగ మాధవి, ఏపి మార్క్ ఫెడ్ చైర్మన్ కర్రోతు బంగార్రాజు అన్నారుపూసపాటి రేగ వ్యవసాయ మార్కెట్ కమిటీ నూతన పాలకవర్గం ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమానికి ఎంఎల్ఏ నాగ మాధవి, మార్క్ఫెడ్ చైర్మన్ బంగార్రాజు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఏఎంసి చైర్ పర్సన్‌గా నియమితులైన గేదెల గాయత్రితో పాటు మరో 13 మంది డైరెక్టర్లుగా ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా టిడిపి మండల కమిటీ అధ్యక్షుడు మహంతి శంకరరావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో నాగ మాధవి, బంగార్రాజు మాట్లాడారు. రైతుల సంక్షేమానికి తమ కూట మి ప్రభుత్వం నుంచి మంజూరైన నిధులను సద్ది నియోగం చూసుకొని రైతుల అభ్యున్నతికి కృషి చేయాలని అవసరమైన చర్యలు చేపట్టాలని వారు అన్నారు. రైతుల ఆర్థిక అభివృద్ధికి తమ కూటమి ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్నదని అన్నారు. ఏఎంసి నూతన పాలకవర్గం రైతుల సంక్షేమానికి అవసరమైన చర్యలు చేపట్టాలని ప్రణాళిక బద్ధంగా ముందుకు వెళ్లాలని వారు సూచించారు.రైతుల సంక్షేమమే తమ ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. ఏఎంసి నూతన పాలకవర్గం ప్రమాణ స్వీకారోత్సవం పూసపాటిరేగలో అట్టహాసంగా జరిగింది. కొత్త చైర్మన్ గేదెల గాయత్రితోను, డైరెక్టర్లతోనూ మార్కెట్ కమిటీ అధికారులు ప్రమాణం చేయించారు. ఈ కార్యక్రమంలోలోకం నాగ మాధవి, కర్రోతు బంగారు రాజులతో పాటు మాజీ మంత్రి పతివాడ నారాయణస్వామి నాయుడు, టిడిపి జిల్లా మాజీ అధ్యక్షుడు మహంతి చిన్నం నాయుడు, సీనియర్ నాయకుడు విశాఖపట్నం ఉత్తర నియోజకవర్గ పరిశీలకుడు సువ్వాడ రవి శేఖర్, జనసేన నాయకుడు లోకం ప్రసాద్, టిడిపి మండల కమిటీ అధ్యక్షుడు కడగల ఆనంద్ కుమార్, టిడిపి జనసేన, బిజెపి పార్టీల నాయకులు కర్రోతు చంద్రశేఖర రావు,పతివాడ అప్పలనారాయణ, బూర్లె శ్రీధర్, పతివాడ రాజేష్, పతివాడ తమ్మి నాయుడు, గేదెల రాజారావు, లెంక అప్పలనాయుడు,చనమల్లు వెంకటరమణ, కర్రోతు సత్యం, నల్లం శ్రీనివాసరావు, పోతల రాజప్పన్న, జన ప్రసాద్, పతివాడ గోవిందరావు, ఎం ఎం నాయుడు, దంగా భూలోక, ఆకిరి ప్రసాద్ రావు, మైలపల్లి సింహాచలం, బొంతు రవి, బొంతు ఉమా, బంటుపల్లి వాసుదేవరావు, బాల అప్పలరాజు, కోట్ల రఘు మూడు పార్టీల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వర్ధంతి పేరిట సేవా కార్యక్రమాలు మంచి సంప్రదాయం : నగర పంచాయతీ వైస్ చైర్మన్ రామారావు

నెల్లిమర్ల, సెప్టెంబర్ 28, ప్రభాతవార్త



జన్మదినోత్సవాలు,వర్ధంతి కార్యక్రమాల సందర్భంగా సామాజిక సేవా కార్యక్రమాలు చేపట్టడం గొప్ప సాంప్రదాయమని నగర పంచాయతీ వైస్ చైర్మన్ సముద్రపు రామారావు అన్నారు. నగర పంచాయతీ పరిధిలోని జరజాపు పేట గ్రామానికి చెందిన మద్దిల రాము 10వ వర్ధంతిని పురస్కరించుకొని ఆయన సోదరుడు, గాంధీరామ్ ఎడ్యుకేషనల్ అండ్ వెల్ఫేర్ సొసైటీ వ్యవస్థాపకుడు, ఉపాధ్యాయుడు అయిన మద్దిల సన్యాసిరావు ఆధ్వర్యంలో ఆ గ్రామంలో ఆదివారం స్వచ్ఛంద రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. గ్రామానికి చెందిన సాధన యువజన సంఘం సహకారంతో జరిగిన ఈ రక్తదాన కార్యక్రమంలో 38 మంది యువకులు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి రక్తదానం చేశారు. ఈ కార్యక్రమంలో విజయనగరం రెడ్ క్రాస్ సంస్థ వైద్య సిబ్బంది హాజరై రక్త సేకరణ చేశారు. ముందుగా కుటుంబ సభ్యులు రాము చిత్ర పటానికి పూలమాల వేసి, జ్యోతి ప్రజ్వలన చేసి ఘనంగా నివాళులు అర్పించారు. గ్రామ యువత, స్వర్గీయ రాము మిత్రులు, ఉపాధ్యాయులు, సాధన యువజన సంఘం సభ్యులు రక్తదానం చేశారు. ఈ కార్యక్రమానికి గరివిడి, గుర్ల, బొబ్బిలి మండల విద్యాశాఖ అధికారులు పోలుబోతు రామారావు, సప్పా భాను ప్రకాష్, చిప్పాడ రమేష్ కుమార్, గ్రామ పెద్దలు చేతుల మీదుగా రక్తదాతలకు ప్రశంస పత్రాలను, పండ్లను పంపిణీ చేసి అభినందించారు. వైస్ చైర్మన్ రామారావుతో పాటు, కార్యక్రమ నిర్వాహకుడు మద్దిల సన్యాసిరావు, అవనాపు సత్యనారాయణ, నల్లి శ్రీను, తుమ్ము నారాయణమూర్తి, మద్దిల వాసు, పోలుబోతు నారాయణమూర్తి, కాళ్ల రాజశేఖర్, మద్దిల రాజారావు, మద్దిల సూరిబాబు, మద్దిల అప్పారావు, ఆరిపాక బాబు విశ్వేశ్వరరావు, మద్దిల కృష్ణారావు, ఉపాధ్యాయులు ఉండ్రు శ్రీనివాస రావు, కదలి సత్య సాయి గణేష్, మాత రామకృష్ణ, తాలాడ మహేష్, పతివాడ త్రినాథ్, సాధన యువజన సంఘం అధ్యక్షులు పోలుబోతు దుర్గాప్రసాద రావు, ప్రధాన కార్యదర్శి పసుమర్తి వెంకటరమణ, ఉపాధ్యక్షులు బెల్లాన వెంకటరావు, సభ్యులు పాల్గొన్నారు.

## సీఎం సభను కార్యకర్తలు విజయవంతం చేయాలి




దత్తిరాజేరు సెప్టెంబర్ 28 ప్రభాతవార్త

ఎన్టీఆర్ భరోసా పింఛన్ పంపిణీ కార్యక్రమానికి రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దత్తి గ్రామంలో నిర్వహిస్తున్న సీఎం సభను టిడిపి మండల నాయకులు కార్యకర్తలు సభను విజయవంతం చేయాలని మండల పార్టీ అధ్యక్షులు చప్ప చంద్రశేఖర్ పిలుపునిచ్చారు ఆదివారం దత్తి జిల్లా పరిషత్ హై స్కూల్ గ్రౌండ్‌లో టిడిపి కార్యకర్తలు సమావేశం నిర్వహించారు ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సభలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర మంత్రి కొండపల్లి శ్రీనివాసరావు కృషితో మన మండలానికి సీఎం చంద్రబాబు నాయుడు దత్తి వస్తున్నారు కావున మండలంలో ఉన్న టిడిపి నాయకులు కార్యకర్తలు అందరం కలిసి అసెంబ్లీ ఎన్నికల్లో పార్టీకి ఎంత కష్టపడి పని చేసి శ్రీనివాస్. ని ఎమ్మెల్యేగా గెలిపించుకున్నామో ఇప్పుడు కూడా నాయకులు కార్యకర్తలు అందరం సమన్వయంతో పనిచేసి సీఎం సభను విజయవంతం చేస్తారని మండల నాయకులు కార్యకర్తలను కోరారు సీఎం సభ కోసం అధికారులు కష్టపడి పనిచేస్తున్నారు వారికి తోడుగా మన సహాయం అందించాలని కార్యకర్తలకు సూచించారు ఒక్కొక్క శాఖ దగ్గర ఒక్కొక్క కార్యకర్త నిలబడి వారికి సహాయం అందించాలన్నారు మన మండలం అన్న మన నాయకులు మన్న రాష్ట్ర మంత్రి శ్రీనివాస్ కి ఎంతో అభిమానమని అటువంటి నాయకుడు ద్వారా మండలాన్ని అభివృద్ధి చేసుకోవాలన్నారు వచ్చే స్థానిక సంస్థ ఎన్నికల్లో అందరూ కలిసి పనిచేయాలన్నారు నాయకుల మధ్య చిన్న చిన్న మనస్పర్ధలు అపోహలు తొలగించి పార్టీకి కష్టపడి పనిచేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం లో మూడు మండలాల మండల పార్టీ అధ్యక్షులు టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల కలయిక..

చీపురుపల్లి సెప్టెంబర్ 28, ప్రభాతవార్త



చీపురుపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆదివారం నాడు పూర్వ విద్యార్థుల కలయిక కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ప్రత్యేకించి 2002–2003 విద్యా సంవత్సరంలో టెన్త్ క్లాస్ చదువుకున్న పూర్వ విద్యార్థులంతా సమావేశమై ఆ కాలంలో తమకు విద్యాబుద్ధులు నేర్పిన గురువులను సత్కరించి ఘనంగా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు, గురువులు తదితరులు పాల్గొన్నారు.



## కలెక్టర్ డీపీఓ దృష్టికి తీసుకెళ్లాం..

### ఎటువంటి ఆదేశాలు రాలేదు.. సభ ఏర్పాటుపై ఆరోపణలు తగవు.. సర్పంచ్ మీనా వివరణ..

శృంగవరపుకోట,సెప్టెంబర్28,ప్రభాతవార్త

గ్రామ సభ నిర్వహించడం లేదని నాపై ఆరోపణలు చేయడం తగదని మూల బొడ్డవర సర్పంచ్ దేవాపురపు మీనా తెలిపారు. ఎంఎస్ఎంఈ పార్కు ఏర్పాటుపై గ్రామ సభ ఏర్పాటు చేయడం లేదని పట్టించుకోలేదని పలువురు నాపై ఆరోపణలు చేస్తూ శనివారం గ్రామ కార్యదర్శికి ఇచ్చిన పిర్యాదు మేరకు సర్పంచ్ మీనా స్పందించారు. ఈసందర్భంగా ఆదివారం బొడ్డవరలో ఆమె విలేకరులతో మాట్లాడుతూ ఎంఎస్ఎంఈ పార్కు ఏర్పాటుపై సర్పంచ్ ఆధ్వర్యంలో గ్రామ సభ నిర్వహించాలని ప్రజాభిప్రాయ సేకరణ చేపట్టాలని పంచాయతీ కార్యదర్శికి పలువురు నిర్వాసితులు ధరఖాస్తు చేసుకున్నారని ఈవిషయం కార్యదర్శి మాదృష్టికి తీసుకొచ్చారని ఆమె తెలిపారు.అయితే ఈవిషయాన్ని కలెక్టర్,డీపీఓ దృష్టికి తీసుకెళ్లి సూచనలు సలహాలు ఇవ్వాల్సిందిగా వారికి ధరఖాస్తు చేసుకున్నామన్నారు.ఈవిషయం పూర్తిగా తెలుసుకోకుండా కొందరు నాపై వ్యక్తిగత విమర్శలకు దిగడం ఆరోపణలు చేయడం బురద రాజకీయాలు చేస్తున్నారని అవి మానుకోవాలని సర్పంచ్ మీనా స్పష్టం చేశారు.



## వంద రోజులు పూర్తి చేసుకున్న నిరసనల కార్యక్రమాలు..

### మాపోరాటాలు కొనసాగిస్తాం..నేటి నుంచి నిరాహారదీక్షలు..పిలుపునిచ్చిన నిర్వాసితులు...

శృంగవరపుకోట,సెప్టెంబర్28,ప్రభాతవార్త

వంద రోజులు కాదు మాభూమి మాకు తిరిగి అప్పగించేంత వరకు ఎన్నివందల రోజులైనా పోరాడేందుకు సిద్ధంగా ఉన్నామని జిందాల్ నిర్వాసితులు పునరుద్ఘాటించారు. మండలంలోని బొడ్డవరలో జిందాల్ నిర్వాసితులు చేపడుతున్న నిరసనల కార్యక్రమాలు ఆదివారంతో వంద రోజులకు చేరుకుంది. ఈకార్యక్రమంలో ఏపీ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు చల్లా జగన్ పాల్గొని నిర్వాసితులకు మద్దతుగా మాట్లాడుతూ జిందాల్ నిర్వాసితులు చేస్తున్న న్యాయమైన పోరాటానికి చివరి వరకు మద్దతుగా ఉంటామని తెలిపారు.ఇటు ప్రభుత్వం, అటు అధికారులు, పోలీసులు పెడుతున్న నిర్బంధాన్ని ఎదుర్కొని వంద రోజులు పాటు నిర్వహిస్తున్న నిరసన నిర్వాసితుల పోరాటం ప్రజల మద్దతు పొందిందన్నారు. అలాగే సోమవారం నుంచి గ్రామాల వారీగా నిరాహార దీక్ష చేసేందుకు నిర్వాసితులందరూ ఏకగ్రీవంగా తీర్మానించుకున్నామని ఆయన తెలిపారు.వంద రోజుల నిరసన కార్యక్రమంలో ఉదయం నుంచి సాయంత్రం వరకు నిరంతరం ఉద్యమంలో పాల్గొన్న జిందాల్ భూనిర్వాసితులు నాలుగు ఎకరాలు కోల్పోయిన వృద్ధురాలు గౌంద గడ్డమ్మకు ఎమ్మెల్యే రఘురాజు పూలమాలలతో సన్మానించారు.

## బొల్లికలపాలెంలో ఘనంగా దసరా మహోత్సవాలు

భోగాపురం, సెప్టెంబర్ 28, ప్రభాతవార్త:



మండలంలోని బొల్లికలపాలెం ఆర్ అండ్ ఆర్ కాలనీలో ఉత్సవ కమిటీ సభ్యులు దసరా వేడుకలను శనివారం రాత్రి ఘనంగా నిర్వహించారు. శరన్నవరాత్రుల ఉత్సవాలలో భాగంగా కనకదుర్గమ్మ మండపం వద్ద భవానీలు ఆధ్వర్యంలో 1001 దీపారాధన కార్యక్రమాన్ని అట్టహాసంగా నిర్వహించారు. ఆరవరోజు రాత్రి లలిత త్రిపుర సుందరి అవతారంలో అమ్మవారిని అలంకరించారు. అనంతరం చేపట్టిన దీపారాధనలో మహిళలు, భక్తులు పాల్గొన్నారు.

## దుర్యోధన కుటుంబానికి ఎస్ఐఎఫ్ ఆర్థిక సాయం



కవిటి, సెప్టెంబర్ 28, ప్రభాతవార్త

మండలం గుజ్జుపుట్టు గ్రామానికి చెందిన మురిపాల దుర్యోధన (45) లివర్ వ్యాధితో బాధపడుతూ జీవిత యుద్ధంలో పోరాడుతున్నారు. ఈ అనారోగ్య పరిస్థితి కారణంగా కుటుంబం తీవ్ర ఆర్థిక ఇబ్బందుల్లో పడింది. విషయం గ్రామ యువత ద్వారా ఎస్ ఐ ఎఫ్ స్వచ్ఛంద సంస్థ దృష్టికి చేరడంతో, సంస్థ నిధి నుంచి రూ. 12,000ను తక్షణ సహాయంగా అందజేశారు. ఈ సందర్భంగా ఎస్ ఐ ఎఫ్ ప్రతినిధులు మాట్లాడుతూ, "దాతలు సహృదయంతో ముందుకు వచ్చి ఈ కుటుంబానికి చేయూత అందించాలి" అని పిలుపునిచ్చారు.

## దత్తిలో సీఎం పర్యటనా పనులను పరిశీలించిన జిల్లా కలెక్టర్ ఎస్ రామ సుందర్ రెడ్డి



దత్తిరాజేరు సెప్టెంబర్ 28 ప్రభాతవార్త

అక్టోబర్ 1 ఎన్టీఆర్ భరోసా పింఛన్ కార్యక్రమానికి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దత్తి గ్రామంలో పర్యటించినున్న నేపథ్యంలో గ్రామంలో జరుగుతున్న పనులను జిల్లా కలెక్టర్ ఎస్ రామ్ సుందర్ రెడ్డి ఆదివారం పరిశీలించారు హెలిపాడ్ స్థలాన్ని మ్యాపులను పరిశీలించారు జాయింట్ కలెక్టర్ ఎస్ సేతు మాధవన్ ఇతర అధికారులతో చర్చించి అనంతరం గ్రామంలో పర్యటించారు యుద్ధ ప్రాతిపదికన చెత్తను తొలగించాలని కాలువను శుభ్రం చేయాలని రోడ్లను మరమ్మతులు చేయాలని పక్కనున్న గోతులను పూడ్చాలని ఆదేశించారు. విద్యుత్ శాఖ ఎస్.ఈ లక్ష్మణరావు ఆర్డబ్ల్యూఎస్ ఎస్. ఈ కవిత ఆర్ అండ్ బి ఎస్ ఈ కాంతిమతి పి ఆర్.ఎస్ శ్రీనివాసరావు డిపిఓ మల్లికార్జున రావు ఐసిడిఎస్ విమలా రాణి నియోజకవర్గ స్పెషల్ ఆఫీసర్ ప్రమీలా గాంధీ ఆర్డీవో రామ్మోహన్ తాసిల్దార్ విజయభాస్కర్ ఎంపీడీవో రాజేంద్రప్రసాద్ ఆయా శాఖలో ఇతర అధికారులు కూటమి పార్టీ నాయకులు పాల్గొన్నారు.



## జిల్లేడు కషాయంతో పంటల్లో పోషక లోపాలను నివారించవచ్చు

పాచిపెంట, సెప్టెంబర్ 28 ప్రభాతవార్త

అనేక పోషకాలతో కూడిన జిల్లేడు కషాయం పిచికారి ద్వారా పంటలో పోషక లోపాలను నివారించవచ్చని మండల వ్యవసాయ అధికారి కొల్లి తిరుపతిరావు రైతులకు సూచించారు. అంతేకాకుండా తొలి దశలో ఉన్న పురుగులు తెగుళ్లను కూడా నివారించవచ్చని వ్యవసాయ అధికారి అన్నారు. మండలంలో పాంచాలి మాత్మూరు గ్రామాల్లో ఆదివారం జిల్లెడు కాషాయ ద్రావణాన్ని తయారు చేశారు. సిఆర్పి తిరుపతి నాయుడు ఆధ్వర్యంలో నిర్వహించారు.పాంచాలి గ్రామంలో రైతు నడిపూరి బోడి నాయుడు 150 లీటర్ల జిల్లేడు ద్రావణాన్ని తయారు చేశారు. అలాగే మాతుమూరు గ్రామంలో రైతు అల్లు గోవిందా తయారుచేసిన 200 లీటర్ల జిల్లేడు ద్రావణాన్ని వరి పంటకు పిచికారి చేశారు. తయారీ కోసం గ్రామ వ్యవసాయ సహాయకులను గాని గ్రామంలో ఉన్న ప్రకృతి వ్యవసాయ సిబ్బందిని గాని మండల వ్యవసాయ కార్యాలయాన్ని సంప్రదిస్తే తయారు చేసే విధానాన్ని రైతులకు తెలిపారు. ఆరోగ్యవంతమైన పంట పండించవచ్చని తెలిపారు.

## ఘనంగా 130 గుర్రం జాషువా జయంతి

బొబ్బిలి సెప్టెంబర్ 28 ప్రభాతవార్త



బొబ్బిలి గెస్ట్ హౌస్ కాలనీలో గుర్రం జాషువా 130వ జయంతి ఉత్సవం అంబేద్కర్ సాహిత్య పీఠం అధ్యక్ష కార్యదర్శులు సాంబయ్య బద్దన అప్పారావు ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం రక్తదాన శిబిరం నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పట్టణ సీఐ కే సతీష్ కుమార్ ప్రారంభోత్సవం చేశారు ఇలాంటి సామాజిక సేవా కార్యక్రమాలు మరికొన్ని సంస్థలకు ప్రేరణ కల్పిస్తాయని సిఐ ప్రశంసించారు మహారాజ వైద్య విజ్ఞాన సంస్థకు చెందిన పలు విభాగాధిపతులు నిపుణులు రోగులను పరీక్షించి ఉచితంగా మందులు అందజేశారు గలవారికి నిమ్స్‌లో మెరుగైన వైద్యం అందిస్తున్నట్లు తెలియజేశారు వీరిలో 30 మంది అదనపు వైద్యం కోసం గుర్తించమని తెలియజేశారు ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నేత శ్రీనివాసరావు సుంకర సాయి రమేష్ పార్వతి లైవ్ తదితరులు పాల్గొన్నారు.

## కూటమి పొత్తు ధర్మం పాటించని టిడిపి, జనసేన నాయకులు : బిజెపి జిల్లా కార్యదర్శి రాజేష్



నెల్లిమర్ల, సెప్టెంబర్ 28, ప్రభాతవార్త

నెల్లిమర్ల నియోజకవర్గంలో కూటమి పార్టీల నాయకులు బిజెపి పార్టీ నాయకులను ఏ విధంగాను గుర్తించడం లేదని, ఈ విషయాన్ని పార్టీ అధిష్టానం దృష్టికి తీసుకెళ్తామని ఆ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి పతివాడ రాజేష్ వెల్లడించారు. నెల్లిమర్ల లో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో రాజేష్ మాట్లాడారు. నియోజకవర్గంలో జరిగిన సమావేశాలకు, కార్యక్రమాలకు తమ పార్టీ నాయకులకు ఎలాంటి సమాచారం ఇవ్వడం లేదని ఆయన ఆరోపించారు. పూసపాటిరేగలో ఆదివారం జరిగిన వ్యవసాయ మార్కెట్ కమిటీ నూతన పాలకవర్గ ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమానికి తమ పార్టీ నాయకులకు ఎలాంటి ఆహ్వానం లేకపోవడం విచారకరమని అన్నారు.కూ టమిలోని తెలుగుదేశం, జనసేన పార్టీల నాయకులు పొత్తు ధర్మాన్ని పాటించడం లేదని, పొత్తు ధర్మానికి విరుద్ధంగా వ్యవహరిస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. అలాగే పూసపాటిరేగ వ్యవసాయ కమిటీ పాలకవర్గంలో బిజెపి పార్టీకి ఒక డైరెక్టర్ పదవిని కేటాయించినట్లు ప్రకటించారని, ఎవరితో సంప్రదించి ఆ వ్యక్తికి పదవి కేటాయించారని రాజేష్ ప్రశ్నించారు. కూటమి పార్టీల మధ్య నెలకొన్న అవగాహన లోపాలపై ఎమ్మెల్యే లోకం నాగ మాధవికి వినతి పత్రం అందజేసినట్లు రాజేష్ వివరించారు.పతివాడ రాజేష్ తో పాటు నెల్లిమర్ల డెంకాడ భోగాపురం మండలాల అధ్యక్షులు మైపాడ ప్రసాద్, మణి వర్మ, దుక్క అప్పలరాజు, ఓబీసీ జిల్లా అధ్యక్షుడు దంతనాడ అప్పలాచారి, జిల్లా ఉపాధ్యక్షురాలు దోమ కామేశ్వరి, నడిపేన నారాయణమూర్తి, కొరటాన రాము తదితరులు పాల్గొన్నారు.

## సాయినగర్‌లో ఘనంగా కుంకుమ పూజలు

రామభద్రపురం, సెప్టెంబర్ 28, ప్రభాతవార్త



సాయినగర్‌లో కుంకుమ పూజలను ఘనంగా నిర్వహించారు. దుర్గా దేవి నవరాత్రుల మహోత్సవముల సందర్భంగా శుక్రవారం శ్రీ దుర్గామాతను శ్రీ మహాలక్ష్మి దేవి రూపంలో అలంకరించి, సామూహిక కుంకుమ పూజలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఉత్సవ కమిటీ సభ్యులు, విద్యాసాగర్ మాట్లాడుతూ గత 10 సంవత్సరాలుగా నిర్విరామంగా మా గ్రామ ప్రజల సహకారంతో శ్రీదేవి నవరాత్రి ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నట్లు చెప్పారు.ఈ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా దుర్గామాతను ఒక్కొక్క రోజు ఒక్కో అవతారంలో అందంగా అలంకరించి ప్రత్యేక పూజలను జరుపుతున్నట్లు చెప్పారు.ఈనెల 30వ తేదీన దుర్గా దేవి అమ్మవారి పేరు మీద అన్న ప్రసాద కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు తెలిపారు.ఈ కుంకుమ పూజలు, ఆలయ పురోహితులు, విశ్వరాచర్మ, పూజలు ఘనంగా నిర్వహించారు. రామభద్రపురం. చుటూ పక్క ప్రాంతాలకు చెందిన మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## అటవీ హక్కుల చట్టాన్ని పకడ్బందీగా అమలు చెయ్యాలి..

పాచిపెంట, సెప్టెంబర్ 28, ప్రభాతవార్త

ఏజెన్సీ గిరిజన గ్రామాల్లో పోడు సాగుచేసిన గిరిజనులందరికి పట్టాలు మంజూరు చేసి అటవీ హక్కు చట్టం అమలు చేయాలనిడిమాండ్ చేశారు. పాచిపెంట మండలంలో తంగలాం గరిసగుడ్డి, సతాబి ప్రాంతాల్లో సతాబి సర్పంచ్ శిల్పజన్ని రామయ్య మాట్లాడుతూ నేటికీ పూర్తిస్థాయిలో గిరిజనులకు అటవీ హక్కుల చట్టం అమలు చేయినందున ప్రభుత్వం నుండి వస్తున్న రాయితీలు గిరిజన రైతులకు అందడం లేదని ఆయన వాపోయారు. గిరిజనులు అన్ని విధాలుగా నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా పూర్తిస్థాయిలో పట్టాలు మంజూరు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు కోరాడ ఈశ్వరరావు, పలువురు గిరిజనులు పాల్గొన్నారు.

## ఘనంగా గుర్రం జాషువా జయంతి వేడుకలు..

శృంగవరపుకోట,సెప్టెంబర్28,ప్రభాతవార్త



ఎస్.కోటలోని బాపూజీ సేవా సంఘం ఆధ్వర్యంలో నవయుగ కవి గుర్రం జాషువా 131వ జయంతి వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమంలో ముఖ్యఅతిథిగా మాజీ వైస్ ఎంపిపి నానిగిరి రమణాజీ పాల్గొని ముందుగా జాషువా చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గుర్రం జాషువా సమాజంలో నెలకొన్న కులవివక్షత, మతతత్వం, మహిళల హక్కుల అణిచివేత, శ్రమదోపిడి తదితర దురాగతాలపై తన కవిత్వం ద్వారా వివరించారన్నారు.జియో వ్యవస్థాపకుడు బి.రామకృష్ణ మాట్లాడుతూ నేడు తెలుగు జాతి అస్తిత్వం,తెలుగు భాష కనుమరుగైందని అయినప్పటికీ తెలుగువారు స్పందించకపోవడం విచారకరమన్నారు.ఈకార్యక్రమంలో వార్డు సభ్యుడు చిప్పాడ శేషగిరిరావు, మెపాడ చిన్ని కృష్ణ,దొడ్డి సూర్యారావు, బొండా వెంకటరమణ,వసంత వెంకటరమణ, గనివాడ వల్లయ్య,బాలి రామకృష్ణ,బర్ల స్వామి నాయుడు పాల్గొన్నారు.

## గుజ్జంగివలసలో వైభవంగా మృత్యుంజయ పాసుపతహోమం



గుర్ల, సెప్టెంబర్28,ప్రభాతవార్త

మండలంలో దేవిసరన్ నవరాత్రి ఉత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి.ఆదివారం గుజ్జంగి వలస, గుర్ల తదితర గ్రామాలలో అమ్మ వారి పూజలను భక్తి శ్రద్ధలతో నిర్వహిస్తున్నారు గుజ్జంగి వలస గ్రామంలోని శ్రీరామ దర్బార్ ఆలయంలో ఏర్పాటు చేసిన దుర్గా దేవికి ప్రతి రోజు అమ్మ వారికి ఆయా అవతారం ప్రకారం అలంకరణ పూజలు హోమం కుంకుమ పూజలు నిరాటంకముగా నిర్వహిస్తున్నారు. వేద పండితులు మోహనరావు శర్మ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నారు ఆదివారం ఎడవరోజు మహా చండీ అవతారంలో అమ్మ వారికి పూజలు నిర్వహించడం తో పాటు మృత్యుంజయ పాసు పత హోమాన్ని వైభవంగా నిర్వహించడం జరిగింది. ప్రతీ రోజూ సాయంత్రం, ఉదయం అమ్మ వారికీ సామూహిక కుంకుమ పూజలు చేయించి అమ్మ వారి అవతార విశేషాలు మృత్యుంజయ పాసు పత హోమం యొక్క విశిష్టను తెలియ జేస్తున్నారు.అనంతరం ప్రసాద పంపిణీ కార్యక్రమం చేశారు.ఆలయ ధర్మ కర్త చిన్నం నాయుడు దంపతులు భక్తులు పాల్గొన్నారు.



## మండల తెదేపా అధ్యక్షునిగా పాత్రుడు

కొమరాడ,సెప్టెంబర్,28,ప్రభాతవార్త:

కొమరాడ మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షునిగా మరోమారు ఎస్ ఉదయ్ శేఖర్ పాత్రుడను నియమించినట్లు కురుపాం ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ తోయక జగదీశ్వరి ఒక ప్రకటనలో తెలిపారు. ఇటీవల తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు కేంద్ర కార్యాలయం నిర్వహించిన ఐవిఆర్ఎస్ లో మండల కార్యకర్తలు అధిక శాతంలో ప్రస్తుత కన్వీనర్ ఉదయ శేఖర్ పాత్రుడుని కొనసాగించాలన్న నిర్ణయం మేరకు పాత్రుడును మండల కన్వీనర్ గా ఎంపిక చేయడం జరిగిందన్నారు.

## ప్రకటిత విద్యుత్ కోతలతో అవస్థలు పడుతున్న ప్రజానీకం

గరివిడి సెప్టెంబర్,28 ప్రభాతవార్త

అప్రకటిత విద్యుత్ కోతలు తో ప్రజానీకం ఇబ్బందులు పడుతోంది. గ్రీష్మం లో విద్యుత్ కోతలు విధించే అధికారులు, వర్షాకాలం లోను విద్యుత్ కోతలు విధిస్తుండటం తో ప్రజానీకం విద్యుత్ అధికారులు తీరుని గర్హిస్తున్నారు. ఓ పక్క దోమలు, మరో పక్క ఉక్క పోత ఆపై విద్యుత్ కోతలు వలన ప్రభుత్వాన్ని ప్రజలు నిందిస్తున్నారు. వేళా పాల లేని కోతలకు విరామం ప్రకటించి, నిరంతర నాణ్యమైన విద్యుత్ సరఫరా చేయాలని అధికారులకు ప్రజానీకం మొర పెట్టుకుంటోంది.



## తెట్టంగిలో యూరియా కోసం బారులు తీరిన రైతులు

గుర్ల, సెప్టెంబర్ 28, ప్రభాతవార్త

మండలంలో తెట్టంగి గ్రామంలో ఆదివారం ఉదయం యూరియా పంపిణీ చేయడం జరుగుతుందని సమాచారం తెలుసుకొని రైతులు బారులు తీరారు. పోలయ వలస తెట్టంగి గ్రామాలకు యూరియా సరఫరా అవుతుందని తెలుసుకుని రైతులు తెల్లవారేసరికి రైతుసేవా కేంద్రానికి చేరుకున్నారు.500 యూరియా బస్తాలు పంపిణీకి సిద్ధంగా ఉండడంతో రైతులు విడిపించుకునేందుకు తమ వన్ బి, ఆధార్ కార్డ్ తేవాలని అధికారులు నిర్ణయించడంతో అది పట్టుకున క్యూలైన్లలో నిలబడ్డారు.వచ్చినవి 500 బస్తాలు అయితే రైతులు ఎక్కువగా రావడంతో పోలీసులు, రెవెన్యూ అధికారులు బందోబస్తు మధ్య పంపిణీ చేశారు.400 మంది రైతులు యూరియా బస్తాలు వినిపించుకున్నారు.మిగిలిన వారు అందకపోవడంతో నిరాశతో వెనుతిరిగారు.సకాలంలో యూరియా అందక రైతులుకు అవస్థలు తప్పడం లేదు.దీంతో రైతులు ఎక్కడ యూరియా పంపిణీ చేసిన అధిక సంఖ్యలో వెళ్లడంతో అధికారులు తలలు పట్టుకుంటున్నారు.

## కేర్ లెస్ గా ఆర్.టీ.సీ.ఎంక్వయిరీ : ప్రయాణికులు

### తూతూ మంత్రంగా ఫోన్ సమాచారం-అసహనం వ్యకం చేస్తున్న పాసింజేర్స్

### -బస్సులలో క్లారిటీ లేని ప్రయాణం-డోంట్ కేర్‌గా ఆర్.టీ.సీ.ఎంప్లాయిస్

సాలూరు, సెప్టెంబర్ 28, ప్రభాతవార్త




సాలూరు పట్టణ ఆర్టీసీ కాంప్లెక్స్ సమాచారం కేంద్రంలో పరిస్థితి ఏందంటే "తెలియదు గుర్తులేదు మర్చిపోయా" అనే సినిమా డైలాగ్ గుర్తుకు వస్తుందని ప్రయాణికులు ఆరోపిస్తున్నారు. రోజూ ఆర్టీసీ బస్సులలో ప్రయాణించే పాసింజర్స్ కు ఈ అనుభవం సర్వసాదరణం అనే టాక్ వినిపిస్తుంది. అంతే కాకుండా అమ్మిచిన్నది కమ్మిపెద్దది లా అక్కడ సమాచార బోర్డు ఉంటుంది కాని అందులో సమాచారం మాత్రం ఉండదని పబ్లిక్‌గా పబ్లిక్ విమర్శలు చేస్తున్నారు. ఇది ఇలాఉంచితే ప్రయాణికులలో ఇంకో వాదనకూడ ఉంది ఎంతో ఆత్రుతగా తమ ప్రయాణం కోసం వెళ్ళే బస్ టైం గురించి ఫోన్ చేసిన ఎంక్వయిరీ బూత్‌లో అప్పుడప్పుడు పనిచేస్తుందని బూతులు తిడుతున్నారు. పాసింజర్స్‌ను ఆర్టీసీ ఎంప్లాయిస్ గాని అధికారులు కానీ కేర్ లేస్‌గా చూడకుండ తమడ్యూటీ బాధ్యతగా చేసి ప్రయాణికుల బస్ టైం కరెక్ట్‌గా తెలియపరిస్తే అదే పదివేలు అని అందరూ కోరుతున్నారు.

## డిజిటల్ బుక్ ఆవిష్కరించిన మాజీ ఎమ్మెల్యే బొత్స అప్పలనరసయ్య



గజపతినగరం సెప్టెంబర్ 28 ప్రభాతవార్త

స్థానిక వైఎస్ఆర్సిపి పార్టీ కార్యాలయంలో మాజీ ఎమ్మెల్యే బొత్స నియోజకవర్గంలోని నాయకులతో కలిసి డిజిటల్ బుక్ ను ఆదివారం ఆవిష్కరించారు. మాజీ ఎమ్మెల్యే బొత్స మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి, వైఎస్ఆర్సిపి వ్యవస్థాపక అధ్యక్షుడు జగన్మోహన్ రెడ్డి ఈనెల 24వ తేదీన తాడేపల్లి పార్టీ కార్యాలయంలో డిజిటల్ బుక్ ను ఆవిష్కరించారని అన్నారు.వైకాపా కార్యకర్తలకు అన్యాయం జరిగిన, వారిపై అక్రమ అరెస్టులు జరిగిన వాటిని నమోదు చేయడం కోసమే డిజిటల్ బుక్ ప్రారంభించడం జరిగిందని బొత్స అన్నారు. కార్యకర్త తమకు అధికారుల నుంచి అయినా, ప్రతిపక్ష పార్టీల కార్యకర్తలు, నాయకుల నుంచైనా అన్యాయం జరిగితే డిజిటల్ బుక్ లో నమోదు చేసుకోవాలని, వైసిపి అధికారంలోకి వచ్చిన తర్వాత అటువంటి వారిపై తప్పనిసరిగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని బొత్స అన్నారు.క్యూఆర్ కోడ్ ఆధారంగా కార్యకర్తలు తమకు జరిగిన అన్యాయాన్ని డిజిటల్ బుక్‌లో నమోదు చేసుకోవచ్చని బొత్స అన్నారు.పార్టీ జిల్లా కార్యాలయాల్లో, నియోజకవర్గ స్థాయిలో, మండల స్థాయిలో డిజిటల్ బుక్ ఆవిష్కరణలపై కార్యక్రమాలు చేపడుతున్నామని ఆయన అన్నారు.ఈ కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున ప్రజల్లోకి తీసుకువెళ్తున్నామని అన్నారు. అక్టోబర్‌లో గ్రామస్థాయిలో 8 రకాలైన కమిటీలు వేస్తున్నామని తద్వారా కార్యకర్తలకు పెద్దపీట వేసి సముచిత స్థానం కల్పించడం జరుగుతుందని బొత్స అన్నారు. పార్టీ అధినేత జగన్ ఆదేశానుసారం ఏ ఎన్నికలు వచ్చినా పార్టీ క్యాడర్ సిద్ధంగా ఉండేందుకు డిసెంబర్ 15 లోపు కమిటీలు వేస్తున్నామని ఆయన అన్నారు. కమిటీలకు సంబంధించి ఐడి కార్డులను సంక్రాంతి లోపు అందజేయడం జరుగుతుందని ఆయన అన్నారు. కార్యకర్తలకు తగిన గుర్తింపు ఇవ్వడమే అధినేత జగన్ లక్ష్యమని బొత్స అన్నారు. కూటమి ప్రభుత్వం ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలను గడిచిన శాసనసభ వర్షాకాలం సమావేశాలలో అమలు జరపకుండానే అమలు జరిపామని చెప్పడం దారుణమని ఆయన అన్నారు.ప్రభుత్వం ఏర్పడిన తర్వాత 16 నెలల కాలంలో కొత్తగా ఒక్క పెన్షన్ కూడా ఇవ్వలేదని , వైకాపా ప్రభుత్వ హయాంలో ప్రతి ఆరు నెలలకు ఒకసారి కొత్త పెన్షన్లు ఇచ్చే వాళ్ళమని బొత్స గుర్తు చేశారు.సూపర్ సిక్స్ – సూపర్ సెవెన్ అని హామీలు ఇచ్చిన ఈ ప్రభుత్వం రైతన్నకు అరకొరగా అన్నదాత సుఖీభవ పథకాన్ని అమలు చేసిందని, పంటలకు గిట్టుబాటు ధర లేక, సరైన సమయానికి ఎరువులు అందక రైతన్నలు ఎన్నో ఇబ్బందులు పడ్డారని ఆయన అన్నారు. జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు జైహింద్ కుమార్ ,జడ్పిటిసి గార తవుడు, మండల నాయకులు మండల సురేష్, కరణం ఆదినారాయణ ,బెల్లాన త్రినాధరావు, మండల పార్టీ అధ్యక్షులు బూడి వెంకట్రావు నియోజకవర్గ పరిధిలో గల వివిధ మండలాల ఎంపీపీలు, జడ్పీటీసీలు, ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## లే అవుట్లకు అనుమతులు ఉన్నాయా?

మక్కువ సెప్టెంబర్ 28 ప్రభాతవార్త


మండలంలోని కాశీపట్నం పంచాయతీ మునక్కాయ వలస గ్రామ రెవెన్యూ పరిధిలో చినబోగిలి ప్రధాన రహదారికి ఆనుకొని రియల్టర్లు వ్యవసాయ భూములలో వెంచర్లు వేశారు. గ్రామపంచాయతీ నుండి భూమికి బదలాయింపుకు అనుమతులు ఉన్నాయా లేదా అనేది పలు ప్రశ్నలకు తలెత్తుతున్నాయి. అలాగే వెంచర్లలో ప్రభుత్వ ఇనాం భూములు ఉన్నాయన్న ఆరోపణలు బహిరంగంగా వినిపిస్తున్నాయి. ఇప్పటికైనా వెంచర్లపై అధికారులు విచారణ జరిపితే నిజాలు బయటపడే అవకాశాలు ఉన్నాయని పలువురు అభిప్రాయపడుతున్నారు.

## ప్రభుత్వ ఉద్యోగాలు సాధించిన అభ్యర్థులకు చేయూత సంస్థ అభినందనలు

లక్కవరపు కోట, సెప్టెంబర్ 28 ప్రభాతవార్త



మండలంలోని ఎల్ కోట తలారి గ్రామం నుంచి ఈ మధ్య జరిగిన కానిస్టేబుల్ ఉద్యోగాలలో అలాగే డి ఎస్ సి ఉద్యోగాలలో విజయం సాధించిన తలారి గ్రామానికి చెందిన ముమ్మనప్రసాద్ అలాగే ముమ్మన గోవింద్( కాన్స్టేబుల్స్ )లతో పాటు జిల్లా లో సోషల్ విభాగం లో ప్రధమ ర్యాంకు సాధించిన కొట్యాడ గ్రామ వాసి మాంచెర్ల శ్రీ కాంత్ ని తలారి చేయూత స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలోఏపీ టి ఎఫ్ రాష్ట్ర గౌరవధ్యక్షులు ఏ సదాశివరావు చేయూత సంస్థ అధ్యక్షులు సేనాపతి అప్పారావు కార్యదర్శి గుమ్మడి శ్రీని వాసరావు ఇతర సభ్యులు అధివారం ఘనంగా సత్కరించారు ఈ ఉద్యోగాలకు ఎంపిక అయిన అభ్యర్థులు చాలా పేదవారు కావడం కృషి చేస్తే సాదించలేనిది ఏది లేదు అనే నిజాన్ని వీరు కష్టపడి ఉద్యోగాలు సాధించడం ద్వారా నిరూపించి నిరుద్యోగ యువతకు విద్యార్థులకు ఆదర్శంగా నిలిచారు అని ఈ కార్యక్రమం లో పాల్గొన్న వ్యక్తులు అన్నారు ఇటువంటి వంటి సన్మానాలు చేయడం ద్వారా యువతలో మంచి బావన కలిగి తాము కూడా సాధించి ఇటువంటి గౌరవం పొందాలి అనే తపన పుడుతుంది అని అందుకే ఇటువంటి కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు కార్యదర్శి గుమ్మడి శ్రీని వాసరావు తెలిపారు ఈ కార్యక్రమం లో మండల ఏ పి టి ఎఫ్ నాయకులు పెంటపల్లి వాసు గ్రామ సర్పంచ్ గుమ్మడి ప్రసాద్ సంస్థ సభ్యులు పాల్గొన్నారు.



## వరల్డ్ రాబీస్ డే దినోత్సవ ర్యాలీ

కొత్తవలస, సెప్టెంబర్ 28 ప్రభాతవార్త

రాబిష్ ప్రాణాంతకామైన వ్యాధి అని వియ్యంపేట వైద్యాధికారి డా.సింహాద్రి నాయుడు అన్నారు. ఆదివారమ్ వియ్యంపేటలో సిబ్బంది ఎం. ఎల్.హెచ్.పి.లు, ఏ.ఎన్. ఎమ్స్. ఆశ వర్కర్స్ ప్రపంచ రాబీస్ దినోత్సవ అవగాహన ర్యాలీ నిర్వహించిరు. అయేనా మాట్లాడుతూ ప్రతి సంవత్సరం సెప్టెంబర్ 28న లూయిస్ పాశ్చర్ వర్ధంతి సందర్భంగా రాబీస్ దినోత్సవమ్ జరుపుకుంటారు.రాబీస్ ప్రాణాంతకమైన, నివారించగల వైరల్ వ్యాధి అని, రాబీస్ ప్రధానంగా కేంద్ర నాడి వ్యవస్థను ప్రభావితం చేస్తుందిని.లక్షణాలు ప్రారంభయ్యే ముందు వైద్య సహాయం అందకపోతే మెదడు వ్యాధి మరియు మరణానికి దారి తీస్తుందిని, ఈ థీమ్ నివారణ, నియంత్రణ, నిర్మూలన కోసం వ్యక్తులు, సమాజం కలిసి పనిచేయాలని, నిజమైన మార్పును తీసుకురావాలని పిలుపు నిస్తు... హెల్త్ అసిస్టెంట్ సత్యారావు రాబీస్ వ్యాధి పై అవగాహన కల్పించారు. సిబ్బంది, ఎం.ఎల్.హెచ్.పి.లు, ఏ.ఎన్.ఎమ్స్,ఆశ వర్కర్స్ పాల్గొన్నారు.

## సుపరిపాలనలో చంద్రబాబుతోనే సాధ్యం : మండల టీడీపీ అధ్యక్షుడు కరణం విజయభాస్కరరావు

రామభద్రపురం, సెప్టెంబర్ 28 ప్రభాతవార్త



రాష్ట్రంలో సుపరిపాలన ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు తోనే సాధ్యమని మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కరణం విజయ భాస్కరరావు అన్నారు. ఇట్లా మామిడిపల్లి గ్రామంలో ఆదివారం ఆయన విలేఖర్లతో మాట్లాడారు. గత అసెంబ్లీ ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను నెరవేర్చి ప్రజల మనసుల్లో బాబు ఎనలేని స్థానం సంపాదించారన్నారు. రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడమే ధ్యేయంగా పనిచేస్తున్న చంద్రబాబుకు ప్రతీ ఒక్కరూ మద్దతు తెలపాలన్నారు. ఎన్నో ఏళ్ళుగా ఉపాధ్యాయ పోస్టుల కోసం ఎదురుచూస్తున్న వారి కలలను నెరవేర్చిన ఘనత ఈ కూటమి ప్రభుత్వానికే దక్కుతుందని అన్నారు. రాష్ట్రం ఆర్థికంగా ఇబ్బందుల్లో ఉన్నప్పటికీ తల్లికి వందనం, అన్నదాతా సుఖీభవ, మహిళలకు ఉచిత బస్సు, డీఎస్సీ నోటిఫికేషన్ ద్వారా ఉపాధ్యాయ పోస్టుల భర్తీ, దీపం పథకం కింద నగదు బదిలీ చేశారని అన్నారు. అంతే కాకుండా అసెంబ్లీ సమావేశాల్లో ఎమ్మెల్యే బేబీనాయన పని తీరుకు 4వ స్థానం పొందడం ప్రజలంతా హర్షం వ్యక్తం చేస్తున్నారన్నారు. తెలుగుదేశం కార్యకర్త పోలినాయుడు కూడా పాల్గొన్నారు.

29-09pg10exHMNWJQEBPRCKLT.qxd OK OK:29-09pg10exHMNWJQEBPRCKLT.qxd 1/1/02 8:47 AM Page 1






Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 1 -187, Kushalpuram, Srikakulam Dist. PIN: 532005 Ph. 270684, 271144, 9848387562 Fax : 08942–271146, RNI No. AP TEL/2004/13708 Editor :*Damerla Sai Baba *Responsible for selection of News under the PRB Act. Regd.: No.J/RNP/VM111 Air Surcharge: Delhi : 40 Ps.

Main tab page 7_2_Main tab page 7_2.qxd 9/28/2025 11:16 PM Page 1






# పాలనలో విఫలమైన కూటమి ప్రభుత్వం



**చోడవరం, సెప్టెంబర్ 28, ప్రభాతవార్త**

రాష్ట్రంలో అధికారం చేపట్టిన కూటమి ప్రభుత్వం ఏడాదిన్నర పాలనాల్లోనే విఫలమైందనీ, ప్రజాసమీక్షలు గాలికి వదిలిపెట్టిందని మాజీ మంత్రి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అనకాపల్లి జిల్లా అధ్యక్షులు చోడవరం నియోజకవర్గం ఇంచార్జ్ గుడివాడ అమర్నాథ్ ఆదివారం చోడవరం పార్టీ కార్యాలయం జరిగిన డిజిటల్ బుక్, క్యూఆర్ కోడ్ ఆవిష్కరణ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ముఖ్యంగా రహదారులు రవాణా సౌకర్యాలు మెరుగుపరచడంలో నూ, పరదర్శకత పాలన అందించడంలోనూ చంద్రబాబు ఆధ్వర్యంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ముఖ్యంగా ఉమ్మడి విశాఖ జిల్లాలో ప్రధాన సమస్యగా ఉన్న బిఎన్ రోడ్డు నిర్మాణం, కూలిపోయిన బ్రిడ్జిలు పునర్నిర్మాణం వంటి అత్యవసర ప్రజా ఉపయోగ కార్యక్రమాలను గాలికి వదిలిపెట్టడంతో మనుషుల ప్రాణాలతో చెలగటం వాడుతున్నారని విమర్శించారు. కార్యక్రమంలో చోడవరం ఎంపీపీ గాడి కాసులమ్మ, జడ్పిటిసి ఎం శ్రీకాంత్, బుచ్చయ్యపేట జడ్పిటిసి దొండా రాంబాబు, అరకు పాడేరు పరిశీలకుడు ఏడువాక సత్యరావు, మండల పార్టీ నాయకులు పల్లా నర్సింగరావు, బి సూర్యనారాయణ, చందు రాంబాబు, దొండ నారాయణమూర్తి, డివిఆర్, సిమ్మి నాయుడు, జిల్లా యూత్ ప్రెసిడెంట్ పుల్లేటి వెంకటేష్, పట్టణ అధ్యక్షుడు దేవరపల్లి వీర వెంకట సత్యనారాయణ సత్య, మండల యూత్ ప్రెసిడెంట్ పల్లా ధనాజీ, టౌన్ యూత్ ప్రెసిడెంట్ గూనురు రాజు, బొడ్డు శ్రీరామమూర్తి, ఒరుగంటి నెహ్రూ, కందర్ప శంకర్, నాయకులు పాల్గొన్నారు.

## మెగాస్టార్ చిరంజీవి గురించి ఆలోచించి మాట్లాడాలి

### - పేట నియోజకవర్గం ఇంచార్జ్ గెడ్డం బుజ్జి

**పాయకరావుపేట, సెప్టెంబర్ 28, ప్రభాతవార్త**



ప్రముఖ చలనచిత్ర నటులు, మెగాస్టార్ చిరంజీవి గురించి మాట్లాడేటప్పుడు ఆలోచించి మాట్లాడాలని చిరంజీవి వీరాభిమాని, జనసేన పార్టీ నియోజకవర్గ ఇంఛార్జి గెడ్డం బుజ్జి హితవు పలికారు. ఈ మేరకు ఆదివారం ఆయన మీడియాకు ఒక పత్రికా ప్రకటన విడుదల చేశారు. ఇటీవల జరిగిన అసెంబ్లీ సమావేశాల్లో సినీ నటులు, హిందూపురం ఎమ్మెల్యే బాలకృష్ణ చిరంజీవిని విమర్శించిన విషయమై తీవ్ర మనస్థాపానికి గురైన కొంతమంది మెగా అభిమానులు ఆ విషయం తన దృష్టికి తీసుకొచ్చిన మీదట దీనిపై బుజ్జి తీవ్రంగా స్పందించారు. బాలకృష్ణ ఏ ఉద్దేశంతో మాట్లాడారనేది తనకు తెలీదన్నారు. అయితే చిరంజీవి గురించి ఎవరు మాట్లాడినా కొంచెం ఆలోచించి మాట్లాడాలని సున్నితంగా అభ్యర్థించారు. చిరంజీవి భోళా శంకరుడులాంటి మంచి మనిషని, నలుగురికి సాయం చేసేవారే తప్ప ఎవరినీ పన్నెత్తి మాట అనే వ్యక్తి కాదన్నారు. చిరంజీవి ప్రస్తుతం రాజకీయాల్లో కూడా లేరన్న విషయాన్ని గుర్తు చేస్తూ ఆయన అలాంటి వ్యక్తిని విమర్శించి మా మెగాఅభిమానుల మనసు గాయపరచవద్దని జనసేనపార్టీ సీనియర్ నేత గెడ్డం బుజ్జి విజ్ఞప్తి చేశారు.

## మేము గర్వపడుతున్నాము: టిడిపినేత కురం దాసు

**నక్కపల్లి, ప్రభాతవార్త**



గ్రామంలో పుట్టి ఉన్నత చదువులు చదువుకొని ప్రభుత్వ ఉద్యోగాలు పొంది గ్రామం యొక్క ప్రతిష్టతను నిలబెట్టినందుకు ఎంతో గర్వంగా ఉందని, భవిష్యత్తు కాలంలో గ్రామ అభివృద్ధిలో కీలకపాత్ర పోషించాలని మాజీ సర్పంచ్, టిడిపి నాయకులు కురం దాసు శ్రీనివాసరావు పిలుపునిచ్చారు. ఎస్ .రాయవరం మండలం గుర్రాజుపేట గ్రామంలో మాజీ సర్పంచ్ కురందాసు శ్రీనివాసు ఆధ్వర్యంలో గ్రామంలో ఈ మధ్యకాలంలో మండలంలోని గుర్రాజుపేట గ్రామంలో ప్రభుత్వ ఉద్యోగం పొందిన 14 మందికి గ్రామస్తులు సమక్షంలో అభినందిస్తూ ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా శ్రీను మాట్లాడుతూ ఒకేసారి 14 మంది ప్రభుత్వ ఉద్యోగులుగా ఉద్యోగం పొందడం ఎంతో ఆనందంగా ఉందని, వీరిని నిస్ఫూర్తిగా తీసుకొని భవిష్యత్తు కాలంలో అనేక మంది ప్రభుత్వ ఉద్యోగాల్లో రాణించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సాగి రామరాజు, విశ్రాంతి ప్రధానోపాధ్యాయులు ధర్మారావు, ప్రస్తుతం ప్రధానోపాధ్యాయులు అప్పారావు ,కొండయ్య ,సింహాచలం ,రాజా రమేష్, ఈగలతాతారావు, గొంప బుజ్జి,గొంప నాగేశ్వరరావు, స్కూల్ కమిటీ చైర్మన్ కొర్ని శ్రీను ,కొర్ని బంగారు కాసు, మామిడి నాగేష్, కొర్ని రాజు, కుర్రం దాసు వెంకటేష్, గొంప చిన్న సత్తిబాబు కురందాసు సూరిబాబు, నంబారు వెంకటరమణ, గొంపనాగరాజు, మామిడి సత్యనారాయణ, కొలుకులూరి సత్యనారాయణ రాజు ,దాట్ల వర్మ రాజు ,మనసా రాజులు, మనసా సత్యనారాయణ, గుత్తిర్తి పాండురంగ, ఈగల వెంకటరమణ, కుందేటి రమణ, అండిబోయిన నాగరాజు, కొర్ని తాతబ్బాయి, చొప్ప నూకరాజు లు పాల్గొని ఘనంగా వారిని అభినందించారు భవిష్యత్తు కాలంలో గ్రామానికి మరింతగా పేరు తీసుకురావాలని ఆశీర్వదించారు.

## ఎస్పీ బాలసుబ్రమణ్యం ఐదవ వర్ధంతి

**ఎలమంచిలి, సెప్టెంబర్ 28, ప్రభాతవార్త**



పట్టణంలోని గుర్రప్ప కళ్యాణమండపంలో ఎస్పీ బాలసుబ్రమణ్యం ఐదవ వర్ధంతి సందర్భంగా సంగీత కచేరి నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు మాజీ ఎంపీ పప్పల చలపతిరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పప్పల చలపతిరావు మాట్లాడుతూ స్వర్గీయ బాలసుబ్రమణ్యం తెలుగు పాటలను దేశం నలుమూలల కీర్తించిన మహా గాయకుడని అన్నారు. అటువంటి వారిని స్మరించుకోవడం గొప్ప విషయం అని అన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన పట్టణ పార్టీ అధ్యక్షుడు బొద్దపు శ్రీనివాసరావు, తెలుగుదేశం పార్టీ పట్టణ పార్టీ అధ్యక్షులు గొర్లె నానాజీ, కరణం రవికుమార్, కోటి బాబు, గుర్రాల రాము, ఎస్పీ బాలసుబ్రమణ్యం వ్యవస్థాపక అధ్యక్షులు ఎం రామారావు, సంగీత గాయకులు, అభిమానులు, పాల్గొన్నారు.

## అమ్మవారికి సారే ఊరేగింపు.!

**నక్కపల్లి, ప్రభాతవార్త**



దుర్గాదేవి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా నక్కపల్లి వారపు సంత వద్ద ఉన్న అమ్మవారికి పెద్ద ఎత్తున సారే ఊరేగింపు సారీ ఆదివారం ఉదయం నిర్వహించారు. నక్కపల్లి కి చెందిన బోడ్డ రంగబాబు, లక్ష్మి దంపతులు కుటుంబంతో కలిసి ఆలయానికి చేరుకొని పూజలు నిర్వహించారు. ఆలయ నిర్వాహకులు అల్లాడ సత్యనారాయణ పూజలు నిర్వహించి అమ్మవారిని అలంకరించారు. పెద్ద ఎత్తున భక్తులు తరలివచ్చారు.

## 15వ రోజుకు చేరిన బల్క్ డ్రగ్స్ వ్యతిరేక ఉద్యమం.!

**నక్కపల్లి, ప్రభాతవార్త**



పాయకరావుపేట నియోజకవర్గం నక్కపల్లి మండలం రాజయ్యపేట లో బల్క్ డ్రగ్ పార్క్ వద్దని మత్స్య కారులు చేస్తున్నా నిరసన దీక్ష 15వ రోజు కు చేరుకుంది. ప్లే కార్డులు పట్టుకొని నిరసన తెలిపారు. ఈ నిరసన దీక్షలో రాష్ట్ర కాపు కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ వీసం రామకృష్ణ, జడ్పిటిసి గోసల కాసులమ్మ గొర్ల గోవిందు రాజయ్య పేటకు చెందిన పలు రాజకీయ పక్షాలు నాయకులు ఉన్నారు.

## దుర్గాదేవి అమ్మవారిని దర్శించుకున్న ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్..

**ఎలమంచిలి, సెప్టెంబర్ 28, ప్రభాతవార్త**



నియోజకవర్గ అచ్యుతాపురం మండలం అందాలపల్లి హరిపాలెం గ్రామంలో దసరా శరన్నవరాత్రుల మహోత్సవంలో భాగంగా అమ్మవారిని దర్శించుకున్న ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సుందరపు విజయకుమార్ అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అర్చకులు, ఆలయ కమిటీ సభ్యులు అమ్మవారి తీర్థప్రసాదాలను అందజేశారు. కార్యక్రమంలో కూటమి నాయకులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి..

**ఎలమంచిలి, సెప్టెంబర్ 28, ప్రభాతవార్త**



మండలంలోని పులపర్తి జంక్షన్ వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి చెందినట్లు ఎస్సై సావిత్రి తెలిపారు. ఎస్సై సావిత్రి తెలిపిన వివరాలు ప్రకారం ఆదివారం మధ్యాహ్నం పులపర్తి గ్రామానికి చెందిన పులి మల్లికార్జున్ పులపర్తి జంక్షన్ వద్ద రోడ్డు దాటుతుండగా అనకాపల్లి నుండి తుని వైపు వెళుతున్న మోటార్ సైకిల్ మల్లికార్జున ఢీ కొట్టి డివైడర్ను ఢీకొట్టడంతో మల్లికార్జున కు కాలు విరిగిపోగా, మోటార్ సైకిల్ నడుపుతున్న వ్యక్తి రఘురామరెడ్డి (31) అక్కడికక్కడే మృతి చెందినట్లు తెలిపారు. మృతి చెందిన వ్యక్తి ఇండియన్ నేవీ లోని పనిచేస్తున్నట్లుగా గుర్తించారు. ఈ ప్రమాదంపై మల్లికార్జున్ అన్నయ్య సన్యాసినాయుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఎస్సై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## కేంద్రం తగ్గించిన జిఎస్టీపై అవగాహన కలిగి ఉండాలి

### - తహశీల్దారు ఎస్ఏ మహేశ్వరరావు

**పాయకరావుపేట సెప్టెంబర్ 28 ప్రభాతవార్త**



పేద బడుగు బలహీన వర్గాల ఆర్థిక స్థితిగతులను దృష్టిలో పెట్టుకుని కేంద్ర ప్రభుత్వం ఇటీవల భారీగా తగ్గించిన వినియోగ వస్తువులపై అమ్మకపు పన్ను (జిఎస్టీ) తగ్గింపుపై ప్రజలు పూర్తి అవగాహన కలిగి ఉండాలని తహశీల్దారు శివకోటి ఆది మహేశ్వరరావు విజ్ఞప్తి చేశారు. తగ్గిన జిఎస్టిపై అవగాహన కార్యక్రమంలో భాగంగా మండల పరిషత్ సిబ్బందితో కలిసి పట్టణంలోని దుర్గ నగర్ కాలనీలో పర్యటించిన ఆయన కాలనీ వాసుల సమక్షంలో జీఎస్టీ కరపత్రాలను ప్రదర్శించారు. ఈ సందర్బంగా తహశీల్దారు మహేశ్వరరావు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఇటీవల వివిధ రకాల వస్తువులు సహా గృహోపకరణాలపై భారీగా తగ్గించిన జిఎస్టీ వివరాలపై పూర్తి అవగాహన కలిగి ఉండాలన్నారు. కార్యక్రమంలో ఎంపిడిఓ పి.విజయలక్ష్మి, డిప్యూటీ ఎంపీడీవో కుంచే డేవిడ్, పిఎల్ పురం, మంగవరం, కందిపూడి పంచాయతీ కార్యదర్శులు లగుడు అప్పల శివరామమ్, చిట్టూరి కొండారావు, ఆరుగుల గంగాధర్ సహా సచివాలయ సిబ్బది పాల్గొన్నారు.

## ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో లలిత సహస్రనామ పారాయణం

**ఎలమంచిలి, సెప్టెంబర్ 28, ప్రభాతవార్త**



పట్టణంలో ఆర్యవైశ్య సంఘం, వాసవి క్లబ్ ఆధ్వర్యంలో వాసవి మాత ఆలయంలో జరుగుతున్న దసరా నవరాత్రుల ఉత్సవాలలో భాగంగా ఆదివారం ఏడవ రోజు అమ్మవారు శాకాంబరి దేవి రూపంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారి దేవాలయంలో వాసవి మహిళలచే దేవాలయ ప్రాంగణంలో లలిత సహస్రనామ పారాయణం పంచామృత అభిషేకములు ధూపదీప నైవేద్యములు ప్రసాద వితరణ చేశారు. సాయంత్రం విశాఖపట్నం కి చెందిన సిహెచ్ సాయి శ్రావణి, కే బలరాం ,పి సత్య వర్ధన్ భరతనాట్యం కార్యక్రమం నిర్వహించారు .ఈ సందర్భంగా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు బండారు సత్య బంగారు శెట్టి మాట్లాడుతూ దసరా ఉత్సవాలలో భాగంగా ప్రతిరోజు అమ్మవారికి ప్రత్యేక అలంకరణ ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## అక్టోబర్ 8 నుండి జాతీయ టెన్నికోయిట్ పోటీలు

**అనకాపల్లి సెప్టెంబరు 28, ప్రభాతవార్త**



49వ జాతీయ సీనియర్ స్త్రీ,పురుషుల టెన్నికోయిట్ పోటీలు అక్టోబర్ 8 నుండి 12వ తేదీ వరకు ఉత్తర ప్రదేశ్, నోయిడా ఢిల్లీకి సమీపంలో నోయిడా యూనివర్సిటీలో నిర్వహించడం జరుగుతుందని జాతీయ టెన్ని కోయిట్ అసోసియేషన్ టెక్నికల్ కమిటీ చైర్మన్ కే ఎన్ వి సత్యనారాయణ తెలిపారు. ఈ పోటీలలో భారతదేశం నలుమూలల నుండి 24 రాష్ట్రాల స్త్రీ పురుషుల జట్లు పాల్గొంటారని ఆ పోటీలను ఉత్తర ప్రదేశ్ రాష్ట్ర టెన్నికోయిట్ అసోసియేషన్ నిర్వహించడం జరుగుతుందని కేఎన్ వి సత్యనారాయణ తెలియజేశారు, జాతీయ పోటీల్లో పాల్గొనే క్రీడాకారుల ఆధార్ కార్డ్, 4 పాస్పోర్ట్ సైజ్ ఫోటోలు, వారి నివాస ధ్రువపత్రం విడిగా ఆన్లైన్ చేసిన వారికి మాత్రమే ఈ పోటీల్లో పాల్గొనే అవకాశం ఉంటుందని సత్యనారాయణ తెలియజేశారు. పై జాతీయ పోటీల్లో పాల్గొనే ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర స్త్రీ, పురుషుల జట్లకు శిక్షణ శిబిరాలు స్త్రీలకు విజయనగరం జిల్లా చీపురుపల్లి లోను కోచ్ శశి (రామారావు) శిక్షణలో మరియు పురుషులకు కాకినాడ జిల్లా మండపేట లోను కోచ్ కే రమేష్ గారు శిక్షణలో నిర్వహింపబడతాయని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర టెన్నికోయిట్ అసోసియేషన్ అధ్యక్షులు పి రవీంద్రనాథ్, ప్రధాన కార్యదర్శి కే ఎన్ వి సత్యనారాయణ తెలియజేశారు

## బోనాల జాతరకు తరలివచ్చిన భక్తులు

**నక్కపల్లి, సెప్టెంబరు 28, ప్రభాతవార్త**





మండలంలోని ఉపమాక గ్రామంలో శరన్నవరాత్రి మహోత్సవాల్లో భాగంగా దుర్గా భవానీ పీఠం ఆధ్వర్యంలో బోనాల జాతర కన్నులపండువగా సాగింది. వందల సంఖ్యలో భవానీ దీ క్షాపరులు, మహిళా భక్తులు తరలివచ్చారు. మహిళలు తమ శిరస్సుపై నైవేద్యాలతో నిండిన అమ్మవారి బోనాలను శిరస్సుపై ధరించి ఊరేగారు. ముగ్గురమ్మలకు ప్రతీకగా ఈ సారి మూడు ప్రధాన ఘటాలతో కలిసి బోనాల జాత ర జరిగింది. డీ లక్ష్మి, టీ శాంతి, ఎం.గణేశ్వరి ప్రధాన ఘటాలను ధరించారు. ఉపమాక దుర్గా భవానీ పీఠం గుర భవానీలు దవరసింగి రాంబాబు, కొప్పిశెట్టి సత్యనారాయణ పర్యవేక్షణలో నిర్వహించిన బోనాల సంబరం ఆద్యంతం భక్తులను పులకింపజేసింది. భవానీ దీక్షా పరులు చెప్పిన శరణుఘోష, నృత్యాలు భక్తులను తన్మయత్వానికి గురి చేశాయి. అనంతరం ఉపమాక కామాక్షి అమ్మవారి ఆలయం వద్ద బోనాలను సమర్పించారు. తదుపరి దు ర్గాభవానీ పీఠం వద్ద వందలాది మందికి అన్న ప్రసాదాలు పంపిణీ చేశారు.

## ఘనంగా జరుగుతున్న స్వామి వారి బ్రహ్మోత్సవాలు.!

**నక్కపల్లి, ప్రభాతవార్త**



మండలంలోని ఉపమాక గ్రామంలో గరుడాద్రి పర్వతము పై స్వయం వ్యక్తంగా వేంచేసియున్న శ్రీ కల్కి వెంకటేశ్వర స్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవములు ఘనంగా జరుగుతున్నాయి. దీనిలో భాగంగా ఆదివారం ఉదయం అర్చక బృందం ఆధ్వర్యంలో కొండపై గల మూలవిరాట్ సన్నిధి లోనూ కొండ దిగువున ఆలయంలోనూ నిత్య పూజాది కార్యక్రమాలు యధావిధిగా నిర్వహించారు. బ్రహ్మోత్సవాల్లో భాగంగా విశేష ప్రసాద నివేదనలు విశేష హోమములు నిర్వహించి సుదర్శన పెరుమాళ్ వారిని పల్లకిలో వేంచేపు చేసి గ్రామ బలహరణలు చేశారు. స్వామివారి ఉత్సవమూర్తులను సప్పరం వాహనంపై అధిష్టింప చేసి నాలాయిర సేవా కాలం నిర్వహిస్తూ గ్రామ తిరువీధిసేవ నిర్వహించారు. తరువాత నిత్య కార్యక్రమములు పూర్తి చేశారు. సాయంత్రం ఆరాధనలు నివేదనలు విశేష హోమములు గ్రామ బలిహరణలు నిర్వహించిన తర్వాత రాజాధిరాజ వాహనము పై అర్చకులు నాలాయిర సేవా కాలము చేయుచుండగా స్వామివారి తిరువీధి సేవ నిర్వహించారు. మధ్యాహ్నం స్థానిక హెటిరో పరిశ్రమ వారి ఆధ్వర్యంలో సుదూర ప్రాంతాల నుండి వచ్చిన భక్తులకు ఉచిత అన్నదానం ఘనంగా చేపట్టారు.

## డిజిటల్ బుక్ పోస్టర్ ఆవిష్కరించిన కరణం ధర్మశ్రీ...

**ఎలమంచిలి, సెప్టెంబర్ 28,ప్రభాతవార్త**



పట్టణంలోని వైసిపి కార్యాలయంలోని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు వైయస్సార్ కాంగ్రెస్ ఎలమంచిలి నియోజకవర్గ సమన్వయకర్త కరణం ధర్మశ్రీ డిజిటల్ బుక్ పోస్టర్ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కరణం ధర్మశ్రీ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పడి 15నెలలు గడుస్తున్న ఏ ఒక్క హామీని నెరవేర్చలేదని మేనిఫెస్టోలో ప్రకటించిన విధంగా ఒక్క హామీని నెరవేర్చకుండా ప్రజలను మోసగించారని అన్నారు. ఈ డిజిటల్ బుక్ పాస్టర్ ప్రధాన ఉద్దేశం వైఎస్ఆర్సిపి నాయకులు గాని కార్యకర్తలను గాని తప్పుడు కేసులు పెట్టి జైలుకు పంపిస్తున్నారని అటువంటివారు వివరాలను ఈ డిజిటల్ బుక్ లోని క్యూఆర్ కోడ్ ద్వారా తమ పూర్తి సమాచారాన్ని ఇందులో పొందుపరచి వచ్చినని అన్నారు. వైయస్సార్ పార్టీ అధినేత మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి కొద్దిరోజుల క్రితం ఈ డిజిటల్ బుక్ పోస్టల్ ఆవిష్కరణ సందర్భంగా ప్రకటించిన విధంగా తప్పుడు కేసులను పెట్టిన అధికారులను గాని నాయకులను గాని వదిలిపెట్టే ప్రసక్తి లేదని అన్నారు. ఈ కార్యక్రమంలో అనకాపల్లి జిల్లా పార్లమెంటరీ పరిశీలకు రాలు శోభ హైమావతి మాట్లాడుతూ ఈ నియోజకవర్గానికి సమన్వయకర్తగా కరణం ధర్మశ్రీ సీనియర్ నాయకులని అలాంటి నాయకులు సూచనలు సలహాలు తీసుకుని ముందుకు వెళ్లాలని, నియోజకవర్గంలోని పూర్తిస్థాయిలో కమిటీలు వేయాలని నాయకులకు కార్యకర్తలకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ బోదుపు గోవింద్, పట్టణ వైసిపి అధ్యక్షుడు బొద్దపు ఎర్రయ్య దొర, మండల వైసిపి పార్టీ అధ్యక్షుడు కొల్లి త్రినాథ్, జడ్పిటిసి సభ్యులు, మున్సిపల్ వైస్ చైర్మన్లు బెజవాడ నాగేశ్వరరావు, గుప్త, కౌన్సిలర్లు దాసరి కుమార్, పిట్టా సత్తిబాబు, రాపేటి సంతోష్, కో ఆప్షన్ నెంబర్ దూది నరసింహమూర్తి, రాంబిల్లి, ఎలమంచిలి, అచ్చుతాపురం మండలాలకు చెందిన నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## జిల్లాస్థాయి హాకీ పోటీలను ప్రారంభించిన బొద్దపు శ్రీనివాసరావు

**ఎలమంచిలి,సెప్టెంబర్ 28, ప్రభాతవార్త**



పట్టణంలోని గురజాడ అప్పారావు డిగ్రీ కళాశాల క్రీడా మైదానంలో ఆదివారం దసరా సందర్భంగా అనకాపల్లి జిల్లా హాకీ అసోసియేషన్ ఆధ్వర్యంలో జిల్లాస్థాయి హాకీ రౌండ్ రాబిన్ లీగ్ పోటీలు ప్రారంభమయ్యాయి. ఈ పోటీలను ఎలమంచిలి పట్టణ జనసేన పార్టీ అధ్యక్షుడు బొద్దపు శ్రీనివాసరావు ప్రారంభించారు. ఈ సందర్భంగా శ్రీనివాసరావు క్రీడాకారులను ఉద్దేశించి మాట్లాడుతూ విద్యతోపాటు క్రీడలను కూడా కూటమి ప్రభుత్వం ఎంతో ప్రోత్సహిస్తుందని అన్నారు. ఇలాంటి పోటీలు నిర్వహించడం వల్ల గ్రామీణ స్థాయిలో నైపుణ్యం గల క్రీడాకారులు వెలుగులోకి వస్తారని వారికి మంచి అవకాశాలు ఉంటాయని అన్నారు. ఈ సందర్భంగా అనకాపల్లి జిల్లా హాకీ అసోసియేషన్ కన్వీనర్ నరేష్ మాట్లాడుతూ జిల్లాస్థాయి నుండి ఆరు క్లబ్బుల నుండి ఈ పోటీల్లో పాల్గొంటున్నాయని అన్నారు. ఈ పోటీలలో ఎస్. వి. సునీల్ హాకీ క్లబ్ పై ధ్యాన్చంద్ హాకీ క్లబ్ విజయం సాధించినట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా సభ్యులు జి వరహాలు రెడ్డి, రాంబాబు, నాని, చిన్ని పాల్గొన్నారు.

## అమ్మవారిని దర్శించుకున్న జాయింట్ కలెక్టర్ దంపతులు

**అనకాపల్లి, సెప్టెంబర్ 28, ప్రభాతవార్త**



ఉత్తరాంధ్ర ప్రజల ఇల వేల్పు అనకాపల్లి గవరపాలెంలో వెలిసిన శ్రీ నూకాంబిక అమ్మవారి దసరా శరన్నవరాత్రి మహోత్సవాలలో భాగంగా ఆదివారం జాయింట్ కలెక్టర్ జాహ్నవి దంపతులు అమ్మవారిని దర్శించుకున్నారు. శారద శరన్నవ రాత్రులు సందర్భంగా ఆలయ మండపంలో 108 కలశాలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అలాగే శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ బాలలయంలో ఉన్న అమ్మవారి ఉత్సవ విగ్రహానికి పంచామృతాభిషేయకాలను ఆయన ప్రారంభించారు. అమ్మవారిని దర్శించుకున్న జాయింట్ కలెక్టర్ జాహ్నవి పృద్వితేజ దంపతులకు ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. వారిని ఘనంగా సత్కరించారు. అన్నదానం విరాళంలు కడిమిశెట్టి వీర వెంకట సత్యనారాయణ మూర్తి రాధా దంపతులు, అంగుళూరి కొండలరావు అన్న సమారాదన కార్యక్రమం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో. ఆలయ సహాయ కమిషనర్ కే ఎల్ సుధారాణి, ఉత్సవ కమిటీ మాజీ చైర్మన్ పీలా నాగశ్రీను, డిసిఎంఎస్ చైర్మన్ కోట్ని బాలాజీ, ఆలయ ధర్మకర్తలు భక్తులు పాల్గొన్నారు.

## అగనంపూడి ప్రజాపిత బ్రహ్మాకుమారి ఆధ్వర్యంలో చైతన్య నవదుర్గ ప్రదర్శనను మహా వైభవంగా చేసితి

**అగనంపూడి ప్రభాతవార్త**



అగనంపూడి బీసీ కాలనీలో ఉన్న దివ్య జ్యోతి భవనములో శరన్నవరాత్రి ఉత్సవాల సందర్భంగా చైతన్య నవదుర్గాల ప్రదర్శనను 85 వార్డు ఇంచార్జ్ కార్పొరేటర్ ఇల్లపు ప్రసాద్ ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ దసరా నవరాత్రి ఉత్సవాల సందర్భంగా నవదుర్గాని ఒక వేదికపై ఏర్పాటు చేయడం కన్నులకు ఆనందంగా జన్మ తరించినట్టు అయినది అని అన్నారు. విశాఖ జిల్లా బ్రహ్మకుమార్సి కోఆర్డినేటర్ రాజయోగి సోమేశ్వరి మాట్లాడుతూ మన హిందూ సాంప్రదాయ ప్రకారం అన్ని పండగల్లో శక్తి స్వరూపిణి శ్రీ దుర్గా దేవి ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తారని శ్రీ దుర్గా దేవి నవ అవతారాల ప్రదర్శనను మహా అద్భుతంగా ప్రదర్శించి భక్తుల లను మెప్పించిన బాలికలను అభినందించారు. అగనంపూడి దివ్య జ్యోతిభవన్ ఇంచార్జ్ బి కే రామకోటి సభ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఎడిసి చైర్మన్ బలిరెడ్డి సత్యనారాయణ టిడిపి నాయకులు బండారు చందు రమేష్ పలక అచ్యుత్ గంతకోరు సత్యవతి వికాస్ వెల్ఫేర్ సొసైటీ కార్యదర్శి కరణం జోగి నాయుడు బ్రహ్మకుమారి ప్రతినిధులు గోవింద రాము కోట్ని నరసింహమూర్తి మరియు భక్తులు పాల్గొన్నారు. అనంతరం ప్రసాద వితరణ జరిగినది.




# మావోయిస్టు వారోత్సవాల వేళ ఎస్పీ అమిత్ బర్దర్ ఆకస్మిక పర్యటన







*- సంఘవిద్రోహశక్తులకు దూరంగా ఉండండి*

*- అల్లూరి జిల్లా ఎస్పీ అమిత్ బర్దర్*

**ముంచంగిపుట్టు, సెప్టెంబర్ 28, ప్రభాతవార్త**

మావోయిస్టు వారోత్సవాల వేళ అల్లూరి సీతారామరాజు జిల్లా ఎస్పీ అమిత్ బర్దర్ డిఎస్పి సభాజ్ అహ్మద్, సీఐ శ్రీనివాసరావు లు ఆదివారం ఏఓబి లోనిఅత్యంత మారుమూల ముంచంగిపుట్టు మండలం లక్ష్మీపురం పంచాయతీ సుత్తి గూడ, బిర్రిగూడ గ్రామాల్లో అత్యంత కట్టు దిట్టమైన భద్రతా నడుమఆకస్మిక పర్యటన జరిపారు. ముందుగా సుత్తి గూడ గ్రామాన్ని సందర్శించి గ్రామానికి అనుకొని ఉన్న పంట పొలాలను, మత్స్య గెడ్డ పరివాహక ప్రాంతాలను ఆయన పరిశీలించారు. అనంతరం గ్రామంలో కలియతిరిగి గ్రామాన్ని క్షుణ్ణంగా పరిశీలించారు. అనంతరం గ్రామస్తులతో ప్రత్యేక సమావేశంలో ఆయన పాల్గొన్నారు. గ్రామంలో అందరి ఆరోగ్యం, భద్రత కోసం మాదక ద్రవ్యాల వ్యసనం, అక్రమ వాడకం యొక్క ప్రమాదాలను గురించి గ్రామస్తులతో విస్తృతంగా చర్చించారు. జిల్లాలో మాదక ద్రవ్యాల పట్ల పోలీస్ శాఖ యొక్క జీరో టాలరెన్స్ ఖి విధానాన్ని గ్రామస్తులకువివరించారు. గంజాయి, ఇతర మాదక ద్రవ్యాల తయారీ, కొనుగోలు, విక్రయం వినియోగంపై కఠినమైన చర్యలు తీసుకుంటామని, ఈ దిశగా పోలీస్ చర్యలు కొనసాగుతాయని ఆయన స్పష్టం చేశారు. ఈ సందర్భంగాయువతను ఉద్దేశించి ఎస్పి అమిత్ బర్దర్ మాట్లాడుతూ యువత గంజా సాగు అక్రమ రవాణా కు దూరంగా ఉండాలని వాటి తో ఏవిధమైన సంబంధం కలిగి ఉంటే కఠిన చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు. యువత విద్యాభ్యాసం కోసం, మెరుగైన భవిష్యత్తు కోసం పోలీసు శాఖ తమ వంతు సహాయ సహకారాలు అందించడానికి సిద్ధంగా ఉన్నామన్నారు. యువతరం వారి వృత్తి జీవనంలో ఉన్నత స్థాయిని అందుకోవడానికి అవసరమైన మద్దతు పోలీస్ శాఖ నుండి ఎల్లప్పుడూ ఉంటాయని హామీ ఇచ్చారు. ముంచంగిపుట్ నుండి బుంగా పుట్టు వరకు ఆర్. టి. సి. బస్సు సౌకర్యం కల్పించాలని, తాగునీటి సమస్య ఉందని తెలిపారు. ఈ విషయంని సంబదిత అధికారులతో మాట్లాడి తప్పకుండా సమస్యలు పరిష్కరించి సౌకర్యాలు కలపిస్తామని హామీ ఇచ్చారు.గ్రామస్తులు మరియు యువత ఈ కార్యక్రమంలో ఆసక్తిగా పాల్గొని, తమ సందేహాలు మరియు సమస్యలను ఎస్పీకి వివరించారు. ఈ కార్యక్రమం ద్వారా పోలీస్ శాఖ మరియు ప్రజల మధ్య సానుకూల అవగాహన మరింతగా పెరుగుతుందని అల్లూరిజిల్లా ఎస్పీ అమిత్ బర్దర్ ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పాడేరు డి.ఎస్.పి సభాజ్ అహ్మద్, సీఐ శ్రీనివాసరావు , లక్ష్మీపురం పంచాయతీ సర్పంచ్ కొర్రా. త్రినాధ్ స్పెషల్ పార్టీ, గ్రేహౌండ్స్, సిఆర్పిఎఫ్ పోలీస్ బలగాలు పాల్గొన్నారు.

## 40 ఏళ్ల సమస్యకు పరిష్కారం

**పాడేరు,సెప్టెంబర్28, ప్రభాతవార్త**



పాడేరు మేజర్ పంచాయితీ స్నుద్రుపుట్టు గ్రామంలో రామాలయం వీదిలో గత 40 ఏళ్లుగా అపరిష్కృతంగా ఉన్న డ్రైనేజి,సిసి రోడ్డు సమస్యను పాడేరు సర్పంచ్ కొట్టగుల్లి ఉషారాణి ప్రత్యేక శ్రద్ధ చూపి పరిష్కరిస్తున్నారు. ఇందులో భాగంగా పాడేరు పంచాయితీ ఎన్ఆర్జిఎస్ నిధులు సుమారు రూ/ 28 లక్షల రూపాయలు వ్యయంతో స్నుద్రుపుట్టు గ్రామంలో డ్రైనేజిలను అలాగే రామాలయం వీదిలో సిమెంట్ రోడ్ల నిర్మాణాలకు సర్పంచ్ ఉషారాణి శ్రీకారం చుట్టారు.స్నుద్రుపుట్టు గ్రామంలో శరవేగంగా డ్రెయినేజీ నిర్మాణపనులు యుద్ధ ప్రాతి పదికన జరుగుతున్నాయి. ఆదివారం స్నుద్రుపుట్టు గ్రామంలో జరుగుతున్న డ్రెయినేజీ నిర్మాణ పనులను టిడిపి రాష్ట్ర కార్యదర్శి కొట్టగుల్లి సుబ్బారావు,స్థానిక పంచాయితీ వార్డు మెంబర్లతో కలిసి సర్పంచ్ ఉషారాణి నిర్మాణపనులను పరిశీలించారు.పనుల్లో నాణ్యత లోపించకుండా సకాలంలో నిర్మాణాలు పూర్తి చేయాలని ఇంజినీరింగ్ అధికారులను సర్పంచ్ కోరారు. కార్యక్రమంలో వార్డు మెంబర్ గోపాల కృష్ణ,పీసా ప్రెసిడెంట్ దన్నేటి పలాసిరాము,వార్డు మెంబర్లు ధన,చైతన్య, కోక్కుల శేషు,మాజీ వార్డు మెంబర్ రాధాకృష్ణ,గ్రామస్తులు పాల్గొన్నారు

## భారీ వాహనాల్లో జామాయిల్ తరలింపు

**- తూకం వేయడానికి 60 కి.మీ.. ప్రభుత్వ అదాయానికి గండి**

**రాజవొమ్మంగి, సెప్టెంబరు 28, ప్రభాతవార్త**



అల్లూరిజిల్లా రాజవొమ్మంగి మండలంలో అటవీ అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో పెంచిన యూకలిప్టస్ కలప భారీ వాహనాల్లో తరలింపులో కనీస నిబంధనలను పాటించలేదని ఆరోపణలు విన్పిస్తున్నాయి. బారీవాహనాల్లో కలప తరలిస్తున్నారు. 60 కి. మీ లోపులో తూకం వేయడానికి ఖాటాలు లేవు. దీంతో తూకం వేయకుండానే కలపను లారీలలో తరలిస్తున్నారు. అల్లూరి జిల్లా 30 కి. మీ దాటితే అనకాపల్లి జిల్లా వస్తోంది. కలప లోడింగ్ తో 60 కి. మీ వెళితే నర్సీపట్నంలో మాత్రమే వేయింగ్ బ్రిడ్జి ఉంది. అక్కడకు ఎ. పి. ఎఫ్. డి. సి. వారు వెళ్లి తూకం వేయించే అవకాశం లేక ప్రభుత్వ ఆదాయానికి గండి పడుతోందని ఆరోపణలు ఉన్నాయి. అల్లూరి జిల్లాలో మోటార్ వెహికల్ ఇన్ స్పెక్టర్ రంపచోడవరంలో ఉంటారు. జిల్లా అధికారి పాడేరు ఉంటారు. వీరు వచ్చి లోడింగ్ లారీని ఖాటా వేయాలన్నా 70 కిమీ వెళ్ళాలి. రాజవొమ్మంగికి పాడేరు జిల్లా కేంద్రం 100 కి. మీ, రంపచోడవరం 70 కి. మీ దూరంలో ఉంది. జిల్లాలు, రాష్ట్రం దాటి రవాణా సాగుతోంది. రాజవొమ్మంగి మండలంలో 19 ప్లాంటేషన్ పరిధిలో 30 వేల టన్నుల కలపను ఒక్కో టన్నుకు రూ. 8 వేలు వంతున ఒరిస్సా రాష్ట్రంలో రాయగడ ప్రాంతంలో జె. కె. పేపర్ మిల్లుకు కలప తరలిస్తున్నారు. కలప తరలించడం డిసెంబరు నెలాఖరుకు పూర్తి కావాలని ఒప్పందంగా అధికారులు తెలుపుతున్న సమాచారం. యూకలిప్టస్ చెట్లు తొలిగింపునకు ముందు తోటలో ఉన్న అన్ని సైజుల్లో చెట్లలో సాంపిల్స్ తీసి తూకం వేసి కలప అంచనాగా టెండర్ జరుగుతుంది. టెండర్ ఖరారు అయిన తరువాత వనాలను నరికి లాట్లుగా వేసి దాని ప్రకారం కలపను సి. యం. టి. లుగా మార్చి సిబ్బంది పర్యవేక్షణలో లోడింగ్ చేస్తారు. ఈ పని అంతా ఆప్లాంటేషన్ లో జరగాల్సి ఉంది. ఆతరువాత లారీ కూడా వెళ్లి తూకం అయిన తరువాత అవివరాలు ఉన్నత స్థాయి అధికారులకు పంపాలి. కాని అప్పటికప్పుడు చెట్లను మిషన్ ద్వారా తొలగించి తొక్క తీసే యంత్రాలతో తొక్కను వేరు చేసి కలపను లాట్లు కట్టకుండా లోడింగ్ చేసి సి. యం. టీలు అంచనా వేసి పర్మిట్ ఇస్తే లారీ వెళుతోంది. కాటా వేసి ఆ వివరాలను లారీ డ్రైవర్ పంపే సమాచారమే ఆధారంగా తీసుకొంటున్నారు. అవసరమైతే కాటా దగ్గరకు వెళతామని అధికారి వివరణ ఇస్తున్నారు. ఏడాదిలో ఒకసారి జరిగే పనుల్లో ఇలా ఉంటుంది. ఇక భారీ స్థాయిలో కలప లోడింగ్ అయి వెళుతున్నప్పుడు నిభందనలుతో బాటు రహదారులు సామర్థంకు మించి రవాణా సాగితే రోడ్డు రవాణా అధికారులు లారీని ఆపి తూకం వేయించి పరిమితికి మించితే జరిమానా వేసి ప్రభుత్వానికి ఆదాయం చేకూర్చాలి. జిల్లా విభజన వల్ల జిల్లా కేంద్రం దూరంగా ఉండటంతో అల్లూరి జిల్లా ప్రభుత్వ ఆదాయానికి గండి పడుతుంది. అనకాపల్లి, ఇతరజిల్లాతో బాటు రాష్ట్రం దాటి రవాణా సాగుతోంది. రోడ్డ సమీపంలో ప్లాంటేషన్ ఉండటంతో తొక్కలు అక్కడే తీసి వదిలి వేసి లారీకి సుమారు 30 టన్నులు దాటి లోడింగ్ చేసి రవాణాను సాగిస్తున్నారు. అటవీ అభివృద్ధి సంస్థ వల్ల గిరిజనులకు ఒరిగిందేమీ లేదు. మొక్కలు నాటడం, ఎరువులు వేయడం, కలుపు నివారణకు వరకూ ఎక్కడో కొంత ఉపాధి మాత్రమే కలుగుతోంది. వనాలను కలప రూపంలో తరలించే టప్పుడు అన్నీ యంత్రాలనే వాడుతున్నారు.

## డా.వంపూరు గంగులయ్యకు ఘనస్వాగతం

**పాడేరు,సెప్టెంబర్28,ప్రభాతవార్త**



ఆంధ్రప్రదేశ్ జానపద కళలు, సృజనాత్మక అకాడమీ రాష్ట్ర చైర్మన్‌గా ప్రమాణస్వీకారం చేసి మొట్టమొదటిసారిగా అల్లూరి జిల్లా పాడేరు కు విచ్చేసిన చైర్మన్ డా. వంపూరు గంగులయ్యకి జనసైనికులు, టిడిపి, బిజెపి కూటమి నాయకులు, కార్యకర్తలు అభిమానులు జన సైనికులు, ప్రజలు వీరమణులు పూలమాలలు వేసి ఘనంగా స్వాగతం పలికారు. అమ్మవారిపాదాలనుంచి భారీ ర్యాలీగా శ్రేణులు ఘన స్వాగతం పలికారు. చైర్మన్ గంగులయ్య మన్యం ఆరాధ్య దేవత పాడేరు శ్రీశ్రీశ్రీ మోదకొండమ్మ తల్లి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ చైర్మన్ దుస్సాలువా కప్పి అమ్మవారి చిత్రపటాన్ని అందజేసి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా చైర్మన్ ్గగులయ్య మాట్లాడుతూ ముందుగా నన్ను నమ్మి నాకు ఈ పదవి కల్పించిన ఎన్ డి ఏ ప్రభుత్వం మరియు ముఖ్యంగా నా తోటి జనసైనికులకు జీవితాంతం రుణపడి ఉంటానని, నన్ను నమ్మి ఈ పదవి కల్పించినందుకు గాను వమ్ము చేయకుండా సక్రమంగా విధులు నిర్వహిస్తానని నేటి తరంలో కొంతమేర అంతరించిపోతున్న జానపద కళలను మన సాంస్కృతి సాంప్రదాయాలను ఒక తాటిలోకి తీసుకువచ్చి భావితరాల వరకు చేరువు చేస్తానని చైర్మన్ ్గగులయ్య ఆన్నారు.ఏజెన్సీ ప్రాంతం నుండి కూడా జానపద కళలు సంస్కృతి నృత్యంలో రాణించేందుకు ఆసక్తి కలిగిన వారందరికీ ప్రోత్సహిస్తూ నా ప్రజలందరి సలహాలు,సూచనలు తప్పనిసరిగా పాటిస్తూ జానపద కళలకు సరికొత్త రూపకల్పన చేస్తానని ఆయన హామీ ఇచ్చారు. అనంతరం వర్తనాపల్లి గ్రామంలో నిర్వహించిన ఆత్మీయ సమావేశంలో చైర్మన్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పాడేరు పీఏసిఎస్ చైర్మన్ డప్పోడి వెంకటరమణ(బుజ్జి), కూటమి నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## నిప్పుల గుండంపై నడిచిన భవానీ భక్తులు

**పాడేరు,సెప్టెంబర్28, ప్రభాతవార్త**

పాడేరు ప్రసిద్ధ గిరి కైలాస క్షేత్రంలో శ్రీ రాజరాజేశ్వరి అమ్మవారి దుర్గ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఆదివారం రాత్రి ఆలయం ప్రాంగణంలో ఆలయ ధర్మకర్త మండలి,ఉత్సవ కమిటీ ఆద్వర్యంలో భవానీ మాలధారణ భక్తులతో నిప్పుల గుండం కార్యక్రమం ఏర్పాటు చేసారు.ఈ సందర్భంగా భవానీ మాలధారణ స్వాములు,మాతలు నిప్పుల గుండం నుంచి నడుస్తూ దుర్గాదేవిపై తమకున్న భక్తి..నమ్మకాన్ని విశ్వాసాన్ని చాటుతూ నిప్పులపై నడిచారు.నిప్పులపై భక్తులు నడుస్తూ జై దుర్గా.. జై భవానీ, జై దుర్గా మాత అంటూ పూజిస్తూ తమ భక్తి భావాన్ని చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్తల మండలి సభ్యులు కొత్తగుల్లికొట్టగుల్లి సింహాచలం నాయుడు, కొట్టగుల్లి రమాదేవి , ప్రధాన కార్యదర్శి ఉప్పుల వెంకటరత్నం, ఆలయ ప్రధాన అర్చకులు రామన్ పంతులు,ఉత్సవ అధ్యక్షులు కొట్టగుల్లి రామారావు, భాగ్యలక్ష్మి, బూరెడ్డి రాంనయుడు ప్రధాన కార్యదర్శులు యాదగిరి శ్రీనివాసరావు, కొమ్మోజి వెంకటరమణ. ఉపాధ్యక్షులు: కోనే శివ, కీముడు ప్రభాకర్ శివరాత్రి శ్రీనివాస్, బొడ్డు ముకుందరావు, సిద్దాంతి కొండల రావు, వాంతిన్న రాజబాబు, పలాస బాలన్న కోశాధికారులుగా : దేశిది బాబురావు, పోతురాజు, దాసరి నాగు, పత్తి మూర్తి, ఉత్సవ కార్యనిర్వాహక సభ్యులు : వియ్యపు ఏడుకొండలు, డేగ సత్యనారాయణ,బొద్దపు విజయ్, గుదేటి మధు కుమార్,కొర్ర భరత్ మహిళా ఆధ్యాత్మిక సేవ సభ్యులు కొండపల్లి సత్యవతి, జ్యోతి,వేణు మ్మ, రమణమ్మ,,పద్మ పాల్గొన్నారు.

## సేవింగ్స్‌పై అవగాహన కార్యక్రమాలు

**రాజవొమ్మంగి, సెప్టెంబరు 28, ప్రభాతవార్త**



సూపర్ జి. ఎస్. టి. సూపర్ సేవింగ్స్ అనే కార్యక్రమంలో భాగంగా ప్రతీ గ్రామంలో ఆదివారం వ్యాపారులు, సామాన్యులకు పంచాయితీ కార్యదర్శులు, సచివాలయం ఉద్యోగులు అవగాహనను కల్పించారని ఎంపిడిఓ లోకుల యాదగిరేశ్వరరావు అన్నారు. రాజవొమ్మంగి, తంటికొండ, దూసరపాము, జడ్డంగి, చెరుకుంపాలెంలో జరిగిన కార్యక్రమాల్లో పాల్గొన్న ఎంపిడిఓ లోకుల యాదగిరేశ్వరరావు మాట్లాడుతూ గృహోపకరణ వస్తువులు,, కూరగాయలు, ఆకుకూరలు, చేపలు, మాంసం, ఇలా 30 రకాల వస్తువులపై జి. ఎస్. టి 11 శాతం నుండి తొమ్మిది శాతానికి జి. ఎస్. టి తగ్గిందని అవగాహన కల్పించారు. ఈకార్యక్రమంలో ఎంపిడిఓ లోకుల యాదగిరేశ్వరరావు, పంచాయితీ కార్యదర్శులు సంధ్యారాణి, శిరీష, బాలురెడ్డి, నాగేశ్వరరావు, వరప్రసాద్, సచివాలయ ఉద్యోగులు, అంగన్వాడీ వర్కర్స్ పాల్గొన్నారు.

## ఘనంగా నిర్వహించిన దుర్గాదేవి శరన్నవరాత్రి ఉత్సవాల ఊరేగింపు

**చింతపల్లి సెప్టెంబర్ 28 ప్రభాతవార్త**



దుర్గాదేవి శరన్నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని చౌడుపల్లి పంచాయతీ బయలు కించంగి గ్రామంలో భవానీ మాల ధారణ భక్తులు భక్తి శ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ మేరకు చౌడుపల్లి మాజీ సర్పంచ్ లు సాగిన క్రిష్ణ పడాల్, అప్పలమ్మ దంపతుల ఆధ్వర్యంలో బయలు కించంగి గ్రామంలో ఆదివారం దుర్గా దేవి విగ్రహం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ నెల 22 నుండి అక్టోబర్ రెండు వరకు బయలు కించంగి గ్రామంలో దుర్గా దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు నిర్వహిస్తున్న విషయం తెలిసిందే. ఇందులో భాగంగా వివిధ గ్రామాలకు చెందిన దుర్గాదేవి భక్తులు దుర్గా మాతకు ప్రత్యేక పూజలు నిర్వహించడమే కాకుండా గ్రామంలోని వీధుల్లోనూ, గడప గడపకు భక్తులు ఊరేగింపు నిర్వ హించారు. కార్యక్రమంలో మాజీ ఎం పి టి సి సభ్యుడు అరడా వీరబాబు, లకే వెంకట రమణ, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## అరకు లోయలో ఉచిత యోగ సాధన ఆరోగ్య శిబిరం

**అరకురూరల్, సెప్టెంబర్ 28, ప్రభాతవార్త**



పర్యాటక కేంద్రమైన అరకులోయ లో శ్రీ వెంకటేశ్వర కళ్యాణ మండపం నందు ఆదివారం శశి, హరీష్ ఆధ్వర్యంలో ఉచిత యోగ సాధన ఆరోగ్య శిబిరం నిర్వహించారు. అఘోర శివ గోయంక శిష్యులు, యోగ ప్రవీణులు శివరామకృష్ణ (హిమాలయ యోగుల పరంపర) యోగ సాధన ఆరోగ్య శిబిరంలో పాల్గొని యోగ సాధన చేయించడమే కాకుండా ఆరోగ్య శిబిరంలో ఆరోగ్య సమస్యలకు పై ప్రాచీన పద్ధతిలో పరిష్కార మార్గాలు చెప్పారు. ఈ యోగ సాధన ఆరోగ్య శిబిరం ఉదయం 6:00 నుండి 10 గంటల వరకు జరిగింది. ఈ శిబిరానికి సుమారుగా 100 మంది పాల్గొన్నారు.

## డిజిటల్ బుక్ క్యూఆర్ కోడ్ ఆవిష్కరించిన అరకు ఎమ్మెల్యే

**- ఎమ్మెల్యే రేగం మత్స్యలింగం**

**అరకు రూరల్, సెప్టెంబర్ 28, ప్రభాతవార్త**



అరకు లోయ మండల కేంద్ర పరిధిలో గల స్థానిక ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో మాజీ ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు రూపొందించిన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ డిజిటల్ బుక్ క్యూఆర్ కోడ్ ను వైసీపీ నేతలతో కలిసి అరకు ఎమ్మెల్యే రేగం మత్స్యలింగం ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మీడియాతో మాట్లాడుతూ. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, నాయకులపై కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత రాజకీయ వేధింపులకు బలవుతున్నారని అన్నారు.రెడ్ బుక్ రాజ్యాంగం పేరుతో కూటమి ప్రభుత్వం చేస్తున్న అరాచకాలు, అన్యాయాలు ప్రజలకు తెలియాల్సిన అవశ్యకత ఎంతైనా ఉందని పేర్కొన్నారు. రెడ్ బుక్ రాజ్యాంగం ద్వారా వైసీపీ నాయకులు మరియు కార్యకర్తలపై తప్పుడు కేసులు బనాయిస్తు వేధింపులకు గురి చేస్తున్నారని, దీనిని దృష్టిలో పెట్టుకుని పార్టీ అధినేత,మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి డిజిటల్ బుక్ క్యూఆర్ కోడ్ ను ఆవిష్కరించారని తెలిపారు. మనకు జరిగిన అన్యాయాలు ఆ యాప్ లో పొందుపరిచినట్లయితే ఆ సమాచారం పార్టీ సెంట్రల్ కార్యాలయంలో పొందపరచబడుతుందని, రాబోయే రోజుల్లో జగనన్న ప్రభుత్వం వచ్చిన వెంటనే అక్రమ కేసులు ప్రోత్సహించిన మరియు బనాయించిన రాజకీయ నాయకులు మరియు పోలీసులపై చట్ట ప్రకారం తప్పనిసరిగా చర్యలు ఉంటాయని పేర్కొన్నారు. కార్యక్రమంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ యువజన విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షుడు రేగం చాణిక్య, అరకు వ్యాలీ జెడ్పిటిసి సభ్యురాలు శెట్టి రోషిని, అనంతగిరి మండలం ఎంపీపీ శెట్టి నిలవేణి, వైసిపి రాష్ట్ర ఎస్టీ సెల్ ప్రధాన కార్యదర్శి పాంగి చిన్నారావు, డుంబ్రిగూడ మండలం జడ్పిటిసి చటారి జానకమ్మ తదితరులు పాల్గొన్నారు.

## జీఎస్టీ 2.0 ప్రకారమే వస్తువులపై ధరలు తగ్గించి విక్రయాలు

**ముంచంగిపుట్టు సెప్టెంబర్ 28 ప్రభాతవార్త**

జీఎస్టీ డిపార్ట్మెంట్ కమర్షియల్ టాక్స్ డిప్యూటీఅసిస్టెంట్ కమిషనర్ పద్మ విభూషణ్, సిబ్బంది మండల కేంద్రంలో గల వ్యాపార సముదాయాలను ఆదివారం సందర్శించారు. కొత్తగా అమల్లోకి వచ్చిన జీఎస్టీ 2.0 సంస్కరణల ప్రకారం ధరలు తగ్గించి విక్రయాలు చేయాలని అవగాహన కల్పించారు. పాలు ప్యాకెట్లను జీరో జీఎస్టీ అందని ధర తగ్గిందని తెలిపారు. పాల ఉత్పత్తులన్నీ ధరలు తగ్గాయని తగ్గిన ధరలకే విక్రయాలు చేయాలని సూచించారు. సబ్బులు టూత్ పేస్టులు చాక్లెట్లు తదితర వస్తువులపై కూడా జీఎస్టి ఐదు శాతానికి తగ్గిందని తగ్గిన ధరలతో విక్రయించాలని లేకుంటే కఠిన చర్యలు తోపాటు జరిమానా తప్పదని హెచ్చరించారు. అన్ని రకాల గృహోపకరణవస్తువులపై కూడా ధరలు తగ్గాయని సూచించారు. ఈ కార్యక్రమంలో జీఎస్టి డిపార్ట్మెంట్ సిబ్బంది వెంకట్ విజయ శేఖర్ స్థానిక వ్యాపారులు తదితరులు పాల్గొన్నారు.

## అమ్మవారి ఆలయానికి 200 కేజీల బియ్యం వితరణ

**చింతూరు, సెప్టెంబర్ 28, ప్రభాతవార్త**



చింతూరు శబరి ఒడ్డున కొలువై ఉన్నపెద్దమ్మ తల్లి ఆలయానికి ప్రముఖ ఆయుర్వేద వైద్యులు జే.కే.సి.ట్రస్ట్ చైర్మన్ జమాల్ ఖాన్ ఆదివారం 200 కే జీ ల బియ్యం అందజేశారు.దసరా ఉత్సవాల సందర్భంగా అన్నదాన కార్యక్రమం నిర్వహించటానికి తాను 200 కేజీల బియ్యాన్ని అందజేస్తున్నట్లు జేకే సీటి చైర్మన్ జమాల్ ఖాన్ తెలిపారు. ఈ సందర్భంగా జమాల్ ఖాన్ మాట్లాడుతూ అన్ని దానాల కంటే అన్నదానం గొప్పదని సర్వ మతాల సారాంశం ఒక్కటేనని అందరూ భక్తి భావంతో ఉండాలని, శాంతి సౌఖ్యలు,ఓర్పు సహనాలు,ప్రతి ఒక్కరిలో నిండి ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ సభ్యులు శేఖర్,పయ్యాల నాగేశ్వరరావు, శేషావతారం, అబ్బు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర పర్యాటక శాఖ ప్రతిష్టాత్మక టూరిజం ఎక్స్ లేన్స్అవార్డు

**పాడేరు,సెప్టెంబర్28, ప్రభాతవార్త**



ప్రపంచ పర్యాటక దినోత్సవ సందర్భంగా విజయవాడ లో రాష్ట్ర ప్రభుత్వ ఆద్వర్యంలో రాష్ట్ర పర్యాటక శాఖ ప్రతిష్టాత్మక టూరిజం ఎక్స్ లేన్స్ అవార్డు విజేతలను ప్రకటించింది. ఆంధ్రప్రదేశ్ అటవీ అభివృద్ధి సంస్థ (3) విభాగాలలో అవార్డులను గెలుచుకుంది, అందులో బెస్ట్ యునిక్ టూరిజం ప్రాజెక్ట్ కెనోపీ వాక్ ఆన్ వుడెన్ బ్రిడ్జి కాఫీ ట్రెల్, సుంకరమెట్ట, బెస్ట్ లొకేషన్ ఫర్ ఫిలిమ్ షూటింగ్ - కాఫీ ఎస్టేట్స్ అఫ్ ఆంధ్రప్రదేశ్ అటవీ అభివృద్ధి సంస్థ, అరకు వ్యాలీ,బెస్ట్ కాంప్రహెన్సివ్ డెవలప్మెంట్ అఫ్ టూరిజం ప్రాజెక్ట్ బే స్టార్ గ్రీన్ రిసార్ట్, సూర్యలంక బీచ్, బాపట్ల. ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు,రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్ చేతుల మీదగా ఎపిటిడిఎఫ్సి అధికారులు డాక్టర్ ఎస్.ఎస్.శ్రీదర్ ఐఎఫ్ఎస్, ప్రిన్సిపల్ చీఫ్ కన్సర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్ అండ్ వైస్ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్, డాక్టర్ జ్యోతి తుల్లిమెల్లి,విశాఖ చీఫ్ కన్సర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్ అండ్ రీజనల్ మేనేజర్ డాక్టర్ నందిని సలారియా, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ గెమ్మెలి కృష్ణ బాబు, డివిజనల్ మేనేజర్, పాడేరు మరియు జి. గీతిక డివిజనల్ మేనేజర్, బాపట్ల అవార్డులను అందుకొన్నారు.

## భక్తులకు.. భారీ అన్న ప్రసాధం

**పాడేరు, సెప్టెంబర్ 28, ప్రభాతవార్త**



శ్రీశ్రీశ్రీ పాడేరు మోదకొండమ్మ అమ్మవారి ఆలయంలో ఆలయ కమిటీ ఆద్వర్యంలో పాడేరు లలిత కిరాణా జనరల్ స్టోర్స్ దాము రాము, చలపతి ఆర్థిక సహాయంతో అన్న ప్రసాద కార్యక్రమం ఆదివారం నిర్వహించారు. అమ్మవారి ఆలయంలో కళాకారుల సంస్కృతిక రాష్ట్ర చైర్మన్ గా విజయవాడలో ప్రమాణం స్వీకారం చేసి మొ ట్టమొదటిసారిగా పాడేరు శ్రీ శ్రీ మోదకొండమ్మ వారి ని చైర్మన్ డా.వంపూరు ్గగులయ్య దర్శించుకున్నారు. ఆలయ కమిటీ సాంప్రదాయాలతో పూర్ణకుంభంతో ఆలయ కమిటీ ప్రధాన అర్చకులు సుబ్రహ్మణ్యం శర్మ, ఆలయ కమిటీ ప్రధాన కార్యదర్శి కిల్లు కోటి బాబు నాయుడు కమిటీ సభ్యులు స్వాగతం పలికారు. అనంతరం చైర్మన్ ్గగులయ్య పేరిట ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలను అందజేశారు.ఈ సందర్భంగా చైర్మన్ కు అమ్మవారి చిత్ర పడటాన్ని అందజేసి సత్కరించారు.అలాగే అన్నప్రసాద కార్యక్రమంలో చైర్మన్ ్గగులయ్య పాల్గొని భక్తులకు ఆయన చేతుల మీదగా వడ్డించారు.

## భగత్ సింగ్ ఘన నివాళులు

**పాడేరు, సెప్టెంబర్ 28, ప్రభాతవార్త**

భగత్ సింగ్ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలదండ వేసి ఆంధ్రప్రదేశ్ గిరిజన సమాఖ్య జిల్లా ప్రధాన కార్యదర్శి కూడ రాధాకృష్ణ . మూల్ నివాసి సంఘ్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కర్జ వై కుమార్ ఘనంగా నివాళులు అఆర్పించారు. ఈ కార్యక్రమంలో ప్రవీణ్ బన్నీ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## జీఎస్టీ తగ్గింపుపై ప్రజల్లో అవగాహన కల్పించాలి

**ఎటపాక, సెప్టెంబర్ 28 ప్రభాతవార్త**



కేంద్ర ప్రభుత్వం తగ్గించిన జీఎస్టీ పై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు గ్రామాల్లో ప్రచారం నిర్వహిస్తున్నట్లు టిడిపి అరకు పార్లమెంట్ కార్యదర్శి ముప్వ శ్రీనివాస్ పేర్కొన్నారు. ఈ మేరకు ఎటపాక మండల కేంద్రంలో రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలతో ఆదివారం సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్ పై స్వయం సహాయక సంఘాలు షాప్ ల యజమానులకు అవగాహన కల్పించడం కోసం స్థానిక డిప్యూటీ ఎంపీడీవో శ్రీనివాస్ , డిప్యూటీ డిఎం అండ్ హెచ్ఓ డాక్టర్ పుల్లయ్య ఆధ్వర్యంలో ప్రచార కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా టిడిపి అరకు పార్లమెంటు కార్యదర్శి ముప్వా శ్రీనివాస్, టిడిపి సీనియర్ నాయకులు పాటి చలపతిరావు పాల్గొని మాట్లాడారు. జీఎస్టీ తగ్గింపు వల్ల కలిగే లాభాలను, తద్వారా ప్రజలకు చేకూరే లాభాల గురించి వివరించారు. షాపు యజమానులు కూడా జీఎస్టీ తగ్గిన మేర కొనుగోలుదారులకు లబ్ధి చేకూరేలా వస్తువులు సరఫరా చేయాలని, అలాగే షాపుల వద్ద బోర్డులు ఏర్పాటు చేయాలని సూచించారు.

## దుర్గాదేవి నవరాత్రి ఉత్సవాల్లో భవానీ స్వాములతో శులాల ఊరేగింపు

**పాడేరు,సెప్టెంబర్28, ప్రభాతవార్త**



అల్లూరి జిల్లా కేంద్రం పాడేరు ప్రసిద్ధ గిరి కైలాస క్షేత్రంలో శ్రీ రాజరాజేశ్వరి అమ్మవారి దుర్గ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఆలయ ధర్మకర్త కొట్టగుల్లి సింహాచలం నాయుడు,ధర్మ కర్త మండలి సభ్యులు చీపురు రమాదేవి,ఆలయ కమిటీ ప్రధాన కార్యదర్శి ఉప్పల వెంకటరత్నం,ఉత్సవ కమిటీ అధ్యక్షులు కొట్టగుల్లి రామారావు ఆద్వర్యంలో ఆదివారం సాయంత్రం దుర్గా దేవి ఘటం తో పాటు పసుపు,కుంకుమ పూజా సామాగ్రితో.. శులాల ప్రదర్శన గురుస్వాములతో భవానీ మాలధారణ స్వాములు భక్తి శ్రద్ధలతో నిర్వహించారు.

29-9P□g7exHMNWJQE.qxdo/pp:29-9P□g7exHMNWJQE.qxd 1/1/02 8:33 AM Page 1



# మూలా నక్షత్రం సందర్భంగా విజయవాడలో ట్రాఫిక్ మళ్లింపులు

● ప్రజలు సహకరించాలి: సీపీ రాజశేఖరబాబు



**విజయవాడ క్రైం, సెప్టెంబరు 28 ప్రభాతవార్త:** దసరా పండుగ నవరాత్రుల్లో అమ్మవారి జన్మ నక్షత్రం మూల నక్షత్రం సందర్భంగా శ్రీ కనకదుర్గ అమ్మవారి దర్శనార్థం అధిక సంఖ్యలో భక్తులు అమ్మవారిని దర్శించుకునే ఆనవాయితీ ఉన్నందున అమ్మవారి టెంపుల్‌కి వచ్చే భక్తుల సౌకర్యార్థం ట్రాఫిక్‌ను డైవర్షన్ చేయనున్నట్లు విజయవాడ సిపి రాజశేఖరబాబు పేర్కొన్నారు. పున్నమిఘాట్ ఎంట్రెన్స్ (కుమ్మరిపాలెం సెంటర్), తాడేపల్లి చెక్‌పోస్టు, ఆర్టీసి ఇన్‌గేట్, కనకదుర్గ ఫ్లై ఓవర్ ఎంట్రెన్స్, గద్ద బొమ్మ సెంటర్‌లను ట్రాఫిక్ డైవర్షన్ ప్రాంతాలుగా గుర్తించామన్నారు. సదరు డైవర్షన్ ప్రాంతాల వైపు నుండి ఆదివారం రాత్రి 7.30 గంటల నుండి సెప్టెంబరు 30వ తేదీ ఉదయం 10 గంటల వరకు ఎటువంటి వాహనాలను అమ్మవారి గుడి వైపు అనుమతించమని ఆయన స్పష్టం చేశారు.

– తాడేపల్లి చెక్‌పోస్ట్ నుండి బ్యారేజీ వైపుకు వచ్చే వాహనాలను కనకదుర్గ వారధి వైపు నుండి మళ్ళించనున్నట్లు తెలిపారు.

– గుంటూరు వారధి వైపు నుండి భవానీపురం, గొల్లపూడి, ఇబ్రహీంపట్నం వైపు వెళ్ళాల్సిన వాహనదారులు కనకదుర్గ ఫ్లై ఓవర్ మీదుగా మళ్ళించనున్నామన్నారు.

– జగ్గయ్యపేట వైపు నుండి భవానీపురం, గొల్లపూడి, ఇబ్రహీంపట్నం వైపు వెళ్ళాల్సిన వాహనదారులను గద్దబొమ్మ సెంటర్ మీదుగా, కాళేశ్వరరావు మార్కెట్, పంజా సెంటర్, విజి చౌక్, చిట్టినగర్, స్వరంగం మీదుగా మళ్ళించనున్నామన్నారు.

– పున్నమిఘాట్, కుమ్మరిపాలెం వైపు నుండి నగరంలోకి వచ్చే వాహనాలను గుప్తా సెంటర్ మీదుగా సితార జంక్షన్, సొరంగం, చిట్టినగర్, ఎర్రకట్ట, బిఆర్టీఎస్ వైపుగా మళ్ళించనున్నట్లు ప్రకటించారు.

– ఇబ్రహీంపట్నం, గొల్లపూడి వై జంక్షన్ మీదుగా సితార జంక్షన్, సివిఆర్ ఫ్లై ఓవర్, పైపుల రోడ్డు, సింగ్‌నగర్ వైపుకు మళ్ళించనున్నామన్నారు.

– విజయవాడ సిటీ నుండి ఆర్టీసి ఇన్‌గేట్ వైపు నుండి రాష్ట్ర సచివాలయానికి హైకోర్టు, రాజధాని అమరావతి వైపుకు వెళ్ళే వాహనదారులు కనకదుర్గ ఫ్లై ఓవర్ మీదుగా భవానీపురం, గొల్లపూడి వద్ద బైపాస్ రోడ్డు మీదుగా కాని కనకదుర్గ వారధి, తాడేపల్లి మీదుగా కాని వాహనాలను మళ్ళించనున్నామన్నారు.

– హైదరాబాద్, ఇబ్రహీంపట్నం, గొల్లపూడి వైపు నుండి వచ్చే వాహనాలను బబ్బూరి గ్రౌండ్, పున్నమిఘాట్, భవానీపురం లారీస్టాండ్, టీటీడీ ఖాళీ స్థల ప్రదేశం, ఆర్టీసి వర్క్‌షాపు రోడ్‌ల నుండి వచ్చే పెద్ద వాహనాలైన బస్సులకు సోమవారి ఖాళీస్థలంను పార్కింగ్ ప్రదేశాలుగా గుర్తించామన్నారు.

– గద్ద బొమ్మ వరకు వచ్చే కార్లు, ద్విచక్ర వాహనాలను కాళేశ్వరరావు మార్కెట్ సెల్లార్, గాంధీ మున్సిపల్ హైస్కూలు రోడ్డులను పార్కింగ్ ప్రదేశాలుగా గుర్తించామన్నారు.

– విశాఖపట్నం, రాజమండ్రి, ఏలూరు వైపు నుండి వచ్చే వాహనాలకు వెస్ట్ బైపాస్ మీదుటా సితార జంక్షన్ వద్ద ఉన్న పార్కింగ్ ప్రదేశాన్ని గుర్తించామన్నారు.

– గుంటూరు, అవనిగడ్డ, మచిలీపట్నం వైపు నుండి వచ్చే వాహనాలను బిఆర్టీఎస్ రోడ్డులో పార్కింగ్ చేసుకోవాలన్నారు.

– గుంటూరు, అవనిగడ్డ, మచిటీపట్నం వైపు నుండి వచ్చే వాహనాలకు బిఆర్టీసి రోడ్డులో పార్కింగ్ చేయాలని తెలిపారు.

కావున దూర ప్రాంతాల నుండి వచ్చే భక్తులు, విజయవాడ పరిసర ప్రాంతాల నుండి వచ్చే భక్తులు పై పార్కింగ్ ప్రదేశాలను గుర్తించి తమ వాహనాలను పార్కింగ్ చేసుకోవాలని ఆయన కోరారు. విజయవాడ నగరవాసులు, విజయవాడ పరిసర ప్రాంతాల్లో నివసించే స్థానిక ప్రజలు మూలా నక్షత్రం సందర్భంగా అధిక సంఖ్యలో వచ్చే భక్తులకు ఎటువంటి ఇబ్బంది కల్గకుండా ఉండేందుకు పైన తెలిపిన డైవర్షన్ మార్గాల వైపు నుండి ప్రయాణించి పోలీసులకు సహకరించాలని ఆయన కోరారు.

# ఆర్డీటిని రక్షించుకుంటాం

**మరో పొలికేకతో ఆందోళనకు ప్రజా సంఘాలు సన్నద్ధం**

**అనంతపురం, సెప్టెంబర్ 28 ప్రభాతవార్త బ్యూరో:** రాష్ట్రంలో అధికారంలో ఉన్న కూటమి ప్రభుత్వం ఆర్డీటికి ఎఫ్‌సిఆర్ఎ లైసెన్సీ ఇప్పించే విషయంలో విఫలమవుతోందని ఆర్డిటి పరిరక్షణ కమిటీ ఆగ్రహం వ్యక్తం చేస్తోంది. మరో పొలికేక పేరుతో జనాన్ని సమీకరించి ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చేందుకు త్వరలో ఆందోళనకు సన్నద్ధమవుతోంది. అందులో భాగంగా సోమవారం జిల్లా కలెక్టర్‌ని కలిసి ఆర్డిటి సమస్యను విన్నవించాలని ఆర్డిటి పరిక్షల కమిటీ నేతలు సన్నాహాల్లో ఉన్నారు. కేంద్రంలో ఉన్న ఎన్డీఏ ప్రభుత్వం, రాష్ట్రంలో అధికారంలో ఉన్న కూటమి ప్రభుత్వం తగు రీతిలో స్పందించకపోతే దశలవారీగా ఆందోళన కార్యక్రమాలు చేపట్టాలని ఆర్డిటి పరిరక్షణ కమిటీ ప్రత్యేకంగా ప్రయత్నాలు చేస్తోంది. ఆర్డిటి పరిరక్షణ కోసం కూటమి పెద్దలు మాట్లాడుతున్న మాటలను ఉమ్మడి అనంతపురం జిల్లా ప్రజలు విశ్వసించడం లేదు. గత ఆరు నెలలుగా చెప్పిన మాటలే చెబుతున్నారు గాని సమస్య మాత్రం ఎక్కడి వేసిన గొంగళి అక్కడే ఉన్నది. ఆర్డిటి పరిరక్షణ కమిటీ ప్రకటించిన ఉద్యమ కార్యాచరణకు జిల్లా ప్రజలు, అన్ని ప్రజా సంఘాలు, రాజకీయ పార్టీలు సిద్ధంగా ఉన్నప్పటికీ, కొన్ని ప్రాంతాలలో దసరా పండుగను సైతం బహిష్కరించినా పండుగ పట్ల ప్రజలలో ఉన్న విశ్వాసాన్ని దెబ్బతీయకుండా, ప్రజలకు ఇబ్బందులు కలిగించకూడదనే సదుద్దేశంతో పండుగ తర్వాతనే ఉద్యమంలోకి వెళ్లాలని నిర్ణయించారు. అందులో భాగంగా సోమవారం నిర్వహించ తలపెట్టిన "కేంద్ర కార్యాలయాల ముట్టడి" కార్యక్రమాన్ని వాయిదా వేసింది. ఆ కార్యక్రమం స్థానంలో సోమవారం జిల్లాకు కొత్తగా వచ్చిన జిల్లా కలెక్టర్‌ను కలసి అర్డీటీ పరిరక్షణ కోరుతూ విజ్ఞాపన పత్రాన్ని అందజేయాలని నిర్ణయించారు. అన్ని ప్రజాసంఘాలు, రాజకీయ పార్టీలు పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఆదివారంనాడు జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదురుగా ఉన్న ఆర్డిటి వ్యవస్థాపకులు ఫాదర్ ఫెర్రర్ విగ్రహం వద్ద ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా ప్రజా సంఘాలు, రాజకీయ పార్టీల నాయకులు మాట్లాడుతూ ఎక్కడో పుట్టి ఇక్కడికి వచ్చి పేదలను అక్కున చేర్చుకున్న ఆర్డిటి వ్యవస్థాపకులు ఫెర్రర్ గారు ఫాదర్(తండ్రి) అయితే ఇక్కడే పుట్టి, ఇక్కడే పెరిగిన ప్రభుత్వ పెద్దలు ఆర్డీటిని నిలుపుకోలేక చతికిలపడి, దోషి (నేరస్తుడు)గా నిలబడ్డారని, దీనిని బట్టి ఎక్కడ పుట్టారు అన్నది ముఖ్యం కాదని, పుట్టిన తరువాత జన్మభూమికి ఏమి చేశారన్నదే ప్రధానం. అందుకే ఆర్డిటి పరిరక్షణ జరగకపోతే జిల్లా ప్రజలు ఏ త్యాగాలకైనా సిద్ధపడతారని నాయకులు హెచ్చరించారు. ఆర్డిటిని పరిరక్షణ కోసం ఎలాంటి త్యాగాలకైనా సిద్ధమని, పాలక ప్రభుత్వాల దిగివచ్చే వరకు ఆందోళన కొనసాగిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆర్డిటి పరిరక్షణ కమిటీ కన్వీనర్ సాకే హరి, వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధి వేదిక రాష్ట్ర ఉపాధ్యక్షులు కేవీ రమణ, ఐఎఫ్టియు డి సురేష్, ఐఎంఎం భాష, బహుజన యువసేన చంద్రాచర్ల హరి, దివ్యాంగుల హక్కుల పోరాట సమితి తరుపున హరినాథ్ రెడ్డి, లక్ష్మీదేవి, బేడ బుడగ జంగం అంజి, ఎంఆర్పిఎస్ చిన్న ఆంజనేయులు, బడికి రాజు, సామాజిక ఐక్యవేదిక శంకర, కుళ్ళాయప్ప, కళాకారులు ఎర్రిస్వామి, ఈశ్వర్, రామకృష్ణ, సూర్యనారాయణ, సంజీవ, గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.



ఆర్డిటి వ్యవస్థాపకులు పాదాలు విన్సెంట్ విగ్రహం వద్ద ప్రతిజ్ఞ చేస్తున్న ఆందోళనకారులు



సౌర విద్యుత్ గ్రామంగా

# కొండారెడ్డిపల్లి

**రూ.10.50 కోట్లతో ఏర్పాటు ● దేశంలో రెండోది తెలంగాణ సిఎం స్వగ్రామం**

**హైదరాబాద్, సెప్టెంబరు 28, ప్రభాతవార్త:** దేశంలో రెండో గ్రామం, దక్షిణ భారత దేశంలో మొదటి గ్రామం సంపూర్ణ సౌర విద్యుత్ గ్రామంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్వగ్రామం కొండారెడ్డిపల్లి గుర్తింపు పొందనుంది. ఈ మేరకు పౌరసంబంధాల శాఖ ఆదివారం విడుదల చేసిన ఒక ప్రకటనలో నాగర్‌కర్నూల్ జిల్లా వంగూర్ మండలంలో అచ్చంపేట నియోజకవర్గం పరిధిలో ఉన్న కొండారెడ్డిపల్లిలో చేపట్టిన పనులు దాదాపు పూర్తయ్యాయి. రాష్ట్ర రెడ్కో ద్వారా రూ.10.53 కోట్లతో 514 ఇండ్లతో, పాటు 11 ప్రభుత్వ భవనాలకు సౌర విద్యుత్ ప్రాజెక్టును ప్రభుత్వం మంజూరు చేసింది. ప్రతి ఇంటికి 3 కెడబ్ల్యూ స్థాపిత సామర్థ్యంతో 480 ఇండ్లకు సౌర విద్యుత్ వసతిని కల్పించారు. అలాగే 60 కెడబ్ల్యూ సామర్థ్యం కలిగిన 11 ప్రభుత్వ భవనాలకు సౌర విద్యుత్ పరికరాలు బిగించారు. మొత్తం సౌర విద్యుత్ ఉత్పత్తి సామర్థం 1,500 కెడబ్ల్యూగా ఉంది. మట్టి గోడలతో ఉన్న 34 ఇండ్ల కుటుంబాలు కూడా సౌర విద్యుత్ పరికరాలు ఏర్పాటుకు అనుకూలంగా ఉన్నాయి. ఈ కుటుంబాలకు ప్రభుత్వం మంజూరు చేసిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పూర్తయిన వెంటనే, ఇండ్ల పైన సౌర విద్యుత్ పరికరాలు బిగించనున్నట్లు రెడ్కో ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా మేనేజర్ కె.మనోహర్‌రెడ్డి తెలిపారు. కొండారెడ్డిపల్లిలో సౌర విద్యుత్ ఉత్పత్తి ప్రాజెక్టు మొత్తం వ్యయం రూ.10.53 కోట్లు కాగా, అందులో రూ.7.96 కోట్ల వ్యయంతో సౌర విద్యుత్ పరికరాలు ఏర్పాటుకు కేటాయించారు. సౌర విద్యుత్ నిమిత్తం కేంద్రం సబ్సిడీ కింద రూ.3.56 కోట్లు, ప్రైవేటు కంపెనీ నుండి కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీగా రూ4.092 కోట్లు భరించాయి. మరో రూ.2.59 కోట్లను మౌలిక వసతుల అభివృద్ధికి ఖర్చు చేశారు. కాగా ప్రతి ఇంటి నుండి నెలకు 360 యూనిట్స్ విద్యుత్ ఉత్పత్తి (రోజుకు 120 యూనిట్లు) అవుతుంది. ఇండ్ల నుండి ఉత్పత్తి అయ్యే విద్యుత్‌ను ఇంటి వినియోగానికి పోగా, మిగిలిన విద్యుత్ ను గ్రిడ్ కు అనుసంధానం చేశారు. గ్రిడ్‌కు పంపే విద్యుత్ యూనిట్‌కు రూ.5.25 చొప్పున చెల్లించుటకు లబ్దిదారులతో విద్యుత్ పంపిణీ సంస్థ ఒప్పందం చేసుకుంది. ఈ నెలలో విద్యుత్ గ్రిడ్‌కు గ్రామం నుండి సుమారు లక్ష యూనిట్ల విద్యుత్ ఎగుమతి అయింది. తద్వారా రూ.5 లక్షలు ఆదాయాన్ని గ్రామస్తులు ఒక నెలలోనే ఆర్జించినట్లు పౌరసంబంధాల శాఖ వెల్లడించింది.

## నాకు పదేళ్లు పవరిస్తే..

# న్యూయార్క్‌లా 'ఫ్యూచర్ సిటీ'



● పదేళ్లలో మరో మహా నగరాన్ని నిర్మిస్తా
● 500 ఫార్చ్యూన్ కంపెనీలు కొలువుదీరుతాయి
● యేడాదిలోగా అద్భుతమైన సింగరేణి కార్యాలయం
● బుల్లెట్ రైలుకు అనుమతించిన కేంద్రం
● ప్రపంచ దేశాలను తలదన్నేలా నిర్మాణాలు
● కొత్త సిటీకి భూమి పూజ చేసిన టి సిఎం రేవంత్

**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి హైదరాబాద్, సెప్టెంబర్ 28 ప్రభాతవార్త:** భవిష్యత్ తరాల కోసమే ఫ్యూచర్ సిటీ అని, పదేళ్లలో న్యూయార్క్‌ను మరిపించే నగరాన్ని నిర్మిస్తామని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. కందుకూర్ మండలం మీర్‌ఖాన్‌పేటలో నిర్మించనున్న ఫ్యూచర్ సిటీకి సీఎం రేవంత్ రెడ్డి ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, అడ్లూరి లక్ష్మణ్, సీఎం సలహాదారుడు వేం నరేందర్ రెడ్డిలతో కలిసి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ప్రపంచ దేశాలను తలదన్నే విధంగా మన భారత ఫ్యూచర్ సిటీ నిర్మాణాలు కొనసాగుతాయని అందుకనుగుణంగా మౌలిక సదుపాయాలు కూడా ఉన్నాయని తెలిపారు. ప్రపంచంలోనే గుర్తింపు పొందిన అంతర్జాతీయ విమానాశ్రయం, సారవంతమైన భూములు, విద్యుత్, రోడ్లు వంటి సదుపాయాలు ఈ సిటీకి అందుబాటులో ఉన్నాయని తెలిపారు. నాడు 436 సంవత్సరాల క్రితం కులీ కుతుబ్ షా ఎంతో అద్భుతంగా మన హైదరాబాద్ నగరానికి శ్రీకారం చుట్టారని గుర్తుచేశారు. సికింద్రాబాద్ ను నాటి 220 సంవత్సరాల క్రితం నిజాం నవాబ్ నిర్మించిన విషయాలన్ని ఆయన గుర్తుచేశారు. నవాబ్‌లు హైదరాబాద్, సికింద్రాబాద్‌లను నిర్మిస్తే నాటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో నాటి ముఖ్యమంత్రులు చంద్రబాబు నాయుడు, డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డిలు సైబరాబాద్, హైటెక్ సిటీ, ఓఆర్ఆర్ ఔటర్ రింగు రోడ్డుల నిర్మాణంతో మన హైదరాబాద్ కు ఒక గుర్తింపును తీసుకువచ్చారని, అందులో బాగంగానే భవిష్యత్ కోసం తమ కాంగ్రెస్ ప్రభుత్వం భారత ఫ్యూచర్ సిటీ నిర్మాణానికి ప్రపంచంలోనే ఒక అద్భుతమైన ఒక గొప్ప నగరంగా తీర్చిదిద్దేందుకు కృషిచేస్తున్నామని తెలిపారు. తెలంగాణలోని నాలుగు కోట్ల జనాభాలో అనేక మంది ఇతర దేశాల అద్భుతాలు, ఆ నగరాల మౌలిక సదుపాయాలను గుర్తుచేస్తూ అమ్మో... అయ్యో , దేవుడా అంటూ సింగాపూర్, దుబాయ్, జపాన్ ను జర్మని ఇలా అనేక దేశాల గురించి వర్ణించడం చూస్తున్నామని భవిష్యత్ లో మన ఫ్యూచర్ సిటీని ప్రపంచ దేశాలలోని అందరు కూడా మన ఫ్యూచర్ సిటీ అద్భుతాలను, అందమైన రోడ్లను, మౌలిక సదుపాయాలను వర్ణించే విధంగా తీర్చిదిద్దేందుకు మరో 10 సంవత్సరాలు అవకాశమివ్వాలని రేవంత్ రెడ్డి ప్రజలను కోరారు. ఈ గొప్ప నగరానికి అన్ని హంగులతో కూడిన రహదారులు, విద్యుత్, మెట్రో రైళ్ల తదితర సదుపాయాలను ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఫ్యూచర్ సిటీ ప్రధాన జంక్షన్ నుండి బెంగుళూర్ వరకు రోడ్డు నిర్మాణంతో పాటు బుల్లెట్ రైలు ఏర్పాటు కోసం కేంద్ర ప్రభుత్వం అనుమతించిందని, అమరావతి ఫ్యూచర్ సిటీ నుండి అమరావతి అక్కడి నుండి మద్రాస్ నుంచి మరో బుల్లెట్ రైలును అనుసందానం చేస్తూ కేంద్ర ప్రభుత్వం నుండి అనుమతులు వచ్చాయని ఆయన గుర్తుచేశారు. దక్షి ణ భారత దేశంలో పోర్టు అందుబాటులో లేని రాష్ట్రం ఒక తెలంగాణానే ఉందని, ఇక్కడి నుంచి ఎగుమతులు, దిగుమతులు చేసుకోవడానికి ఫ్యూచర్ సిటీ నుండి అమరావతి మీదుగా మచిలీ పట్నం పోర్టు వరకు రైలు మార్గాన్ని సైతం ఏర్పాటు చేయడానికి కేంద్రం నుండి అనుమతులు వచ్చాయని తెలిపారు.

**70 ఏళ్ల తర్వాత కూడా మన గురించి ప్రపంచం మాట్లాడుకునే పనులు చేయొద్దా?**

భారత్ ఫ్యూచర్ సిటీకి ఏం తక్కువ? అన్ని అవకాశాలు ఉన్నాయి. ఇక్కడి నుంచి చెన్నైకి బుల్లెట్ ట్రైన్(వయా అమరావతి)కి కేంద్రం ఒప్పుకొంది. ఇక్కడ 500 ఫార్చ్యూన్ కంపెనీలు కొలువు తీరాలన్నది నా స్వప్నం. హైదరాబాద్‌లో ప్రస్తుతం 80 ఫార్చ్యూన్ కంపెనీలే ఉన్నాయి. ఫ్యూచర్ సిటీ విషయంలో చిన్న చిన్న సమస్యలు ఉంటే పరిష్కరించుకుంటాం. ఈ విషయాలకు కోర్టులకు వెళ్లి ఇబ్బంది పడవద్దు. అభివృద్ధి పనుల వల్ల నష్టపోయేవారిని అన్నివిధాలా ఆదుకుంటాం. దక్షి ణ భారతంలో పోర్టు లేని రాష్ట్రం తెలంగాణ ఒక్కటే. అందుకే ఫ్యూచర్ సిటీ నుంచి మచిలీపట్నానికి 12 లేన్ల రోడ్డు వేయబోతున్నాం. ఫ్యూచర్సిటీ డెవలప్మెంట్ అథారిటీ, స్కిల్ వర్సిటీలను డిసెంబర్ నాటికి పూర్తి చేస్తాం.

**ఫ్యూచర్ సిటీ నా కోసం కాదు భవిష్యత్ తరాల కోసమే.**

తనకు ఇక్కడ భూములున్నందు వల్లే ఫ్యూచర్ సిటీ కడుతున్నారని అంటున్నారని పేర్కొన్నారు. తన కోసం కాదు.. భవిష్యత్తు తరాల కోసమే ఫ్యూచర్ సిటీ అని వివరించారు. రంగారెడ్డి జిల్లా కందుకూరు మండలం మీరాఖాన్ పేటలో ఫ్యూచర్సిటీ డెవలప్మెంట్ అథారిటీ(ఎఫ్సీడీఏ) కార్యాలయానికి ఆయన శంకుస్థాపన చేసి మాట్లాడారు. చంద్రబాబు, వైఎస్ఆర్ ముందు తరాల కోసం ఆలోచించారు. అందువల్లే హైటెక్ సిటీ, శంషాబాద్ ఎయిర్పోర్టు, ఓఆర్ఆర్ వచ్చాయి. గత పాలకుల నుంచి మంచి ఉంటే నేర్చుకోవాలి. చాలా మంది విదేశాలకు వెళ్లి వచ్చి అద్భుతంగా ఉన్నాయని చెబుతున్నారు. ఎన్నాళ్లు న్యూయార్క్, సింగపూర్, దుబాయ్ గురించి చెప్పుకొంటాం.. మనం కూడా అలా తయారు కావాలి కదా. నాకు పదేళ్ల సమయం ఇవ్వండి.. న్యూయార్క్ మరిపించే నగరం కడతామని ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి తెలిపారు.

డిసెంబర్ నుంచి ముఖ్యమైన కార్యక్రమాలు ఎఫ్సీడీఏ నుంచే చేపడతాం. సింగరేణికి పదెకరాల భూమి ఫ్యూచర్ సిటీలో కేటాయిస్తాం. ఏడాది తిరిగే లోగా సింగరేణి కార్యాలయం నిర్మాణం పూర్తి కావాలి అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. ఫ్యూచర్ సిటీ డవలప్‌మెంట్ ఆదారిటీ భవనాన్ని డిసెంబర్‌లోగా ప్రారంభిస్తామని, తాను నెలకు రెండు లేదా మూడు సార్లు ఇక్కడి భవనం నుంచి రాష్ట్ర పాలన వ్యవహారాలను కొనసాగిస్తానని, రాష్ట్ర ఉపముఖ్యమంత్రి భట్టి, జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి శ్రీధర్ బాబులు పూచర్ సిటీ వ్యవహారాలను పరిశీలిస్తుంటారని ఆయన రేవంత్ రెడ్డి తెలిపారు. ఇక్కడ ఫ్యూచర్ సిటీ నిర్మాణంలో భూములు కోల్పోయిన రైతులకు సముచిత న్యాయం కల్పిస్తామని, వారికి ప్లాట్లు ఇతర నష్టపరిహారాన్ని అందించడానికి మహేశ్వరం ఇంచార్జ్ కెఎల్ఆర్, ఇబ్రహింపట్నం ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి, స్థానికంగా ఫ్యూచర్ సిటీ రైతుల సమస్యలను దగ్గరుండి పరిష్కరించాలని, వారికి అందుబాటులో ఉంటూ వారికి చేయూతనివ్వాలని ఆయన సూచించారు.

# పోస్టులు: 783 ఎంపిక: 782

● గ్రూప్-2 ఫలితాలు విడుదల
● ఒక పోస్టును నిలిపేసిన టిజిపిఎస్‌సి

**హైదరాబాద్, సెప్టెంబరు 28 ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలోని వివిధ ప్రభుత్వ శాఖల్లో ఖాళీగా ఉన్న 783 గ్రూప్-2 పోస్టుల భర్తీ కోసం నిర్వహించిన పరీక్షల ఫలితాలను తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్(టిజిపిఎస్‌సి) ఆదివారం ప్రకటించింది. ఫలితాలను టిజిపిఎస్‌సి ఛైర్మన్ బుర్రా వెంకటేశం ఆదివారం కమిషన్ కార్యాలయంలో కమిషన్ సభ్యులతో కలిసి విడుదల చేశారు. మొత్తం 18 ప్రభుత్వ శాఖల్లోని 783 పోస్టులకు సంబంధించి.. ఎంపికైన 782 మంది జాబితాను టీజీపీఎస్సీ వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంచినట్లు ఛైర్మన్ తెలిపారు. 783 పోస్టులకు గానూ 782 పోస్టులకు ఎంపికైన వారి జాబితాను ప్రకటించిన కమిషననఒక వెకెన్సీని విత్ హెల్డ్‌లో పెట్టినట్లు ప్రకటించింది. తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిన తరువాత రెండోసారి గ్రూప్-2 నోటిఫికేషన్‌ను 2022లో విడుదల చేయగా, 2024 డిసెంబర్ 15, 16 తేదీల్లో రాతపరీక్షలను నిర్వహించారు. సుమారు 5 లక్షల మంది దరఖాస్తు చేసుకోగా వారిలో పరీక్షకు 2,49,964 మంది అభ్యర్థులు హాజరయ్యారు. ఓఎంఆర్ పత్రాల్లో లోపాలు, బబ్లింగ్ సరిగా చేయకపోవడం వంటి కారణాలతో 13,315 మందిని కమిషన్ అనర్హులుగా ప్రకటించింది. మిగిలిన 2,36,649 మంది అభ్యర్థులకు సంబంధించిన మార్కులు, జనరల్ ర్యాంక్ లిస్ట్‌ను ఈ ఏడాది మార్చి 11న టీజీపీఎస్సీ విడుదల చేయగా.. వివిధ కోర్టు కేసుల అనంతరం ఆదివారం గ్రూప్-2 తుది ఫలితాలను టీజీపిఎస్‌సీ ప్రకటించింది.

# జూబ్లీహిల్స్ బైపోల్‌కు సెంట్రల్ అబ్జర్వర్ నియామకం

**హైదరాబాద్, సెప్టెంబరు 28 ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి:** బిహార్ అసెంబ్లీ ఎన్నికలు, తెలంగాణతో పాటు ఏడు అసెంబ్లీ ఉప ఎన్నికలకు జనరల్, పోలీస్, ఎక్స్‌పెండిచర్ పరిశీలకులుగా 470 మంది అధికారులను కేంద్ర ఎన్నికల కమిషన్ ఆదివారం నాడు నియమించింది. ఎన్నికలు సజావుగా, నిష్పాక్షికంగా నిర్వహించేలా అధికారులు తమ బాధ్యతలు నిర్వహిస్తారని తెలిపింది. 470 మంది అధికారుల్లో 320 మంది ఐఏఎస్‌లు, 60 మంది ఐపీఎస్‌లు, 90 మంది ఐఆర్ఎస్, ఐఆర్ఏఎస్, ఐసీఏఎస్ సర్వీసులకు చెందిన వారు ఉన్నారు. ఎన్నికల పరిశీలకులు బిహార్‌లోని నియోజక వర్గాలతోపాటు బుద్గాం, నగ్రోటా (జమ్మూ అండ్ కశ్మీర్), అంతా (రాజస్థాన్), ఘాట్‌సిలా (జార్ఖాండ్), జూబ్లీహిల్స్ (తెలంగాణ), తరన్ తారన్ (పంజాబ్), డంపా (జార్ఖండ్), నువాపడా (ఒడిశా)లో పని చేయనున్నారు. రాజ్యాంగ నిర్దేశించిన ప్రకారం ఎన్నికలు స్వేచ్ఛగా, సజావుగా, నిష్పాక్షికంగా నిర్వహించేందుకు ఎన్నికల కమిషన్‌కు పరిశీలకులు సహకరిస్తారని, ఎప్పటికప్పుడు కమిషన్‌కు రిపోర్ట్ చేస్తుంటారని ఎలక్షన్ కమిషన్ ఒక ప్రకటనలో తెలిపింది. అడ్మినిస్ట్రేటివ్ సర్వీసుల్లో తమకున్న సీనియారిటీ, సుదీర్ఘ అనుభవంతో ఎన్నికల సజావుగా జరిగేందుకు వీరంతా ఈసీకి సహకరిస్తారని, అభ్యర్థుల ఎన్నికల వ్యయాన్ని పరిశీలించేందుకు ఎక్స్‌పెండిచర్ అబ్జర్వర్లను నియమించామని పేర్కొంది. కాగా, తెలంగాణలో జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే మాగంటి గోపినాథ్ మృతితో బై ఎలక్షన్ అనివార్యమైన విషయం తెలిసిందే. ఈ స్థానానికి బిఆర్ఎస్ నుంచి గోపినాథ్ సతీమణి సునీత పోటీ చేయనుండగా ఇతర పార్టీలు తమ అభ్యర్థుల పేర్లను ప్రకటించాల్సి ఉంది.

# విహెచ్ పేరుతో బతుకమ్మ కుంట

**హైదరాబాద్, సెప్టెంబరు 28 ప్రభాతవార్త:** ఆడబిడ్డలను మన సంతోషంలో భాగస్వాములను చేసినప్పుడే బతుకమ్మ పండుగకు నిండుదనం వస్తుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. అంబర్‌పేటలో పునరుద్ధరించిన బతుకమ్మ కుంట ప్రారంభోత్సవంలో పాల్గొన్న సీఎం.. చెరువులో బతుకమ్మలు వదిలి, గంగమ్మ తల్లికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. జీవితాశయంగా బతుకమ్మ కుంట కోసం పోరాడారని కొనియాడారు. హైడ్రా ఏర్పాటు చేసినప్పుడు కొంతమందికి దాని ఉద్దేశం అర్థం కాలేదని.. మరికొందరు అర్థమైనా కబ్జాలను కాపాడుకునే ప్రయత్నం చేశారని తమ ప్రభుత్వంపై చాలా విమర్శలు వచ్చినప్పటికీ ఒడిదుడుకులను సమయస్ఫూర్తితో పరిష్కరించుకుంటూ ముందుకు వెళ్లామన్నారు. ఒకప్పుడు జీవధారగా ఉన్న మూసీ నది ఇప్పుడు మురికి కూపంగా మారిందని రేవంత్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. "రాజకీయాలకు అతీతంగా మూసీ పునరుజ్జీవానికి అందరూ కలిసి రావాలి" అని ఆయన పిలుపునిచ్చారు. వర్షం వస్తే గంటలో మూసీ పరివాహక కాలనీలు జలమయం అవుతున్నాయని, ఈ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని పర్యావరణ పరిరక్షణ, మౌలిక సదుపాయాల కల్పనకు ప్రణాళికలు రూపొందించుకున్నట్లు తెలిపారు. హైదరాబాద్ నగరాన్ని అంతర్జాతీయ స్థాయిలో అభివృద్ధి చేస్తామని రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారు.


వార్త VAARTHA CLASSIFIEDS CLASSIFIEDS వార్త VAARTHA CLASSIFIEDS

CHANGE OF NAME

★ I, ANDAVARAPU VISHNU MURTHY S/O ANDAVARAPU SURYANARAYANA, previously called ANADAVARAPU VISHNU MURTY R/O FLAT NO.6014, MVV CITY, MADHURAWADA, VIZAG, now changed my name from ANADAVARAPU VISHNU MURTY to ANDAVARAPU VISHNU MURTHY. Henceforth I will be called as **ANDAVARAPU VISHNU MURTHY** for all purposes. (Ro.No.24568)

★ I, ANDAVARAPU GEETA W/O ANDAVARAPU ESWARA RAO, previously called ANADAVARAPU GEETA R/O FLAT NO.6014, MVV CITY, MADHURAWADA, VIZAG, now changed my name from ANADAVARAPU GEETA to ANDAVARAPU GEETA. Henceforth I will be called as **ANDAVARAPU GEETA** for all purposes. (Ro.No.24569)

★ I, ANDAVARAPU SWATHI KUMARI W/O ANDAVARAPU VISHNU MURTHY, previously called ANADAVARAPU SWATHI KUMARI R/O FLATNO.6014, MVV CITY, MADHURAWADA, VIZAG, now changed my name from ANADAVARAPU SWATHI KUMARI to ANDAVARAPU SWATHI KUMARI. Henceforth I will be called as **ANDAVARAPU SWATHI KUMARI** for all purposes. (Ro.No.24572)

★ I, ANDAVARAPU ESWARA RAO S/O ANDAVARAPU VISHNU MURTHY, previously called ANADAVARAPU ESWARA RAO R/O FLAT NO.6014, MVV CITY, MADHURAWADA, VIZAG, now changed my name from ANADAVARAPU ESWARA RAO to ANDAVARAPU ESWARA RAO. Henceforth I will be called as **ANDAVARAPU ESWARA RAO** for all purposes. (Ro.No.24573)

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగినరీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో "వార్త" దినపత్రికకు ఏ విధమైన సంబంధం లేదు.

29-9-P8.qxd:29-9-P8.qxd 1/1/02 8:17 AM Page 1





## ఆసియా మోటార్ స్పోర్ట్స్ ఛాంపియన్‌షిప్‌లో మెహ్రోత్రా స్వర్ణం, తరుషికు రజతం

**న్యూఢిల్లీ:** ఎఫ్‌ఐఎ ఆసియా పసిఫిక్ మోటార్ స్పోర్ట్ ఛాంపియన్‌షిప్-2025, ఆసియా ఆటో జింఖానా ఛాంపియన్‌షిప్‌లో భారత్‌కు స్వర్ణం, రజతం లభించాయి. 35 ఏళ్ల అచింత్య మెహ్రోత్రా మెహ్రోత్రా అగ్రస్థానంలో నిలిచి బంగారు పతకాన్ని సాధించగా, మహిళల విభాగంలో తరుషి విక్రమ్ రజత పతకంతో భారత్ తరపున అంతర్జాతీయ అరంగేట్రం చేశారు. ఆదివారం జరిగిన ప్రీఫైనల్ మరియు ఫైనల్స్‌కు చేరుకున్న క్యాడెట్, జూనియర్, సీనియర్ విభాగాల్లో స్థిరమైన ప్రదర్శనతో కార్టింగ్ స్ప్రింట్ ఈవెంట్‌లో భారతీయులు మంచి ప్రదర్శన ఇచ్చారు. ఇక మెహ్రోత్రా సాంకేతిక లోపం కారణంగా ఆదేశించబడిన షూటౌట్ నుండి బయటపడిన తదుపరి కోన్‌ను పడగొట్టినందుకు రెండు సెకన్ల పెనాల్టీతో పాటు. చివరికి అతను ఉత్కంఠభరితమైన ముగింపులో కిర్గిజ్స్తాన్‌కు చెందిన వేదనేవ్ అలెక్సీని సెకనులో పదవ వంతు తేడాతో ఓడించాడు. అతని స్వదేశీయుడు బహదూర్‌గఢ్ నుండి ప్రతీక్ దలాల్ 13వ స్థానంలో నిలిచాడు. మహిళల విభాగంలో, 21 ఏళ్ల తరుషి అంతర్జాతీయ పోటీలో తన తొలి పతకం కోసం రెండవ స్థానంలో నిలిచేందుకు ప్రారంభ పోరాటాలు ఎదుర్కొంది. ముంబైకి చెందిన కియాన్ షా హీట్ 1 గెలుచుకోవడంలో రాణించగా, క్యాడెట్ తరగతిలో 12 ఏళ్ల రెహాన్ ఖాన్ రషీద్, ఎనిమిదేళ్ల అర్హి గుప్తా, 12 ఏళ్ల బి. రాయన్ గౌడ అన్ని సెషన్‌లలో టాప్10 స్థానాల్లో నిలిచారు. సీనియర్ విభాగంలో ఆరవ్ దివాన్, థామస్ జాకబ్ జార్జ్, అక్షత్ మిశ్రా అద్భుతమైన ప్రదర్శనలు ఇచ్చారు.




## చైనా స్మాష్‌లో భట్టాచార్జీ మెయిన్ డ్రాకు అర్హత

### జ్ఞానశేఖరన్, హర్మీత్ దేశాయ్, మనుష్ ఓటమి

**న్యూఢిల్లీ:** టేబుల్ టెన్నిస్ 2025, చైనా స్మాష్ మెయిన్ డ్రాకు భారత్ టీనేజ్ ప్యాడ్లర్ అంకుర్ భట్టాచార్జీ అర్హత సాధించగా, సత్యన్ జ్ఞానశేఖరన్, హర్మీత్ దేశాయ్, మనుష్ షా క్వాలిఫికేషన్ రౌండ్‌లలో ఓటమిచెందారు. బీజింగ్‌లో జరిగిన ఉత్కంఠభరితమైన ఫైనల్ క్వాలిఫైయింగ్ రౌండ్‌లో భట్టాచార్జీ చైనాకు చెందిన జౌ కైపై 12-14, 11-6, 9-11, 11-8, 13-11 తేడాతో విజయం సాధించాడు. అర్హత రౌండ్ల నుండి పురుషుల సింగిల్స్ మెయిన్ డ్రాకు చేరుకున్న ఎనిమిది మంది ఆటగాళ్లలో భట్టాచార్జీ ఒకరు. అతను పురుషుల సింగిల్స్ మెయిన్ డ్రాలో భారత్ అత్యధిక ర్యాంక్ పొందిన పాడ్లర్ మానవ్ ఠక్కర్‌తో చేరనున్నాడు. అంతకుముందు, భట్టాచార్జీ తన అర్హత రౌండ్ ప్రచారాన్ని హాంకాంగ్‌కు చెందిన లామ్ సియు హాంగ్‌పై 3-2 తేడాతో ఓడించి ప్రారంభించాడు. ఆ తర్వాత రెండవ రౌండ్‌లో కెనడాకు చెందిన యూజీన్ వాంగ్‌ను 3-1 తేడాతో ఓడించి జౌపై విజయం సాధించాడు. కాగా క్వాలిఫికేషన్ రౌండ్‌లో టాప్ సీడ్ ప్యాడ్లర్ సత్యన్ జ్ఞానశేఖరన్ తన తొలి మ్యాచ్‌లోనే ఓడిపోయి పోటీ నుండి నిష్క్రమించాడు. హర్మీత్ దేశాయ్ కూడా మొదటి రౌండ్‌లో, మనుష్ షా రెండవ క్వాలిఫికేషన్ రౌండ్‌లో ఓడిపోయాడు. మహిళల సింగిల్స్ అర్హత రౌండ్‌లో, భారతదేశానికి చెందిన దియా చిటాలే మరియు స్వస్తిక ఘోష్ రెండవ రౌండ్‌లో, అయిహికా ముఖర్జీ, యశస్విని ఘోర్పడే ప్రారంభ రౌండ్‌లో ఓడిపోయారు.



### షూటింగ్ ప్రపంచ కప్ మహిళల ఈవెంట్‌లో

## అనుష్కకు స్వర్ణం

### అడ్రియన్‌కు రజతం

**న్యూఢిల్లీ:** ఐఎస్ఎస్ఎఫ్ జూనియర్ ప్రపంచ కప్-2025, మహిళల రైఫిల్ ఈవెంట్‌లో భారత షూటర్ అనుష్క థోకూర్ స్వర్ణం గెలుచుకోగా, పురుషుల విభాగంలో అడ్రియన్ రజతం దక్కించుకున్నాడు. ఈ పతకాలతో భారత్ 4 స్వర్ణాలు, 6 రజతాలు, 3 మూడు కాంస్యాలతో అగ్రస్థానంలో నిలిచింది. తుగ్లకాబాద్‌లోని డాక్టర్ కర్ణి సింగ్ రేంజ్‌లో ఆదివారం జరిగిన జూనియర్ ప్రపంచ కప్‌లో మహిళల 50 మీటర్ల రైఫిల్ 3 పొజిషన్స్ ఈవెంట్‌లో అనుష్క 461.0 స్కోరుతో ఈ బంగారు పతకాన్ని సాధించింది. ఈ పోటీలో ఇది ఆమెకు రెండో స్వర్ణం, గతంలో 50 మీటర్ల రైఫిల్ ప్రోన్ ఈవెంట్‌లో ఆమె అత్యున్నత పతకాలు గెలుచుకుంది. వ్యక్తిగత తటస్థ అథ్లెట్లు అనస్తాసియా సోరికినా (454.9), మరియా క్రుగ్లోవా (444.0) వరుసగా రెండవ, మూడవ స్థానాల్లో నిలిచారు. ఇక ఈ ఈవెంట్‌లో పాల్గొన్న ఇతర భారతీయులు మహిత్ సంధు (422.7), ప్రాచి గైక్వాడ్ (399.3) వరుసగా ఐదు, ఏడవ స్థానాల్లో నిలిచారు. కాగా జూనియర్ పురుషుల విభాగంలో అడ్రియన్ కర్మాకర్ 454.8 స్కోరుతో రజత పతకాన్ని సాధించాడు. తటస్థ పోటీదారు డిమిత్రి పిమెనోవ్ (459.9) తర్వాత స్థానంలో నిలిచాడు. కమిల్ నురియాఖ్మెటోవ్ 441.0 స్కోరుతో పోడియంను చుట్టుముట్టాడు. భారత్‌కే చెందిన వేదాంత్ నితిన్ వాఘ్మారే (420.9), సమీ ఉల్లా ఖాన్ (393.0) వరుసగా ఐదు మరియు ఏడవ స్థానాల్లో నిలిచారు. అడ్రియన్ స్వదేశీయులు వేదాంత్ నితిన్ వాఘ్మారే (420.9) మరియు సమీ ఉల్లా ఖాన్ (393.0) వరుసగా ఐదు మరియు ఏడవ స్థానాల్లో నిలిచారు. ఈ పతకాలతో భారతదేశం నాలుగు స్వర్ణాలు, ఆరు రజతాలు మరియు మూడు కాంస్యాలతో అగ్రస్థానంలో నిలిచింది.

# టి20 హిస్టరీలో వెస్టిండీస్ అతిపెద్ద ఓటమి

### నేపాల్ చేతిలో 19 రన్స్‌తో చిత్తు





**న్యూఢిల్లీ:** టీ20 చరిత్రలో అతిపెద్ద ఓటమిగా వెస్టిండీస్ నిలిచింది. 19 పరుగుల తేడాతో నేపాల్ చిత్తుగా ఓడించింది. పూర్తి సభ్య జట్టుపై నేపాల్ సాధించిన తొలి విజయం ఇది. రెండుసార్లు టీ20 ప్రపంచ కప్ ఛాంపియన్స్ అయిన వెస్టిండీస్ జట్టు నేపాల్ చేతిలో దారుణమైన పరాభవానికి గురైంది. మూడు మ్యాచ్‌ల టీ20 సిరీస్ నేపాల్ మరియు వెస్టిండీస్ మధ్య జరుగుతోంది. షార్జాలో ఆదివారం జరిగిన తొలి టీ20లో ఈ తొలి విజయంతో నేపాల్ 1-0 ఆధిక్యంలోకి దూసుకెళ్లింది. పూర్తి సభ్య జట్టుతో నేపాల్ తొలిసారి ద్వైపాక్షిక సిరీస్ ఆడుతోంది. ఈ మ్యాచ్‌లో నేపాల్ బ్యాటింగ్ మరియు బౌలింగ్ రెండింటిలోనూ అద్భుతాలు చేసింది. ముందుగా బ్యాటింగ్ చేసిన నేపాల్ జట్టు నిర్ణీత 20 ఓవర్లలో 8 వికెట్ల నష్టానికి 148 పరుగులు చేసింది. బ్యాటింగ్‌లో జట్టుకు మంచి ఆరంభం లభించలేదు. జట్టు కేవలం 12 పరుగులకే 2 వికెట్లు కోల్పోయింది. కానీ దీని తర్వాత, కెప్టెన్ రోహిత్ పౌడెల్ మరియు కుసల్ మల్లా కలిసి ఇన్నింగ్స్‌ను నడిపించారు. రోహిత్ 38 పరుగులు, కుసల్ 20 పరుగులు చేశాడు. దీనితో పాటు, గుల్షన్ ఝా 22 పరుగులు, దీపేంద్ర సింగ్ 17 పరుగులు అందించారు. నేపాల్ చేసిన 148 పరుగులతో మ్యాచ్‌లో వెస్టిండీస్ 20 ఓవర్లలో 9 వికెట్ల నష్టానికి 129 పరుగులు మాత్రమే చేయగలిగింది. కొత్త జట్టుతో మైదానంలోకి దిగిన వెస్టిండీస్ దారుణమైన బ్యాటింగ్ వైఫల్యాన్ని ఎదుర్కొంది. నవీన్ బిదాసి 22 పరుగుల ఇన్నింగ్స్‌తో జట్టు తరఫున అత్యధిక స్కోరు సాధించాడు. బౌలింగ్‌లో కుశాల్ భుర్తెల్ 2 వికెట్లు పడగొట్టగా, దీపేంద్ర, కరణ్ కెసి, నందన్ యాదవ్, లలిత్ రాజ్‌వంశీ, రోహిత్ తలా ఒక వికెట్ తీసుకున్నారు.



## బిసిసిఐ నూతన సారథిగా మిథున్

### మహిళా సెలక్షన్ కమిటీ చైర్ పర్సన్‌గా అమితా



న్యూఢిల్లీ: ఢిల్లీ మాజీ క్రికెటర్ మిథున్ మన్హాస్ భారత క్రికెట్ నియంత్రణ మండలి (బిసిసిఐ) కొత్త అధ్యక్షుడిగా అధికారికంగాను, మహిళా సెలక్షన్ కమిటీ చైర్‌పర్సన్‌గా అమిత శర్మ ఎన్నిక య్యారు. ఢిల్లీలోని బోర్డు ప్రధాన కార్యాలయంలో ఆదివారం జరిగిన వార్షిక సర్వసభ్య సమావేశంలో జమ్మూ కాశ్మీర్ క్రికెట్ అసోసియేషన్ నామినేట్ చేసిన మిథున్‌ను ఎంపికచేశారు. ఈ ఎన్నికతో, బోర్డు అత్యున్నత స్థానాన్ని చేపట్టిన సౌరవ్ గంగూలీ, బిన్నీతో సహా మాజీ క్రికెటర్ల ప్రత్యేక జాబితాలో మన్హాస్ చేరారు. కాగా 45 ఏళ్ల మాజీ ఆల్ రౌండర్ అయిన మన్హాస్ 1997-98 నుండి 2016-17 వరకు దేశీయ క్రికెట్ కెరీర్‌ను కలిగి ఉన్నాడు. అతను 157 ఫస్ట్‌క్లాస్ మ్యాచ్‌లు ఆడి, 45.82 సగటుతో 9,714 రన్స్ చేశాడు. వాటిలో 27 సెంచరీలు, 49 హాఫ్ సెంచరీలు ఉన్నాయి. లిస్ట్ ఎ క్రికెట్‌లో 130 మ్యాచ్‌ల్లో 45.84 సగటుతో 4,126 రన్స్ సాధించాడు. 5 సెంచరీలు, 26 హాఫ్ సెంచరీలు ఉన్నాయి. అదనంగా అతను ఢిల్లీ డేర్ డెవిల్స్ (ఇప్పుడు ఢిల్లీ క్యాపిటల్స్), పూణే వారియర్స్ ఇండియా, మరియు చెన్నై సూపర్ కింగ్స్ ఫ్రాంచైజీల తరఫున 55 మ్యాచ్‌ల్లో 109.36 స్ట్రైక్ రేట్‌తో 514 రన్స్ చేశాడు. ఇక మహిళల జాతీయ సెలక్షన్ కమిటీ చైర్‌పర్సన్‌గా మాజీ భారత బౌలర్ అమిత శర్మ నియమితులయ్యారు. ఆమె నీతు డేవిడ్ స్థానంలో ఎంపిక య్యారు. భారతదేశం తరఫున 116 వన్డే ఇంటర్నేషనల్స్, 5 టెస్ట్‌లు, 41 టి20లు ఆడిన అమిత మొత్తం 108 వికెట్లు పడగొట్టింది. కొత్త మహిళల సెలక్షన్ ప్యానెల్‌లో మాజీ క్రీడాకారిణులు శ్యామా దే, సులక్షణ నాయక్, జయ శర్మ, స్రవంతి నాయుడు కూడా ఉన్నారు. ఈ నెల 30 నుండి నవంబర్ 2 వరకు భారత్, శ్రీలంకలో జరగనున్న మహిళల ప్రపంచ కప్ తర్వాత వారి పదవీకాలం ప్రారంభమవుతుంది.

## 29న 'రాజా సాబ్' ట్రైలర్ రిలీజ్



**రెబల్ స్టార్ ప్రభాస్,** టాలెంటెడ్ డైరెక్టర్ మారుతి, ప్రెస్టీజియస్ ప్రొడక్షన్ హౌస్ పీపుల్ మీడియా ఫ్యాక్టరీ కాంబినేషన్ లో రూపొందుతున్న క్రేజీ మూవీ "రాజా సాబ్" ట్రైలర్ రిలీజ్ డేట్ వచ్చేసింది. ఈ చిత్ర ట్రైలర్ ను ఈ నెల 29వ తేదీ సాయంత్రం 6 గంటలకు రిలీజ్ చేయబోతున్నట్లు మేకర్స్ ప్రకటించారు. ఈ మోస్ట్ అవేటెడ్ అనౌన్స్ మెంట్ తో రెబెల్ ఫ్యాన్స్‌తో పాటు మూవీ లవర్స్ హ్యాపీగా ఫీలవుతున్నారు. ఈ అనౌన్స్ మెంట్ సందర్భంగా విడుదల చేసిన పోస్టర్ లో ప్రభాస్, సంజయ్ దత్ కాంబో స్టిల్ ఆసక్తి కలిగిస్తోంది. "రాజా సాబ్" ట్రైలర్ రిలీజ్ అనౌన్స్ మెంట్ సోషల్ మీడియాలో సెన్సేషన్ క్రియేట్ చేస్తోంది.

'రాజా సాబ్' సినిమాను భారీప్రొడక్షన్ వ్యాల్యూస్‌తో అన్ కాంప్రమైజ్డ్‌గా నిర్మిస్తున్నారు నిర్మాత టీజీ విశ్వప్రసాద్. ప్రభాస్ ఇప్పటిదాకా చేయని రొమాంటిక్ హారర్ జానర్‌లో ఈ సినిమాను దర్శకుడు మారుతి రూపొందిస్తుండటంతో ఈ సినిమా మీద అందరిలో క్యూరియాసిటీ ఏర్పడుతోంది. 'రాజా సాబ్' సినిమాతో ప్రేక్షకులకు ఎవర్ గ్రీన్ సినిమాటిక్ ఎక్స్‌పీరియన్స్ ఇవ్వబోతున్నారు డైరెక్టర్ మారుతి.



## దోస డైరీస్ ప్రొడక్షన్ నంబర్ 1 టైటిల్ 'సరస్వతి'

**వెర్సటైల్ పాత్రలతో** అలరిస్తున్న వరలక్ష్మి శరత్ కుమార్ తన కెరీర్‌లో మరో అడుగు ముందుకు వేశారు. నిర్మాతగా, దర్శకురాలిగా మారుతున్నారు. తన సోదరి పూజా శరత్ కుమార్‌తో కలిసి దోస డైరీస్ బ్యానర్‌ని ప్రారంభిస్తున్నారు. ఇది చిత్రనిర్మాణ ప్రపంచంలో సరికొత్త ప్రయాణానికి నాంది పలుకుతోంది. ఈ బ్యానర్‌పై తొలి చిత్రంగా 'సరస్వతి' టైటిల్‌తో ఆసక్తికరమైన థ్రిల్లర్‌ను ఈరోజు అనౌన్స్‌చేశారు. 'సరస్వతి' టైటిల్ 'ఐ'లోఅనేఅక్షరం ఎరుపురంగులో హైలైట్ చేయబడి, సినిమా ఇంటన్సిటీని ప్రజెంట్ చేస్తోంది. టైటిల్ ప్రేక్షకులలో క్యూరియాసిటీ పెంచింది. హైకాన్సెప్ట్ థ్రిల్లర్‌గా రూపొందు తున్న ఈ చిత్రంలో వరలక్ష్మి శరత్ కుమార్ ప్రధాన పాత్రలో నటించగా, ప్రకాష్‌రాజ్, ప్రియమణి, నవీన్‌చంద్ర ఇతర పాత్రల్లో కనిపించనున్నారు.

## 'పెద్ది' నుంచి బ్రాండ్ న్యూ పోస్టర్ రిలీజ్



**మెగా పవర్ స్టార్** రామ్ చరణ్ సినీప్రస్థానంలో 18 ఏళ్ల విజయవంతమైన ప్రయాణాన్ని పూర్తి చేసుకున్న ప్రత్యేక సందర్భంలో తన కెరీర్‌లో ప్రతిష్టాత్మక పాత్రల్లో ఒకటిగా నిలిచే 'పెద్ది'తో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నారు. ఉప్పెన ఫేమ్ బుచ్చి బాబు సానా దర్శకత్వం వహించిన ఈ చిత్రం రగ్గడ్ రూరల్ బ్యాక్ డ్రాప్‌లో అద్భుతమైన కథతో వుండబోతోంది. మైత్రి మూవీ మేకర్స్, సుకుమార్ రైటింగ్స్ సమర్పణలో వృద్ధి సినిమాస్ బ్యానర్‌పై వెంకట సతీష్ కిలారు ప్రతిష్టాత్మ కంగా నిర్మిస్తున్నారు. ఐవివై ఎంటర్‌టైన్‌మెంట్ ఈ చిత్రానికి కోప్రెజెంటర్‌గా, కోప్రొడ్యూసర్‌గా చేరింది. చిరుత సినిమాతో తన బ్లాక్‌బస్టర్ అరంగేట్రం చేసిన చరణ్ పరిశ్రమలో 18 ఏళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా పెద్ది సినిమా నుంచి స్పెషల్ పోస్టర్‌ని రిలీజ్ చేశారు. ఈ పోస్టర్‌చరణ్‌ని అద్భుతమైన మాస్, ఇంటెన్స్ లుక్‌లో ప్రజెంట్ చేస్తోంది. రైల్వే ట్రాక్‌పై ఒంటరిగా నిలబడి, భుజంపై బ్యాక్‌ప్యాక్ వేసుకుని, వేళ్ల మధ్య బీడీతో చరణ్ మాస్ వైబ్ అదిరిపోయింది. ఈ పోస్టర్ ఓ లేయర్ మాత్రమే. సినిమాలో చరణ్ డిఫరెంట్ లుక్స్‌లో కనిపించబోతున్నారు. ఆస్కార్ అవార్డు విజేత ఎఆర్ రెహమాన్ ఈ చిత్రానికి సంగీతం అందిస్తున్నారు.

## అక్టోబర్ 1న 'జటాధర' నుంచి సాంగ్ రిలీజ్

**నవ దళపతి సుధీర్ బాబు,** బాలీవుడ్ పవర్‌హౌస్ సోనాక్షి సిన్హా ప్రధాన పాత్రలలో నటిస్తున్న మోస్ట్ ఎవైటెడ్ సూపర్ నేచురల్ మైథలాజికల్ థ్రిల్లర్ జటాధర. అద్భుతమైన సినిమాటిక్ అందించే ఈ పాన్‌ఇండియా ద్విభాషా చిత్రానికి వెంకట్ కల్యాణ్, అభిషేక్ జైస్వాల్ దర్శకత్వం వహించారు. హైఆక్టేన్ విజువల్స్, పౌరాణిక ఇతివృత్తాలతో ఈ చిత్రం గ్రేట్ సినిమాటిక్ ఎక్స్ పీరియన్స్ అందించబోతుంది. ఇటీవల రిలీజ్ అయిన టీజర్ నేషనల్ వైడ్‌గా వైరల్ అయ్యింది. ఫస్ట్ ట్రాక్ 'సోల్ ఆఫ్ జటాధర' కి అద్భుతమైన రెస్పాన్స్ వచ్చింది. విజయదశమి కానుకగా ఈ సినిమా నుంచి అక్టోబర్ 1న 'ధన పిశాచి' సాంగ్ రిలీజ్ చేస్తున్నారు.



ఈ సందర్భంగా రిలీజ్ చేసిన సాంగ్ అనౌన్స్మెంట్ పోస్టర్ అదిరిపోయింది. మంచికి-చెడుకి, వెలుగుకి-చీకటికి, మానవ సంకల్పానికి- విధికి మధ్య జరిగే అద్భుతమైన పోరాటాన్ని ఈ చిత్రం చూపించబోతోంది. జీ స్టూడియోస్, ప్రేరణ అరోరా సమర్పిస్తున్న ఈ చిత్రాన్ని ఉమేష్ కుమార్ బన్సల్, శివిన్ నారంగ్, అరుణ అగర్వాల్, ప్రేరణ అరోరా, శిల్పా సింగ్‌హాల్, నిఖిల్ నందా నిర్మించారు. అక్షయ్ కేజ్రీవాల్, కుస్సుమ్ అరోరా సహ నిర్మాతలుగా వ్యవహరించారు.



## 'కానిస్టేబుల్' ఎమోషనల్ పాటను ఆవిష్కరించిన ఆర్.నారాయణమూర్తి



**దేశ సరిహద్దులలో** జవానులు, దేశం లోపల పోలీసులు ప్రజలను రక్షించేందుకు ప్రాణాలను పణంగా పెట్టి అహర్నిశలు శ్రమిస్తుంటారని ప్రముఖ నటుడు, దర్శక, నిర్మాత ఆర్.నారాయణమూర్తి అన్నారు. వరుణ్ సందేశ్, మధులిక వారణాసి, హీరో హీరోయిన్లుగా జాగృతి మూవీ మేకర్స్ బ్యానర్‌పై ఆర్యన్ సుభాన్ ఎస్.కె దర్శకత్వంలో బలగం జగదీష్ నిర్మిస్తున్నచిత్రం 'కానిస్టేబుల్' చిత్రం విడుదలకు సిద్ధమైంది. ఈ నేపథ్యంలో ఈ చిత్రంలోని ఓ ఎమోషనల్ పాటను హైదరాబాద్ ప్రసాద్ ల్యాబ్‌లో జరిగిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆర్.నారాయణమూర్తి ఆవిష్కరించారు. ఈ పాటను రామారావు రచించగా, ప్రముఖ గీత రచయిత చంద్రబోస్ ఆలపించడం ఓ విశేషం. ఈ సందర్భంగా ఆర్.నారాయణమూర్తి స్పందిస్తూ, 'సమాజంలో పోలీసులు పోషిస్తున్న పాత్ర అనిర్వచనీయం. చట్టాన్ని కాపాడుతూ నిజాయితీగా పనిచేసే పోలీసులు సమాజానికి స్ఫూర్తిదాయకంగా నిలుస్తుంటారు. అలాంటి నిజాయితీ కలిగిన ఓ కానిస్టేబుల్ ఇతివృత్తంతో ఈ చిత్రాన్ని రూపొందించడం అభినందనీయం. ఈ రోజు నేను ఆవిష్కరించిన ఎమోషనల్ పాట మనసును ఎంతగానో హత్తుకుంటోంది. ఆస్కార్ గ్రహీత చంద్రబోస్ ఈ పాటను ఆలపించి రక్తికట్టించారు. నా కళ్లు చమర్చాయి. వరుణ్ సందేశ్‌కు ఇది కమ్‌బ్యాక్ చిత్రం కావాలి. కెప్టెన్ అఫ్ ది షిప్ దర్శకుడు. ట్రైలర్, ఈ పాట చూస్తుంటే దర్శక, నిర్మాతల అభిరుచి అర్థమవుతోంది" అని అన్నారు.

హీరో వరుణ్ సందేశ్ మాట్లాడుతూ, 'నేను ఇంతవరకు నటించిన చిత్రాలకు భిన్నంగా ఈ చిత్రంలో నా పాత్ర ఉంటుంది. చక్కటి డ్రామా, ఎంటర్‌టైన్‌మెంట్, ఎమోషనల్, సస్పెన్స్ థ్రిల్లర్‌గా ఈ చిత్రం ప్రేక్షకులను అలరింప జేస్తుంది. యూనిట్ సమష్టి కృషికి ఈ చిత్రం ఓ మంచి ఉదాహరణగా నిలిచిపోతుంది. అలాగే నా కెరీర్ కు మరో మలుపు అవుతుంది" అని అన్నారు

చిత్ర నిర్మాత బలగం జగదీశ్ మాట్లాడుతూ, అక్టోబర్ 10న ఈచిత్రాన్ని విడుదల చేస్తున్నాం. నైజాంలో ప్రముఖ సంస్థ ఏషియన్ ఫిలిం డిస్ట్రిబ్యూషన్ ద్వారా విడుదలవుతుంది. దాదాపు 500 థియేటర్ల పైచిలుకు థియేటర్స్‌లో ప్రపంచవ్యాప్తంగా ఈ చిత్రాన్ని విడుదల చేయబోతున్నాం. మేము ఏదైతే అనుకున్నామో, దానిని స్క్రీన్ పై తీసుకుని రావడంలో నూరుశాతం సక్సెస్ అయ్యాం. ఈ క్రెడిట్ మా టీమ్ అంతటికీ చెందుతుంది" అని అన్నారు.

దర్శకుడు ఆర్యన్ సుభాన్ మాట్లాడుతూ, "ట్రైలర్‌కి వస్తున్న స్పందన చిత్రంపై మా నమ్మకాన్ని మరింత పెంచింది. ఇప్పటికే 5 లక్షలకు పైగా వ్యూస్, ఒక లక్షకు పైగా లైక్స్ ఈ చిత్రం ట్రైలర్‌కు వచ్చాయి. ఈ రోజు విడుదల చేసిన ఎమోషనల్ పాటను చిత్రీకరిస్తున్నప్పుడు లొకేషన్‌లోని ప్రజలు నిజమైన సన్నివేశం అనుకుని కన్నీరు కార్చారు. సమాజానికి స్ఫూర్తిదాయకమైన ఇలాంటి చిత్రాలు రావాలని అందరూ కోరుకునేవిధంగా ఈ చిత్రం ఉంటుంది" అని అన్నారు. ఈ కార్యక్రమంలో కెమెరామెన్ హాజరత్, సంగీత దర్శకుడు సుభాష్ ఆనంద్, గీత రచయిత రామారావు, సహ నిర్మాత కుపేంద్ర పవార్, ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్ మిట్టపల్లి జగ్గయ్య, నటీ నటులు దువ్వాసి మోహన్, నిత్య, భవ్య, ఇందు తదితరులు పాల్గొన్నారు.

## 'తారక్ మూవీ కోసం ఇప్పుడే చెప్పను': రుక్మిణి



**రుక్మిణీ వసంత్..** నిన్న మొన్నటి వరకు కన్నడ సినీ ఇండస్ట్రీలో ఈ పేరు ఫుల్‌గా వినిపించింది. అక్కడ తీసిన సప్త సాగరాలు దాటి సిరీస్ చిత్రాలతోపాటు బఘీర వంటి సినిమాలతో ఆమె మంచి పాపులారిటీ సంపాదించుకున్నారు. ఇప్పుడు టాలీవుడ్, కోలీవుడ్‌లో కూడా సత్తా చాటేందుకు సిద్ధమయ్యారు. పలు సినిమాల్లో నటిస్తున్నారు. రీసెంట్‌గా కోలీవుడ్ స్టార్ హీరో శివ కార్తికేయన్ లీడ్ రోల్‌లో తెరకెక్కిన మదరాసితో ఇటీవల ప్రేక్షకుల ముందుకు వచ్చిన రుక్మిణీ.. తన యాక్టింగ్‌తో ప్రశంసలు అందుకున్నారు. ఇప్పుడు అక్టోబర్ 2వ తేదీన కాంతార చాప్టర్ 1తో సందడి చేయనున్న అమ్మడు.. ముందుగా కాంతార ప్రీక్వెల్ మూవీ ఛాన్స్ కోసం మాట్లాడారు. తాను నటించిన సప్తసాగరాలు దాటి, ఏస్ మూవీలను రిషబ్ శెట్టి చూశారని, ప్రీమియర్స్‌కు వచ్చి తన నటనను మెచ్చుకున్నారని తెలిపారు. కాంతార చాప్టర్ 1లో యాక్ట్ చేసే అవకాశం తనకు వస్తుందని కలలో కూడా ఊహించలేదని చెప్పుకొచ్చారు రుక్మిణీ వసంత్. ఆయన తన సినిమాల ప్రీమియర్స్ చూసి ఛాన్స్ ఇచ్చారని భావిస్తున్నట్లు చెప్పారు. కాంతార టీమ్ తన ఫోన్ చేసి ఇందులో యాక్ట్ చేస్తారా అని అడిగినప్పుడు అప్పుడు వచ్చిన ఆనందాన్ని మాటల్లో వర్ణించలేనని తెలిపారు. కాంతార ప్రీక్వెల్ 4,5 శతాబ్దాల మధ్య జరిగే కథ అని, అప్పటి పరిస్థితులకు తగినట్లు నటించాలని రుక్మిణీ వసంత్ చెప్పారు. సినిమా కోసం గుర్రపు స్వారీ, కత్తి యుద్ధంలో శిక్షణ పొందడం ఎంతో సరదాగా అనిపించిందని, తాను మూవీలో కొన్ని యాక్షన్ సన్నివేశాలు చేశానని చెప్పారు. షూటింగ్ టైమ్‌లో రిషబ్ శెట్టిని చూసి కొన్నిసార్లు షాక్ అయినట్లు తెలిపారు. హీరో, డైరెక్టర్‌గా ఆయన ప్రతి విషయాన్ని క్షుణ్ణంగా పరిశీలిస్తారని ప్రశంసల వర్షం కురిపించారు. ఆ తర్వాత తాను ఎన్టీఆర్ ప్రశాంత్ నీల్ కాంబోలో రానున్న సినిమా, యశ్ టాక్సిక్ గురించి ఇప్పుడే ఏం చెప్పలేనని అన్నారు. కెరీర్ లో ఏ ఆఫర్ కూడా వదులుకోలేనని చెప్పారు. ఫ్యూచర్‌లో రకరకాల క్యారెక్టర్స్ చేస్తానని, ఆడియన్స్ తన జర్నీ జడ్జ్ చేయాలని తెలిపారు. ఫ్యాన్స్ అంతా క్రష్ అంటున్నారని, లేబుల్స్ మాత్రం నార్మల్ అని తెలిపారు. వాళ్లంతా తన క్యారెక్టర్‌కు కనెక్ట్ అవ్వడం హ్యాపీ అని చెప్పారు.